# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

5.9.2025 శుక్రవారం Friday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 84 | పేజీలు : 16 Pages : 16 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



## రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.
తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.



9119949944

7897222788 - 7897222789





ముగ్గురు పిల్లలను చంపి

## ఆత్మహత్య

- ఈ దారుణానికి కుటుంబ కలహాలే కారణం
- నాగర్‌కర్నూల్ జిల్లాలో విషాదం


02



## 'గే'యాప్‌లో డ్రగ్స్ విక్రయం

- డ్రగ్స్ పెడ్లర్లతో పాటు 8మంది ట్రాన్స్‌జెండర్ల అరెస్ట్
- భారీగా డ్రగ్స్ పట్టివేత

02



ఏసీబీ వలలో

## మహిళా అధికారి

- 20వేల లంచం తీసుకుంటూ పట్టివేత

02



# అధైర్య పడకండి.. ఆదుకుంటాం

### పంటనష్టంపై వివరాలు సేకరించండి

- అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు
- కామారెడ్డి జిల్లాలో క్షేత్రస్థాయిలో పర్యటన
- నేరుగా రైతులతో మాట్లాడిన సీఎం
- వరద నష్టాలపై స్థానికులతో చర్చ

బ్రిడ్జిల నిర్మాణంపై నివేదికలు తయారుకు ఆదేశం

**కామారెడ్డి, సెప్టెంబర్ 4:** వందేళ్లలో ఎప్పుడూ రానంత వరద ఈ ఏడాది వచ్చిందని.. తమ ప్రభుత్వం బాధితులను కచ్చితంగా ఆదుకుంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భరోసా కల్పించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ బాధితులకు అండగా నిలిచి ఆస్తి, ప్రాణ నష్టం జరుగ కుండా చూశారని చెప్పుకొచ్చారు. కష్టం వచ్చినప్పుడు అండగా ఉండే వారే నాయకులని తెలిపారు. బాధితులకు అండగా ఉండి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదుకున్నారని రేవంత్‌రెడ్డి అభినందించారు. కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలకు తోడుగా ఉండాలని నాయకులకు సూచించారు. గురువారం కామారెడ్డి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. భారీ వర్షాలతో నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించి

మిగతా 2 లో

# ఇంకెన్నాళ్లు బీఆర్ఎస్‌కు దోచిపెడతారు?

### భయపడుతూ ఎన్నాళ్లు వ్యాపారం చేస్తారు?

- వసూలు చేసిన పైసల లెక్కలన్నీ తీస్తా
- సమాజానికి పనికొచ్చే సేవ చేయరా?
- స్వేచ్ఛగా వ్యాపారం చేసే పరిస్థితి తెస్తా
- గ్రానైట్ వ్యాపారులతో కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్, సెప్టెంబర్4:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్‌లోని గ్రానైట్ అసోషియేషన్ నాయకులకు ఝలక్ ఇచ్చారు. 20 ఏళ్లుగా గ్రానైట్ వ్యాపారులంతా బీఆర్ఎస్ కు దోచిపెడుతూనే ఉన్నారని, ఇంకెన్నాళ్లు దోచిపెడతారని ప్రశ్నించారు. ఒక్కో గ్రానైట్ కటింగ్ మిషన్ దుకాణం నుంచి సభ్యత్వం పేరుతో గ్రానైట్ అసోసియేషన్ రూ.10 లక్షల నుండి రూ.50 లక్షలదాకా వసూలు చేసిందని, ఆ సొమ్మును ఏం చేశారని చెప్పాలన్నారు. గ్రానైట్ వ్యాపారుల నుంచి వెయ్యి కోట్లు తీసుకున్నట్లు

మిగతా 3 లో



## ఒకటికి మించి ఓటరు కార్డులు ఉంటే నేరం

సరేండర్‌చేయకపోతే చర్యలు: ఈసీ

04



## వరదలను జాతీయ విపత్తుగా గుర్తించండి

### తక్షణ సాయం అందించి రాష్ట్రాన్ని ఆదుకోండి

దాదాపు రూ.5,018 కోట్ల విలువైన నష్టం వాటిల్లింది

కేంద్రహోంమంత్రి అమిత్ షా, నిర్మలా సీతారామన్‌కు మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు వినతి

3



## ఉత్తమ టీచర్లు, లెక్చరర్ల ఎంపిక

జాబితా విడుదల చేసిన ప్రభుత్వం

03

## తదుపరి తరం సంస్కరణలు అవసరం

- అందుకే జీఎస్టీ సంస్కరణలకు శ్రీకారం
- లక్షకోట్ల వంటనూనెలను దిగుమతి
- గతంలో చాక్లెట్లపై 21శాతం పన్నులు
- ఇవన్నీ తగ్గించుకోగిలిగితేనే స్వావలంబన సాధ్యం
- జాతీయ అవార్డు గ్రహీత టీచర్లతో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

04



## నేడు రేషన్ దుకాణాల బంద్

రాష్ట్రవ్యాప్త బంద్‌కు డీలర్ల పిలుపు



3



## సింగరేణికి ఫైవ్ స్టార్ రేటింగ్

- ముంబైలో కిషన్ రెడ్డి చేతులమీదుగా అవార్డు

03

## యూరియా కొరతపై ఆందోళన

- మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంపు కార్యాలయం ముట్టడి

యూరియా కొరత తీర్చాలని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంపు కార్యాలయాన్ని రైతులు గురువారం ముట్టడించారు. అక్కడే బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతులు, పోలీసుల మధ్య తోపులాట జరిగింది.

03



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# ముగ్గురు పిల్లలను చంపి తానూ ఆత్మహత్య

## ఈ దారుణానికి కుటుంబ కలహాలే కారణం

### నాగర్‌కర్నూల్‌జిల్లాలో విషాదం



**నాగర్‌కర్నూల్, సెప్టెంబరు 4:** నాగర్‌కర్నూల్ జిల్లాలో ఘోరం జరిగింది. తన ముగ్గురు పి ల్లలపై పెట్రోల్ పోసి నిప్పంటించిన కిరాతక తండ్రి.. ఆపై తానూ ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లా యర్రగొండపాలేం మండలం పెద్దబోయపల్లికి చెందిన గుత్తా వెంకటేశ్వర్లు, దీపిక దంపతులు. వీరికి కుమార్తెలు మోక్షిత (8), వర్షిణి (6), శివధ(4) ఉన్నారు. భార్య తో కలహాల నేపథ్యంలో గత నెల 30న కుమార్తెలు, కుమారుడిని తీసుకుని వెంకటేశ్వర్లు శ్రీశైలం వెళ్లాడు. అక్కడి నుంచి అదేరోజు రాత్రి పిల్లలను తీసుకుని నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం హాజీపూర్‌కు వెళ్లాడు. 31న ఉప్పునుంతల మండలం సూర్యతండా సమీపంలో చిన్నకుమార్తె వర్షిణి, కుమారుడు శివధర్మపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఆ తర్వాత కల్వకుర్తి మండలం తాండ్ర సమీపంలో పెద్దకుమార్తె మోక్షితను కూడా అదే తరహాలో చంపేశాడు. అనంతరం కల్వకుర్తి పట్టణానికి వెళ్లి పురుగుల మందు కొనుగోలు చేసి తాగాడు. వెల్దండ మండలం పెద్దాపుర్ శివారు బూరకుంట వద్ద బుధవారం ఉద యం వెంకటేశ్వర్లు మృతదేహం లభ్యమైంది. వెంకటేశ్వర్లు మృతదేహం లభ్యం కావడంతో అతడి సోదరుడు మల్లికార్జునరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెల్దండ ఎస్సై కురుమూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ముగ్గురు చిన్నారుల ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. సీసీ కెమెరాలు పరిశీలించారు. దర్యాప్తులో భాగంగా హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారికి ఇరువైపులా ప్రత్యేక బృందాలు గాలింపు కొనసాగించాయి. ఈ క్రమంలో కాలిపోయిన స్థితిలో చిన్నారుల మృతదేహాలు లభ్యమయ్యాయి.

# 'గే' యాప్‌లో డ్రగ్స్ అమ్మకాలు

## డ్రగ్స్ పెడ్లర్లతో పాటు 8మంది ట్రాన్స్‌జెండర్ల అరెస్ట్



**హైదరాబాద్, సెప్టెంబర్ 4:** నగరంలో భారీ డ్రగ్ ముఠాను పోలీసులు గుట్టురట్టు చేశారు .. డ్రగ్స్ సేవిస్తున్న పది మందిని ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ టీమ్ అదుపులోకి తీసుకుంది. ఇద్దరు పెడ్లర్లతో పాటు 8 మంది ట్రాన్స్‌జెండర్ (గే) కస్టమర్లను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. పెడ్లర్ల నుంచి వంద గ్రాముల ఎండీ ఎంఎస్ స్వాధీనం చేసుకున్నారు. ఓ యాప్ ద్వారా డ్రగ్స్ కొనుగోలు, అమ్మకాలు చేస్తున్నట్లు గుర్తించారు. ఇందులో ట్రాన్స్‌జెండర్లు (గే) సైతం ఉన్నట్లు గుర్తించిన పోలీసులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ నపుంసకులకు డ్రగ్స్ స్లపై చేసిన నైజీరియన్‌ను అదుపులోకి తీసుకున్నారు. మొత్తం పది మందిని అదుపులోకి తీసుకోగా.. అందులో 8 మంది గే లే ఉండటం గమనార్హం. నేటితరం యువతతో పాటు పాఠశాల విద్యార్థుల్లోనూ మత్తు పదార్థాల వినియోగం పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. వీటిని అరికట్టడానికి కేంద్రం, రాష్ట్రాలు పలు చర్యలు తీసుకుంటున్నాయి. తాజాగా ఈ జాబితాలో 'గే' లు సైతం చేరడం ఆందోళన కలిగిస్తోంది. డ్రగ్స్ నిరోధక చట్టాలను పదును తేల్చడం, శిక్షల పెంపుతో పాటు– పోలీస్, కస్టమ్స్, ఎక్సైజ్ తదితర విభాగాల సమన్వయంతో సమష్టి కార్యాచరణ చేపడుతున్నాయి. స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించడం, జాతీయ డీ–ఎడిక్షన్ హెల్ప్‌లైన్ (14446) తీసుకురావడంతో పాటు 'నశా ముక్త్ భారత్' వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. మాదక ముఠాల పనిపట్టడానికి ఏపీ పోలీస్ శాఖలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. డ్రగ్స్‌వల్ల వాటిల్లే దుష్పరిణామాలపై అవగాహన కల్పించడం, బాధితులకు అండగా నిలవడం వంటి వాటికీ ప్రభుత్వాలు ప్రాధాన్యమిస్తున్నాయి. అయితే, వీటితోపాటు యువత డ్రగ్స్‌ను కోరుకోవడానికి కారణవ–ువుతున్న సామాజిక, మానసిక అంశాలపై లోతైన అవగాహన అవసరం.

# ఏసీబీ వలలో మహిళా అధికారి

## 20వేల లంచం తీసుకుంటూ పట్టివేత



**నల్లగొండ, సెప్టెంబరు 4:** రూ.20 వేలు లంచం తీసుకుంటూ నల్గొండ జిల్లా మత్స్యశాఖ అధికారి చరితారెడ్డి అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. ఫిషరీస్ కో–ఆపరేటివ్ సొసైటీలో నూతన సభ్యులను చేర్చుకునేందుకు వీలుగా అనుమతిచ్చేందుకు ఆమె లంచం డిమాండ్ చేశారు. ఈ క్రమంలో లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు. నగదును రికవరీ చేసుకున్న పోలీసులు, ఆమెపై కేసు నమోదు చేశారు. హైదరాబాద్ వనస్థలిపురంలోని ఆమె నివాసంలో కూడా సోదాలు చేపట్టారు. శుక్రవారం నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరుపర్చనున్నారు. అయితే వేలకు వేలు జీతాలు తీసుకుంటున్నా అడ్డదారుల్లో లంచాలు తీసుకుంటున్న అవినీతి అధికారుల భరతం పడుతున్నారు. ఈ క్రమంలోనే ఏసీబీ అధికారులకు మరో అవినీతి అధికారి చిక్కారు. పనికోసం వచ్చిన ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు ఏసీబీ అధికారులు. నల్లగొండ కలెక్టర్ కార్యాలయంలో లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు జిల్లా మత్స్య శాఖ అధికారి. ఫిషరీస్ కో ఆపరేటివ్ సొసైటీ–లో కొత్త సభ్యుల పేర్ల నమోదుకు అవకాశం కల్పించడం కోసం ఓ వ్యక్తి దగ్గర లంచం డిమాండ్ చేశారు చరిత రెడ్డి. ఈ క్రమంలో గురువారం బాధితుడి నుంచి రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా చరిత రెడ్డిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం ఆమెను అదుపులోకి తీసుకుని విచారించారు.

# అన్నదాతలను ఆదుకుంటాం..

మొదటి పేజీ తరువాయి



బాధితులకు ధైర్యం చెప్పారు. బురుగిద్ద వద్ద ఇసుక మేటలు వేసిన పొలాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఈ క్రమంలో తమకు జరిగిన నష్టాన్ని రైతులు వివరించారు. అలాగే, లింగంపేట్‌లో బ్రిడ్జి పరిస్థితిని పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణానికి పూర్తిస్థాయి ప్రణాళికలు రూపొందించాలని సీఎం ఆదేశించారు. బ్రిడ్జి కమ్ చెక్‌డ్యామ్ తరహాలో నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. వరదలకు మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు దెబ్బతిన్నాయి. పోచారం ప్రాజెక్టు వరదలకు తట్టుకుని నిలబడి మిమ్మల్ని కాపాడింది. తక్షణమే తాత్కాలిక మరమ్మతులు చేశాం. ప్రత్యక్షంగా మీ కష్టాలను, జరిగిన నష్టాలను చూడటానికే ఇక్కడకు వచ్చాం. శాశ్వత పరిష్కారం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించాం. పంటపొలాల్లో ఇసుక మేటలు తొలగించడానికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తాం. పంట నష్టపరిహారం అందిస్తాం. రోడ్లు, ప్రాజెక్టులను మరమ్మతులు చేసేందుకు అధికారులు అంచనాలు రూపొందించాలి. అన్ని సమస్యలు పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులు పూర్తిస్థాయిలో వరద నష్టాన్ని అంచనా వేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. లింగంపేట మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రస్తుత పరిస్థితిపై ఆరా తీశారు. కుర్దులో వరదలకు దెబ్బతిన్న ఆర్‌అండ్‌బీ వంతెనను పరిశీలించారు. వరదల సమయంలో వంతెన పరిస్థితిపై ఏర్పాటు– చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా వంతెన నిర్మాణానికి పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా బ్రిడ్జ్ కమ్ బ్యారేజీ లేదా బ్రిడ్జ్ కమ్ చెక్‌డ్యామ్ తరహాలో నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలన్నారు. పూర్తిస్థాయి అంచనాలతో వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వరదలతో పేదలు, రైతులు, విద్యార్థులు నష్టపోయారు. విద్యార్థులందరికీ వెంటనే పుస్తకాలు అందజేయాలని ఆదేశించాం. వరదల్లో నష్టపోయిన బీడీ, ఇతర పరిశ్రమ కార్మికులను ఆదుకుంటాం. కొడంగల్ ఎలాగో.. నాకు కామారెడ్డి కూడా అలాగే. అధికారుల అప్రమత్తతతో ప్రాణనష్టం జరగలేదు. సహాయక చర్యల్లో నేతలు, అధికారులు పాల్గొన్నారు. పలు శాఖలను సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టాం. ముంపు ప్రాంత ప్రజలను కలుసుకునేందుకే ఇక్కడకు వచ్చాం. శాశ్వత పరిష్కారం దిశగా ప్రయత్నాలు చేస్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. వరదలకు మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు దెబ్బతిన్నాయని ఆవేదనను వ్యక్తం చేశారు. మీ కష్టాలకు జరిగిన నష్టాలను చూడడానికే ఇక్కడికి వచ్చామని, శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించామని అన్నారు. ఇసుక మేటలు తొలగించుకునేందుకు నిధులు మంజూరు చేస్తామని, కామారెడ్డిలో వరదలకు దెబ్బతిన్న పంటలకు నష్టం పరిహారం అందిస్తామని తెలియజేశారు. క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులు వరద నష్టాన్ని అంచనా వేయాలని చెప్పారు. వరద బాధితులని పరామర్శించి అన్ని సమస్యలు పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. పిఎం వెంట మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, సలహాదారు షబ్బీర్ అలీ తదితరులు ఉన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- విపత్తుల అప్రమత్తంగా ఉండాలి
- కామారెడ్డి వరదల్లో అధికారుల కృషి ప్రశంసనీయం
- నష్టం నివేదికలు సిద్ధంచేయాలి
- కేంద్ర సాయం అందేలా చూడాలి
- యూరియా కోసం పడిగాపులు పడకుండా చూడండి
- కామారెడ్డిలో సీఎం రేవంత్ సమీక్ష



**కామారెడ్డి, సెప్టెంబరు 4:** వరదలు, విపత్తుల సమయంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఇటీవల కురిసిన వర్షం, వరదలతో కామారెడ్డి జిల్లాకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. పంటలకు, ఆస్తులకు తీవ్ర నష్టం చేకూరిందన్నారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లాలో పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి కామారెడ్డి వణికిపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కామారెడ్డి జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించడంతో పాటు వరద బాధితులను సీఎం రేవంత్ పరామర్శించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి.. పంట, ఆస్తి నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్‌లో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించడం ద్వారా వరదల వల్ల ఎక్కువ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక యంత్రాంగం సహాయక చర్యల్లో పాల్గొన్నాయని తెలిపారు. సమస్య వచ్చినప్పుడు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వరదలతో నష్టపోయిన అన్ని నియోజకవర్గాలకు సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ రూల్స్ ప్రకారం వరద నష్టం వివరాలను నమోదు చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలలు, వైద్యం, ప్రాజెక్టులపై ప్రణాళిక ప్రకారం పని చేయాలని చెప్పారు. యూరియా సరఫరాలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వరద నష్టం ఎక్కువగా జరగకుండా అప్రమత్తమై, సరైన సమయంలో స్పందించి చర్యలు చేపట్టిన అధికారులను ఆయన అభినందించారు. పరిపాలనా సౌలభ్యం కోసం వివిధ శాఖలను ఏర్పాటు– చేసుకున్నామని తెలిపారు. క్రైసిస్ మేనేజ్మెంట్ సమయంలో శాఖల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు వివిధ శాఖలతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. సమస్య వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా మానవత్వంతో వ్యవహరించాలని ఆయన చెప్పుకొచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు పకడ్బందీగా అమలు చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాబోయే 15 రోజుల్లో మరోసారి సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఇంచార్జ్ మంత్రి సీతక్క ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తారని చెప్పారు. ప్రజా ప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యలను సమీక్షలో సీతక్క దృష్టికి తీసుకురావాలని సూచించారు. నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వం నుంచి రిలీఫ్ ఫండ్‌ను రాబట్టుకోవాలని చెప్పుకొచ్చారు. భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత ప్రణాళికలు రూపొందించడానికి అధికారులు కృషి చేయాలని సీఎం వివరించారు. యూరియా రైతులు ఎక్కువ సేపు లైన్లో నిలబడి అలిసిపోతున్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అలిసిపోవడం వల్ల అసలు యూరియా లేదని చెప్తున్నారని పేర్కొన్నారు. యూరియా సరిపడా అందుబాటులో ఉందని చెప్పుకొచ్చారు. అందరూ ఒకే దగ్గర ఉండేసరికి యూరియా కోసం ఉన్న లైన్ పెద్దగా కనిపిస్తుందని స్పష్టం చేశారు. లైన్లో చివర ఉన్న వారికి యూరియా ఇవ్వాలంటే 8 గంటల సమయం పడుతుందని వివరించారు. ఆ 8 గంటలు లైన్లో నిలబడలేక, సహనం కోల్పోయి.. ధర్నాలు చేస్తున్నారని అన్నారు. రైతులను ఎవరో ఒకరు తీసుకెళ్లి కావాలనే రోడ్ల మీద కూర్చో పెడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. అలా కాకుండా వారికి టోకెన్లు ఇచ్చి సమయానికి యూరియా సరఫరా చేయాలన్నారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్‌తో పాటు మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్, సలహాదారు షబ్బీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ప్రభుత్వం

- స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణం
- గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట
- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



**సంగారెడ్డి, సెప్టెంబర్ 4:** ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పని చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం సంగారెడ్డి నియోజకవర్గానికి సంబంధించి నూతన రేషన్ కార్డులో పంపిణీ, షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ ప్రావిణ్య, జహీరాబాద్, మెదక్ ఎంపీలు సురేష్ షెట్కార్, రఘునందన్ రావు, సంగారెడ్డి, ఖేడ్ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, సంజీవరెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడు పేదల సంక్షేమం కోసం కట్టుబడి ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పేదలకు రుణ సహాయం బీసీ, ఎస్సీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ అందించడం సహాయక సంఘాల మహిళలకువడ్డీ లేని రుణాలతో పేదలకు అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 39,000 మందికి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక కుటుంబానికి నూతన రేషన్ కార్డు ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో వైద్య సేవల మెరుగు కోసం సంగారెడ్డిలో వైద్య కళాశాల స్థాపన 500 పడకల కొత్త ఆసుపత్రి శంకుస్థాపన వంటి అభివృద్ధి పనులు చేపట్టబోతున్నట్లు మంత్రి ప్రకటించారు. పేదలకు ఇందిరమ్మ గృహ కేటాయింపులు కూడా త్వరలో వేగవంతం చేస్తామని మంత్రి తెలిపారు. 213మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి అందజేశారు. జిల్లాలో రేషన్ కార్డుల కోసం 68 వేల దరఖాస్తులు ఇప్పటివరకు వచ్చినట్లు వీటిలో 39 వేల మందికి నూతన రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సంగారెడ్డి నియోజకవర్గంలో 6000 మందికి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు కలెక్టర్ పి ప్రావిణ్య తెలిపారు. రేషన్ కార్డులో పంపిణీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం 5 సెప్టెంబర్ 2025 కరీంనగర్


# ఇంకెన్నాళ్లు బీఆర్ఎస్‌కు దోచిపెడతారు?

## భయపడుతూ ఎన్నాళ్లు వ్యాపారం చేస్తారు?

- మీ వ్యాపారాలకు రాజకీయాలను వాడుకుంటారు
- వసూలు చేసిన పైసల లెక్కలన్నీ తీస్తా
- సమాజానికి పనికొచ్చే సేవ చేయరా?
- నాపై నిందలేసినా ఖండించరా?
- స్వేచ్ఛగా వ్యాపారం చేసే పరిస్థితి తెస్తా
- గ్రానైట్ వ్యాపారులతో కేంద్ర మంత్రి బండి
- ఖంగుతిన్న గ్రానైట్ అసోసియేషన్



**కరీంనగర్, సెప్టెంబర్4:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్‌లోని గ్రానైట్ అసోషియేషన్ నాయకులకు ఝలక్ ఇచ్చారు. 20 ఏళ్లుగా గ్రానైట్ వ్యాపారులంతా బీఆర్ఎస్ కు దోచిపెడుతూనే ఉన్నారని, ఇంకెన్నాళ్లు దోచిపెడతారని ప్రశ్నించారు. ఒక్కో గ్రానైట్ కటింగ్ మిషన్ దుకాణం నుంచి సభ్యత్వం పేరుతో గ్రానైట్ అసోసియేషన్ రూ.10 లక్షల నుండి రూ.50 లక్షలదాకా వసూలు చేసిందని, ఆ సొమ్మును ఏం చేశారని చెప్పాలన్నారు. గ్రానైట్ వ్యాపారుల నుంచి వెయ్యి కోట్లు తీసుకున్నట్లు తనపై కొందరు దుష్ప్రచారం చేస్తూ నిందలేసినా ఖండించలేదన్నారు. గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ గురువారం తొలుత మానకొండూరు చెరువు వద్దకు వచ్చారు. అక్కడ గ్రానైట్ అసోసియేషన్ నాయకులు తిరుపతి గౌడ్ తోపాటు మరికొందరు నాయకులు ఎదురుపడ్డారు. ప్రధాని మోదీ చైనా పర్యటనకు వెళ్లొచ్చాక వ్యాపార సంబంధాలు మెరుగుపడ్డాయని, గ్రానైట్ వ్యాపారం పుంజుకునే అవకాశం ఉందని గ్రానైట్ అసోసియేషన్ నేతలు చెప్పారు. ఆ వెంటనే సంజయ్ స్పందిస్తూ "మరి కనీసం ప్రెస్ మీట్ పెట్టి మోదీకి థ్యాంక్స్ అయినా చెప్పారా? ఎందుకు చెప్పలేదు? గత 20 ఏళ్లుగా మీరంతా బీఆర్ఎస్ కు దోచిపెడుతూనే ఉన్నారు. మీలో కొందరు వ్యాపారాల కోసం రాజకీయాలను వాడుకుంటున్నరు. కొందరు రాజకీయ నాయకులై వ్యాపారాలను పెంచుకుంటరు. వచ్చిన సొమ్ముతో రాజకీయాలు చేస్తరు. మాలోంటోళ్లను ఓడగొట్టాలని చూస్తరు." అని చురకలంటించారు. గ్రానైట్ అసోసియేషన్ నుండి బండి సంజయ్ కోట్ల రూపాయల లంచం తీసుకున్నాడంటూ గతంలో జరిగిన దుష్ప్రచారాన్ని ఈ సందర్భంగా సంజయ్ వారి వద్ద ప్రస్తావించారు. "ఏనాడైనా మీరు నాకు ఒక్క రూపాయి అయినా ఇచ్చారా? నేను గెలిచిన తరువాత కూడా మీలో ఒక్కరైనా నా దగ్గరకు వచ్చి కనీసం బొకే అయినా ఇచ్చారా? ఒక్క స్వీటు ముక్క కూడా తిన్పించలేదు కదా. కానీ బయట మాత్రం కొందరు నాకు రూ.700 కోట్లు ఇచ్చానని నిందలేస్తుంటే మీ అసోసియేషన్ కనీసం ఖండించలేదు. పైగా వందల కోట్ల రూపాయలను బీఆర్ఎస్‌కు దోచి పెట్టి ఆ పార్టీని ఇంకా సాదుతున్నరు. కానీ సమాజానికి సేవ చేయాలనే ఆలోచన మాత్రం మీకు రావడం లేదు."అని వ్యాఖ్యానించారు. ఆ తరువాత అక్కడి నుండి చింతకుంట చెరువు వద్దకు వచ్చి గణేశ్ నిమజ్జన ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతుండగా మల్లికార్జున మధుతో కలిసి కొందరు గ్రానైట్ వ్యాపారులు అక్కడికి వచ్చారు. మళ్లీ వాళ్లను ఉద్దేశించి "గ్రానైట్ అసోసియేషన్ కేంద్రానికి చెల్లించింది రూ.300 కోట్లకు మించి లేదు. బయటకు పోయి మాత్రం వెయ్యి కోట్లు ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారు. దీంతో ఖంగుతిన్న దీంతో ఖంగుతిన్న గ్రానైట్ అసోసియేషన్ నాయకులు సమాజానికి సేవ చేస్తామని, అందులో భాగంగానే గణేష్ నిమజ్జనం సందర్భంగా క్రేన్లను ఏర్పాటు చేశామని చెప్పారు. త్వరలోనే మోదీకి సైతం థ్యాంక్స్ చెబుతామని, గ్రానైట్ అసోసియేషన్ పేరుతో సమాజానికి సేవా కార్యక్రమాలు చేస్తామని చెప్పారు. అనంతరం సంజయ్ మాట్లాడుతూ ఎవ్వరికీ పైసలు ఇవ్వాల్సిన అవసరం లేకుండా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునే పరిస్థితిని కల్పిస్తానని, సమాజానికి సేవ చేసే కార్యక్రమాలు చేయాలని సూచిస్తూ ముందుకు సాగారు.

## విగ్రహాలను త్వరగా నిమజ్జనానికి తరలించండి

ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలకు తావివ్వకుండా ప్రశాంతంగా గణేశ్ నిమజ్జనోత్సవాలను జరుపుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు. శుక్రవారం ఉదయం నుంచి గణేశ్ విగ్రహాలను త్వరగా నిమజ్జనం చేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో హిందువులంతా ఐక్యంగా ఉంటూ గణేశ్ నిమజ్జనోత్సవాలను దిగ్విజయంగా నిర్వహించడం ద్వారా సమాజానికి కరీంనగర్ నుండి స్ఫూర్తిదాయకమైన సందేశం పంపాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పోలీసులు ఎవరినీ ఇబ్బంది పెట్టరు. ఎక్కడైనా ఇబ్బంది కలిగితే వెంటనే అధికారుల దృష్టికి తేవాలే తప్ప, దయచేసి తప్పుడు సమాచారం ఎవరూ నమ్మవద్దని కోరారు. ఆయన వెంట మాజీ మేయర్ సునీల్ రావు, రెవెన్యూ, పోలీసు అధికారులతో కలిసి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు.




## సింగరేణికి ఫైవ్ స్టార్ రేటింగ్

**ముంబైలో కిషన్ రెడ్డి చేతులమీదుగా అవార్డు**

**హైదరాబాద్, సెప్టెంబరు 4:** ఉత్తమ ప్రమాణాలు పాటిస్తున్న కంపెనీగా ఉన్న సింగరేణి గత ఆర్థిక సంవత్సరానికి జాతీయ స్థాయిలో 4 బొగ్గు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్‌ను కైవసం చేసుకుంది. దీనికి సంబంధించిన కార్యక్రమం గురువారం ముంబయిలో వైభవంగా జరిగింది. కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సీఎండీ బలరామ్ ఫైవ్‌స్టార్ రేటింగ్ అవార్డులను అందుకున్నారు. ప్రతిష్ఠాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు పొందిన గనులలో రామగుండం-3 ఏరియాకి చెందిన ఆర్.జి.ఓ.సి-1 ఎక్స్ టెన్షన్, ఇల్లెందు ఏరియాకి చెందిన జే కే-5 ఓసి, భూగర్భగనుల్లో శ్రీరాంపూర్ ఏరియాకి చెందిన ఆర్కే-6 గని, ఆర్కే న్యూ-టె-క్ గనులు ఉన్నాయి. గతంలో ఎప్పుడూ లేని విధంగా నాలుగు గనులకు 5 స్టార్ రేటింగ్ లభించడంపై సీఎండీ బలరామ్ హర్షం వ్యక్తం చేశారు.

## ఉత్తమ టీచర్లు, లెక్చరర్ల ఎంపిక

**జాబితా విడుదల చేసిన ప్రభుత్వం**

**హైదరాబాద్, సెప్టెంబరు 4:** తెలంగాణ వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలు, అనుబంధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విశేష సేవలు అందించిన 60 మంది అధ్యాపకులకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించింది. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి నలుగురు, కాకతీయ యూనివర్సిటీ-, శాతవాహన వర్సిటీ-, పాలమూరు వర్సీటీ-, మహాత్మాగాంధీ వర్సిటీ-, వీరనారి చాకలిఐలమ్మ మహిళా వర్సిటీ-, డా.బి.ఆర్.అంబేద్కర్ వర్సిటీ-ల నుంచి ఒక్కొక్క అధ్యాపకుడి చొప్పున అవార్డులకు ఎంపికయ్యారు. వీరితోపాటు- రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీ-లు, అనుబంధ కళాశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న అధ్యాపకులు ఉన్నారు. ఈ మేరకు అవార్డులకు ఎంపికైనవారి జాబితాను ప్రభుత్వ కార్యదర్శి యోగితా రాణా విడుదల చేశారు. మరోవైపు పాఠశాల విద్యాశాఖకు సంబంధించి 49 మందిని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ప్రభుత్వం ఎంపిక చేసింది. వీరిలో జీహెచ్‌ఎమ్/ప్రిన్సిపాల్‌లు 10 మంది, స్కూల్ అసిస్టెంట్లు-, పీడీలు, ఎల్ఎఫ్ఎల్‌లు 21 మంది, ఎస్‌జీటీ-, పీఈటీ-, లాంగ్వేజ్ పండిట్‌లు, టీజీటీ-లు 12 మంది, ఎయిడెడ్ స్కూల్ టీ-చర్లు ముగ్గురు, మోడల్ స్కూల్ టీచర్లు ఇద్దరు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ నుంచి ఒకరు ఉన్నారు.

## వరదలను జాతీయ విపత్తుగా గుర్తించండి

**తక్షణ సాయం అందించి రాష్ట్రాన్ని ఆదుకోండి**

**దాదాపు రూ.5,018 కోట్ల విలువైన నష్టం వాటిల్లింది**

**కేంద్రహోంమంత్రి అమిత్ షా, నిర్మలా సీతారామన్‌కు**

**మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు వినతి**



న్యూఢిల్లీ, సెప్టెంబరు 4 : ఇటీవలి వర్షాలు వరదలను జాతీయ విపత్తుగా గుర్తించి తగన సాయాన్ని అందించాలని కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ మేరకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, నిర్మాలా సీతారామన్‌లను కలిసి వినతి పత్రాలు సమర్పించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురిసిన వర్షాలు, పంట నష్టం గురించి అమిత్ షాకు వీరు వివరించారు. ఆగస్టు 25-28 మధ్య కురిసిన వర్షాలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. తక్షణ, అత్యవసర మరమ్మతులకు నిధులు ఇవ్వాలని కోరారు. పంటలు, ప్రజల ఆస్తులు, రహదారులు, చెరువులకు జరిగిన నష్టంపై వివరణ ఇచ్చారు. దాదాపు రూ.5,018 కోట్ల విలువైన నష్టం జరిగిందని, రాష్ట్రానికి విపత్తు నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోం మంత్రిని కోరారు. గతేడాది సెప్టెంబర్‌లో వరదల వల్ల రూ.11,713 కోట్ల నష్టం జరిగితే.. రూ.416.80 కోట్లు మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. కేంద్రం మరిన్ని విపత్తు నిధులు ఇచ్చి రాష్ట్రాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితులు, రుణాలు తదితర అంశాలపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి విన్నవించారు. పామాయిల్‌పై తగ్గించిన సుంకాల వల్ల రాష్ట్ర రైతులు తీవ్రంగా నష్టపోతారని వివరించినట్టు- మంత్రులు తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న విద్యాసంస్థలకు ఆర్థిక సాయం అందించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చినట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం అంచనాలను వివరించనున్నట్టు చెప్పారు. తాజా భారీ వర్షాలు, వరదలతో తెలంగాణ రాష్ట్రం అతలాకుతలం అయిన నేపథ్యంలో రాష్ట్ర డిప్యూటీ- ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర పరిస్థితులను వివరించారు. మధ్యాహ్నం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌తో సమావేశమైన భట్టి విక్రమార్క, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, లోన్ రీస్ట్రక్చరింగ్ అంశాలపై చర్చించారు. అంతేకాదు, తెలంగాణలో విస్తారంగా పండించే పామాయిల్‌పై విధిస్తున్న సుంకాలను తగ్గించాలని కోరారు. రాష్ట్రంలోని విద్యాసంస్థలకు అవసరమైన ఆర్థిక సాయం అందించాలన్న విజ్ఞప్తులను కూడా నిర్మల సీతారామన్ దృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్రంలో వరదల వల్ల జరిగిన భారీ నష్టాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లి, కేంద్రం నుంచి సహకారం కోరామని భట్టి తెలిపారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, తెలంగాణలో వందేళ్లలో ఎన్నడూ లేని విధంగా వర్షపాతం నమోదైందని, దాంతో రహదారులు, పంటలు, ఆస్తులకు విపరీత నష్టం జరిగిందని పేర్కొన్నారు. మొన్న ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే చేశారు. ఇవాళ ప్రత్యక్షంగా పర్యటించారు. ప్రాథమిక నివేదికను హోం మంత్రి అమిత్ షాకు అందజేసామని అన్నారు. త్వరలో పూర్తి నివేదికను కూడా సమర్పిస్తాం అని తెలిపారు. అలాగే, గతంలోనూ వరదల సమయంలో కేంద్ర బృందాలు వచ్చి పర్యటించినప్పటికీ, ప్రత్యేకంగా ఎలాంటి వరద సాయం రాష్ట్రానికి అందలేదని విమర్శించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు కేంద్రం ప్రత్యేక గ్రాంట్లు ఇస్తోంది. అదే విధంగా తెలంగాణకు కూడా ప్రత్యేక గ్రాంట్ కేటాయించాలి. వరదల కారణంగా ఇప్పటివరకు జరిగిన నష్టం సుమారు రూ.5 వేల కోట్లు-. ఈ ప్రాథమిక నివేదికను హోం మంత్రి అమిత్‌షా కి అందజేసామని తుమ్మల స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రుల ఈ ఢిల్లీ పర్యటనపై అన్ని వర్గాల దృష్టి సారించింది. వరద నష్టంపై కేంద్రం స్పందించి ఎలాంటి చర్యలు తీసుకుంటుందో అన్న ఆసక్తి నెలకొంది.



## మంత్రి పొన్నం క్యాంపు ఆఫీస్ ముట్టడి

**యూరియా దొరకకపోవడంతో రైతుల ఆందోళన**

**సిద్దిపేట, సెప్టెంబర్ 4:** రైతులకు ఎరువుల కష్టాలు తప్పడం లేదు. ఒక్క బస్తా యూరియా కోసం రైతులు పంపిణీ కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. సరఫరాపై ప్రభుత్వం చేతులెత్తేయడంతో యూరియా కోసం క్యూలో చెప్పులు.. కుస్తీలు పడుతున్నారు. అయినా యూరియ లభించకపోవడంతో ఆందోళనలకు దిగుతున్నారు. ప్రజా ప్రతినిధులను ఎక్కడికక్కడ నిలదీస్తున్నారు. తాజాగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో యూరియా కొరత తీర్చాలని మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంపు కార్యాలయాన్ని రైతులు ముట్టడించారు. రైతులను పోలీసులు అడ్డుకున్నారు. రైతులకు మధ్య తోపులాట చోటు- చేసుకుంది. క్యాంపు కార్యాలయం ముందు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## నేడు రేషన్ దుకాణాల బంద్

**రాష్ట్రవ్యాప్త బంద్‌కు డీలర్ల పిలుపు**

**హైదరాబాద్,సెప్టెంబరు 4 :** తెలంగాణలో రేషన్ దుకాణాలు మూతపడనున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపిస్తూ రేషన్ డీలర్లు శుక్రవారం రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చారు. దీంతో రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాలు మూతపడనున్నాయి. ఎన్నికలకు ముందు తమకు నెలకు రూ. 5 వేల గౌరవ వేతనం ఇస్తామని, కమిషన్ పెంచుతామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చి 21 నెలలు గడుస్తున్నా వాటిని పట్టించుకోవడం లేదని తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆరోపించింది. వీటితో పాటు- డీలర్ల కుటుంబాలకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, దుకాణాల అద్దె, బియ్యం దిగుమతి ఛార్జీలను కూడా ప్రభుత్వమే చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.గత ఐదు నెలలుగా కమిషన్ బకాయిలతో పాటు గన్నీ బ్యాగుల బిల్లులను కూడా ప్రభుత్వం చెల్లించక పోవడంపై డీలర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యల పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు బత్తుల రమేశ్ బాబు విమర్శించారు. తాము ప్రకటించిన ఒకరోజు బంద్‌తోనైనా ప్రభుత్వం స్పందించాలని, లేనిపక్షంలో తమ ఆందోళనను ఉధృతం చేస్తామని డీలర్లు హెచ్చరించారు. తమ డిమాండ్లను వెంటనే నెరవేర్చకపోతే, రాష్ట్రవ్యాప్తంగా నిరవధికంగా బియ్యం పంపిణీ నిలిపివేస్తామని స్పష్టం చేశారు. పెండింగ్ బకాయిలు చెల్లించకపోతే త్వరలోనే సచివాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరికలు జారీ చేశారు.


## వేసవి సెలవుల్లో టీచర్లకు శిక్షణ

**హైదరాబాద్,సెప్టెంబరు 4 :** నాణ్యమైన బోధనకు వీలుగా రాష్ట్రవ్యాప్తంగా 1,13,942 ఉపాధ్యాయులు, 5,605 రిసోర్స్ పర్సన్లకు వేసవి సెలవుల్లో శిక్షణ తరగతులను ప్రభుత్వం నిర్వహించింది. ఉపాధ్యాయుల నియామకం... హేతుబద్దమైన బదిలీల విధానంతో ఈ ఏడాది 41 నూతన పాఠశాలలను ప్రారంభించింది. ఈ పాఠశాలల్లో 1565 మంది విద్యార్థులు చేరారు. ఉపాధ్యాయుల నియామకానికి సంబంధించిన డిఎస్‌సి రాయాలంటే తొలుత ఉపాధ్యాయ అర్హత పరీక్షలో అర్హత సాధించాల్సి ఉంటుంది. ఉమ్మడి రాష్ట్రంలో 2011 నుంచి 2014 వరకు నాలుగుసార్లు టెట్ నిర్వహించగా, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల కాలంలో కేవలం నాలుగు సార్లు మాత్రమే టెట్ నిర్వహించింది. 2018 నుంచి 2021వరకు వరుసగా నాలుగేళ్లు -టె-ట్‌ను గత ప్రభుత్వం నిర్వహించలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదలైంది. ఆ సమయంలో -టె-ట్ విషయంలో గత ప్రభుత్వ నిర్లక్ష్యం ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లడంతో వెంటనే టెట్ నిర్వహించాలని ఆదేశించారు. 2024 మే, జూన్ నెలల్లో -టె-ట్ నిర్వహించగా రెండు పేపర్లకు కలిపి 2,36,487 మంది రాశారు. 2024 డిసెంబరు, 2025 జూన్ నెలలోనూ టెట్ ను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. ఇది ఉపాధ్యాయ బోధన విద్య పూర్తి చేసిన వారికి ఎంతో ఊరట కలిగించింది.

## ఖైరతాబాద్ మహాగణపతి వద్ద భక్తజనసంద్రం

**భారీగా తరలివచ్చిన భక్తజనం**

**హైదరాబాద్,సెప్టెంబరు4:** ఖైరతాబాద్ మహా గణపతిని దర్శించుకునేందుకు లక్షలాదిగా భక్తులు పోటెత్తారు. దర్శనానికి చివరి రోజు కావడంతో గురువారం సాయంత్రం భక్తులు తరలివస్తుండటంతో ఖైరతాబాద్ పరిసరాలు భక్త జనసంద్రంగా మారాయి. ముందస్తు నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా బడా గణేశ్ దర్శనానికి గురువారం రాత్రి 11 గంటల వరకు క్యూలైన్‌లో ఉన్న భక్తులను మాత్రమే అనుమతించారు. శుక్రవారం నిమజ్జన ఏర్పాట్లు చేసేయాల్సి ఉన్నందున దర్శనానికి అవకాశం లేదని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. దర్శనానికి కొన్ని గంటల సమయం మాత్రమే ఉండటంతో భక్తులు భారీగా తరలివచ్చారు. దీంతో వీఐపీ దర్శనాలు నిలిపివేశారు. క్యూలైన్‌లో ఉన్న వారినే అనుమతించారు. ఈ ఏడాది రికార్డు స్థాయిలో భక్తులు ఖైరతాబాద్ గణపతిని దర్శించుకున్నారు. బుధవారం తోపులాట జరిగి పలువురు స్పృహ కోల్పోయిన విషయం తెలిసిందే. భక్తుల రద్దీ దృష్ట్యా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు- చేశారు. ఈ క్రమంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు.



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



## సంపాదకీయం




# జీఎస్టీతో దోపిడీకి సమాధానమేదీ!

జీఎస్టీ పేరుతో ఒకేదేశం..ఒకే పన్ను అంటూ ఇంతకాలం ప్రజలను పీల్చి పిప్పి చేసేశారు. లబోదిబో మంటున్నా వినకుండా గత దశాబ్దకాలంలో లక్షల కోట్లు లాగేశారు. ఇప్పుడు జీఎస్టీ సంస్కరణలు అంటూ కొంతమేర తగ్గించి చంకలు గుద్దుకుంటున్నారు. జీఎస్టీ ప్రవేశ పెట్టినప్పుడే హేతుబద్దత గురించి అన్ని వర్గాల ప్రజలు నాయకులు అనేక వినతులు చేసినా పెడచెవిన పెట్టారు. అధికారం ఉందికదాని ఇష్టానుసారం పన్నులు పెంచారు. ముక్కుపిండి వసూలు చేశారు. ఆర్థికవృద్ధి మందగించడం, గృహ రుణాలు పేరుకుపోవడం, పొదుపు క్షీణించడం, బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, ట్రంప్ టారిఫ్‌లే జీఎస్టీ రేట్ల మార్పునకు కారణమని భావించాలి. దేశం ఆర్థిక శక్తిగా ఎదగడానికి పన్నుల విధానం తోడ్పడాలే కానీ, గుదిబండ కాకూడదు. నిజానికి పన్నులు హేతుబద్ధంగా ఉండాలి. భారతదేశం లో పేద మధ్య తరగతి ప్రజలే ఎక్కువ. వారి జీవితాలు అంతంత మాత్రమే. వీటిని గుర్తించకుండా 18,28శాతం వరకు జీఎస్టీ పేరుతో వసూళ్లు చేశారు. ఇప్పుడేమో సంస్కరణలు అంటూ ప్రధాని మోడీ మాట్లాడుతున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో జీఎస్టీ సంస్కరణలపై మాట్లాడాను. మా ప్రతిపాదనలకు జీఎస్టీ కౌన్సిల్ అంగీకారం తెలిపింది. ఈ విషయం ప్రజలతో పంచుకోవడం సంతోషంగా ఉంది. జీఎస్టీ సంస్కరణలు పౌరుల జీవితాలను మెరుగుపరుస్తుందని అనడం వంచించడం తప్ప మరోటి కాదు. ఈ సంస్కరణలు ప్రవేశంలోనే ఎందుకు ఆలోచించలేదన్నది ముఖ్యం. ఇన్నాళ్లూ ప్రజలు నష్టపోయిన దానికి బాధ్యత ఎవరిది. కరోనా సమయంలో ప్రజలు హాహాకారాలు చేసినా జీఎస్టీ తగ్గించాలని గుర్తుకు రాలేదు. ఓట్ల కోసం పథకాలు ప్రకటించడం, పన్నులు వసూలుచేసి పందేరం చేయడం పాలన కాదు. ప్రజలు స్వేచ్ఛగా పన్నులు కట్టగలిగేలా పన్ను విధానం ఉండాలి. ఇన్‌కమ్ ట్యాక్స్ కూడా అలాగే ఉండాలి. నల్లడబ్బు రూపంలో డబ్బులు తరలకుండా సరళీకృతపన్ను విధానాలు ఉండాలి. కానీ మోడీ ఇవేవీ ఆలోచన చేయడం లేదు. సామాన్య ప్రజల జీవితాలను మెరుగుపరచడం, ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై స్థూలంగా ఒక ప్రతిపాదనను కేంద్రం రూపొందించింది. దీనిపై జీఎస్టీ మండలి ఉమ్మడిగా నిర్ణయం తీసుకుంది. ఆమోదించిన మార్పులతో చిరు వ్యాపారులు, రైతులు, మధ్యతరగతి, మహిళలు, యువతకు మేలు కలుగుతుందని ప్రభుత్వం చెబుతోంది. అంటే ఇంతకాలం వీరంతా నరకం అనుభవించి నట్లుగానే గుర్తించాలి. దేశంలో దసరా, దీపావళికి ముందే పండుగ వస్తోంది. పండుగ సరుకులన్నీ అగ్గువకే అందివస్తాయని అంటున్నారు. నిజానికి మనదేశంలో 5శాతం గరిష్ట పన్నులు విధానం సరిపోతుంది. ప్రతి ఒక్కరూ పన్నులు కట్టేలాగా, అవి దేశ అభివృద్ధికి వినియోగించేలా ఉండాలి. ప్రస్తుత సరళీకరణతో పాలు, పనీర్, బిస్కెట్లు-, సబ్బులు, షాంపూల నుంచి ఏసీలు, రిఫ్రిజిరేటర్లు, చిన్న కార్లు, బైకుల దాకా ధరలు దిగొస్తాయని అంటున్నారు. ఆరోగ్య, జీవిత బీమా మరింత చేరువ అవుతోంది. ఇంతకాలం జీవితబీమాపైనా జిఎసట్ఈ విధించారు. జీవితాబీమాపైనా పన్ను విధించడం ఎత్తేస్తే మంచిది. దసరా నవరాత్రులు ప్రారంభమయ్యే ఈ నెల 22వ తేదీ నుంచి జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి తీసుకువచ్చేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలోని జీఎస్టీ కౌన్సిల్ బుధవారం పచ్చజెండా ఊపింది. ప్రస్తుతమున్న నాలుగు శ్లాబులు ఇకపై 5శాతం, 18శాతం పన్నురేట్లకే పరిమితం కానున్నాయి. ఆరోగ్య, జీవిత బీమాపై జీఎస్టీ రద్దుతోపాటు- 33 రకాల అత్యవసర మందులపై ప్రస్తుతమున్న 12శాతం పన్నును పూర్తిగా తొలగించారు. నిజానికి కరోనా తరవాత ఔషధాల ధరలు అనూహ్యంగా పెరిగాయి. ఎంతగా అంటే వందనుంచి ఒక్కో ఔషధంపై 500 శాతం వరకు పెరిగింది. ముఖ్యంగా రైతులు, సామాన్య ప్రజల్ని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. వ్యవసాయం, వైద్య రంగానికి ఊరట కలిగించే నిర్ణయాలకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. జీఎస్టీ ఫైలింగ్‌ను కూడా సరళతరం చేస్తున్నామన్నారు. కొత్త స్లాబ్‌లతో పేదలు, మధ్య తరగతి ప్రజలకు ఊరట కలుగుతుందన్న నిర్మలా సీతారామన్ చాలా ఆహార పదార్థాలపై సున్నా శాతం జీఎస్టీ ఉంటుందన్నారు. పేదలు, సామాన్యులు అధికంగా వాడే వస్తువులపై 5శాతం జీఎస్టీ ఉంటుందన్నారు. ప్రాణాధార ఔషధాలపై ఎటువంటి పన్ను లేదు. అమెరికా సుంకాల భారం నుంచి కొంత ఉపశమనం పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. దేశీయ వాణిజ్యాన్ని పరుగు పెట్టించేందుకు, వినియోగాన్ని గణనీయంగా ప్రోత్సహించే దిశగా నిర్ణయాలు తీసుకున్న జీఎస్టీ- మండలి.. పండగ సీజన్‌ను మరింత ఉత్సాహభరితంగా మార్చింది. వ్యక్తిగత బీమా పథకాలపై జీఎస్టీ- రద్దు చేయడం.. కోట్ల మందికి బీమాను చేరువ చేసేందుకు ఉపయోగపడనుంది. ఇంతవరకు బాగానే ఉన్నా ఔషధరంగంపై కట్టడి చేయాలి. ధరలను పెంచుతున్న ఫార్మా కంపెనీలకు ముకుతాడు వేయాలి. నిర్మాణ రంగాలకు ప్రోత్సాహం ఇవ్వాలి. అమెరికాను సుంకలపై తిడుతూ మనమే మన ప్రజలపై అత్యధిక సుంకాలను విధించుకోవడం సరికాదు. విమానయానరంగం ప్రజలకు మరింత చేరువ కావాలి. ప్రస్తుత విమాన టిక్కెట్ ధరలను సమీక్షించాలి. ఇందుకు రాజకీయంగా ఖర్చులు తగ్గించు కోవాలి. జీత భత్యాలను తగ్గించాలి. రాజకీయ నాయకుల పెన్షన్లు ఎత్తేయాలి. ఇవన్నీ చేస్తే జీఎస్టీలతో ప్రజలను వేధించడంతగ్గగలదు. రాజకీయ ఖర్చులు, అవినీతి కారణంగా దేశం భ్రష్టుపడుతున్న వేళ సంస్కరణలు ఈ దిశగా సాగాలి. రాష్ట్రాల్లో ఇష్టారీతిన ఉచిత పథకాలు ప్రకటించడం, జీఎస్టీ డబ్బుల కోసం కేంద్రం వద్ద యాచించడం రాష్ట్రాలు మానుకోవాలి. ఇలా చేయడం ప్రజలను పీడించి పన్నులు వేయడం తప్ప మరోటి కాదని గుర్తించాలి.

# తదుపరి తరం సంస్కరణలు అవసరం

- జీఎస్టీ సంస్కరణలకు శ్రీకారం
- హెయిర్ పిన్స్ కూడా తెప్పించుకోవడం మానాలి
- లక్షకోట్ల వంటనూనెలను దిగుమతి చేసుకుంటున్నాం
- గతంలో చాక్లెట్లపై 21శాతం పన్నులు వేశారు
- ఇవన్నీ తగ్గించుకోగిలిగితేనే స్వావలంబన సాధ్యం
- జాతీయ అవార్డు గ్రహీత టీచర్లతో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 4:** కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన జీఎస్టీ సంస్కరణలపై ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. జీఎస్టీ సంస్కరణలతో దేశ ప్రజలకు దీపావళి గిఫ్ట్ ఇచ్చామన్నారు. దీంతో దీపావళికి ముందే దేశ ప్రజల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు. దీపావళి, చత్ పూజకు ముందే దేశ ప్రజలకు డబుల్ దమాకా ఇస్తామని ఆగస్ట్ 15 సందర్భంగా ఎర్రకోట నుంచి హామీ ఇచ్చాను.. మాట ఇచ్చినట్లుగానే దీపావళికి ముందే ప్రజలకు గిఫ్ట్ ఇచ్చానన్నారు. వస్తు-సేవల పన్ను రేట్లలో సంస్కరణలపై ప్రధాని మోదీ స్పందించారు. దేశాన్ని స్వావలంబన దిశగా మార్చడానికి తదుపరి తరం సంస్కరణలు అవసరమని భావించామని, ఇందుకు అనుగుణంగానే తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. దీపావళి, ఛత్‌పూజకు ముందే ప్రజలకు రెట్టింపు ఆనందం ఉంటుందని హామీ ఇచ్చామని.. చెప్పినట్లుగానే ప్రజలకు సంతోషకరమైన నిర్ణయాలు తీసుకున్నామన్నారు. జాతీయ అవార్డులు పొందిన టీచర్లను ఉద్దేశించి మాట్లాడిన మోదీ పన్నులపై కాంగ్రెస్ అనుసరించిన తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చిన్నారుల చాక్లెట్ల నుంచీ ప్రతి వస్తువుపైనా భారీగా పన్ను వసూలు చేసిందన్నారు. ప్రజలకు అనుకూలంగా వెళ్లడమే మా ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. దేశాన్ని స్వావలంబన దిశగా మార్చడానికి తదుపరి తరం సంస్కరణలు అవసరమని భావించానని.. అందుకే జీఎస్టీ పన్ను విధానంలో చారిత్రాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. కొత్త సంస్కరణల వల్ల ఆత్మనిర్భర భారత్ లక్ష్యం మరింత ముందే సాకారం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. జీఎస్టీ శ్లాబుల సవరణలతో అందరికీ ప్రయోజనం ఉంటుందని.. సమయాన్ని బట్టి సంస్కరణలు అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. భారతదేశ స్వాతంత్ర్యం తర్వాత జీఎస్టీ సంస్కరణలు అతిపెద్ద నిర్ణయంగా అభివర్ణించారు. సంస్కరణలతో జీఎస్టీ పన్ను విధానం మరింత సులభతరంగా, పారదర్శకంగా మారింద న్నారు. జీఎస్టీ సంస్కరణలు దేశానికి మద్దతు, వృద్ధికి డబుల్ డోస్ అని అభివర్ణించారు. జీఎస్టీ సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థకు సరళమైన పన్ను వ్యవస్థ, జీవన నాణ్యతను మె-రుగుపరచడం, వినియోగం మరియు వృద్ధిని పెంచడం, వ్యాపార సౌలభ్యత, సహకార సమాఖ్యవాదం అనే ఐదు రత్నాలను జోడించాయని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సరైన సమయంలో మార్పులు అవసరమని.. అలా అయితేనే ప్రపంచంలో మన దేశాన్ని సరైన స్థానంలో నిలబెట్టొచ్చన్నారు. సెప్టెంబర్ 22న అంటే నవరాత్రి మొదటి రోజున జీఎస్టీ తదుపరి తరం సంస్కరణలు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. కాగా, జీఎస్టీ-లో భారీ సంస్కరణలకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఇప్పటివరకూ 5, 12, 18, 28 శాతాల్లో నాలుగు రకాలుగా ఉన్న జీఎస్టీ ట్యాక్స్ స్లాబ్‌లను ఇకపై 5 శాతం, 18 శాతం స్లాబ్‌లకే పరిమితం చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ హయాంలో భారీగా పన్నులు వేశారు. చిన్నారుల చాక్లెట్లపైనా 21శాతం పన్ను వసూలు చేశారు. నేనే ఆ పని చేసివుంటే.. నాపై తీవ్ర విమర్శలు చేసేవారు. మా ప్రభుత్వ విధానం మాత్రం ప్రజలకు అనుకూలంగా వెళ్లడమే. నవరాత్రి తొలి రోజు నుంచే జీఎస్టీ కొత్త రేట్లు- అమల్లోకి రానున్నాయి. ఈ సంస్కరణల ద్వారా ఆర్థిక వ్యవస్థకు కొత్తగా పంచరత్నాలను జోడించాం. జీఎస్టీ రేట్ల తగ్గింపుతో పేదలు, మధ్యతరగతి, మహిళలు, విద్యార్థులు, రైతులు, యువత.. ప్రతిఒక్కరికీ ప్రయోజనం ఉంటుంది. వీటివల్ల మరింత ముందుగానే ఆత్మనిర్భర భారత్ సాకారమవుతుంది. హెయిర్‌క్లిప్‌లు కూడా విదేశాల నుంచి తెచ్చుకునే విధానం మారాలి. ప్రస్తుతం రూ.లక్ష కోట్ల విలువైన వంటనూనె దిగుమతి చేసుకుంటున్నాం. ఇంత మొత్తం బయటకు వెళ్లకుండా ఆపగలిగితే ఎన్నో పాఠశాలలు నిర్మించుకోవచ్చు. చంద్రయాన్ విజయంతో శాస్త్రవేత్తలు కావాలనే కాంక్ష మన విద్యార్థుల్లో పెరిగింది. నూతన ఆవిష్కరణలకు సమయం ఆసన్నమైంది. టీచర్లు విద్యాబుద్ధులు నేర్పడమే కాదు.. యువతరానికి దారి చూపాలి. చిన్నారుల్లో డిజిటల్ దుష్ప్రభావాన్ని కూడా తగ్గించే బాధ్యత మనపై ఉంది. గ్యాంబ్లింగ్ విషయంలో ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంది. గాంధీజీ నినాదం స్వదేశీ.. దాన్ని అందరం అమలు చేద్దాం. దేశీయ ఉత్పత్తుల వినియోగంతో దేశ రూపురేఖలు మారిపోతాయి. మేడిన్ ఇండియాపై విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పించాలి. మనదేశంలో తయారైన వస్తువులనే వాడాలి. ఇందుకు సంబంధించి ప్రతి ఇల్లు, దుకాణం బయట బోర్డులు కనిపించాలని మోడీ పిలుపునిచ్చారు.

# టారిఫ్ యుద్ధాన్ని ముగించండి

## ట్రంప్‌కు శశిథరూర్ సలహా

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4:** ప్రపంచానికి అత్యవసరమైన భారత్-అమెరికా వ్యూహాత్మక బంధాన్ని కాపాడేందుకు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ యుద్ధాన్ని ముగించాలని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సూచించారు. అమెరికకా అధ్యక్షుడు న్యూదిల్లీని దూరం చేసుకొంటే క్వాడ్ కూటమి బలహీనపడిపోతుందని ఆయన హెచ్చరించారు. ఓ ఆంగ్లపత్రికకు రాసిన వ్యాసంలో ఈ అంశాలను ప్రస్తావించారు. ఫలితంగా ప్రాంతీయ భద్రతలో అస్థిరత ఏర్పడటమే కాకుండా.. భారత్ అమెరికా వ్యతిరేక కూటమిలోని రష్యా, చైనాకు దగ్గరవుతుందన్నారు. వ్యూహాత్మక స్వతంత్ర వైఖరి అనేది సార్వభౌమాధికారమని అమెరికా గుర్తించాలన్నారు. భారత్-అమెరికా సంబంధాలు మెరుగుపడటానికి ఆయన కొన్ని ప్రతిపాదనలు చేశారు. భారత్ లేబర్ మార్కెట్‌ను ప్రభావితం చేసే విధించిన టారిఫ్‌లను తొలగించడం, చర్చలను వేగవంతం చేయడం, అత్యున్నత స్థాయిలో దౌత్యాన్ని వేగవంతం చేయడం వంటివి పాటించాలన్నారు. అంతకుముందు థరూర్ అల్ అరేబియా ఇంగ్లిష్‌తో మాట్లాడుతూ భారత్ 200ఏళ్ల పరాయి పాలనను మర్చిపోయి.. విధానాల తయారీలో విదేశీ జోక్యాన్ని అనుమతించే పరిస్థితి లేదన్నారు. ఈ టారిఫ్‌లు పూర్తిగా అన్యాయమని పేర్కొన్నారు.

# మంత్రి పెమ్మసానితో తమ్మల భేటీ

## రఘునాథపాలెం డ్రైనేజీకి నిధులకు విజ్ఞప్తి



**న్యూఢిల్లీ,సెప్టెంబరు4:** న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పెమ్మసానితో భేటీ అయ్యారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలోని తండాలకు డ్రైనేజ్ నిర్మాణం కోసం 110 కోట్లు- మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. డిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర గ్రామీణాభివృది శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో గురువారం భేటీ అయ్యారు. రఘునాథపాలెం మండలం తండాల్లో డ్రైనేజ్ వ్యవస్థ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశాను. నిధులు మంజూరులో చొరవ తీసుకోవాలని పెమ్మసాని ని కోరాను 110 కోట్ల రూపాయలు డ్రైనేజ్ నిర్మాణం కోసం మంజూరు చేయాలని కేంద్ర మంత్రి కి విజ్ఞప్తి చేయడం జరిగింది. దీనికి కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. తగిన సాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

# ఒకటికి మించి ఓటరు కార్డులు ఉంటే నేరం

## అలాంటి వాటిని వెంటనే సరెండర్ చేయాలి

## లేకుంటే చర్యలు తప్పవన్న ఎన్నికల సంఘం




**న్యూఢిల్లీ,సెప్టెంబరు 4:** ఓటరు కార్డులకు సంబంధించి ఎన్నికల సంఘానికి ఇటీవల ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఒకటికి మించి ఓటరు కార్డులు కలిగి ఉండటం నేరమని ఎన్నికల సంఘం పేర్కొంది. ఒకవేళ రెండు, అంతకన్నా ఎక్కువ ఉన్నట్లయితే ఒకదాన్ని మాత్రమే పెట్టుకొని, అదనపు కార్డులను సరెండర్ చేయాలని స్పష్టం చేసింది. అలా చేయకపోవడం తీవ్రంగా పరిగణిస్తామని అన్నారు. రెండు ఓటరు కార్డులను కలిగి ఉండటం ప్రజా ప్రాతినిధ్య చట్టం-1950 ప్రకారం నేరం. సెక్షన్ 31 కింద వారికి గరిష్ఠంగా ఏడాది శిక్ష లేదా జరిమానా లేదా రెండూ ఉండొచ్చు. ఒకవేళ ఎవరి వద్దనైనా రెండు, అంతకంటే ఎక్కువ కార్డులు ఉంటే ఒకటి మాత్రమే తమ వద్ద ఉంచుకోవాలని ఈసీ అధికారులు వెల్లడించారు. ఓటరు జాబితాలో రెండు చోట్ల ఓటరుగా ఉన్నట్లయితే.. ఒకచోట తమ పేరును తొలగించాలని కోరుతూ ఫారం-7 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇందుకోసం ఆన్‌లైన్‌లోనూ వెసులుబాటు- ఉందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత, ఆ పార్టీ మీడియా-పబ్లిసిటీ- సెల్ ఛైర్మన్ పవన్ ఖేడాకు రెండు ఓటరు కార్డులున్నాయనే ఫిర్యాదు రావడంతో ఎన్నికల సంఘం ఆయనకు ఇటీవల నోటీసు జారీచేసింది. దీనిపై ఖేడా స్పందిస్తూ.. ఎన్నికల అధికారుల తీరును తప్పుపట్టారు. డిలీట్ చేయాలని గతంలోనే దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఈసీ నిర్లక్ష్యంగా వ్యవహరించి ఓటరు జాబితా నుంచి తన పేరు తొలగించలేదన్నారు.

# మైహోం భూజాలో గణేశ్ లడ్డూ రూ.51లక్షలు

## కోకాపేట పాలోమి అవంతెలో రూ. 8.5లక్షలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 4:** రాయదుర్గంలోని మైహోమ్ భుజాలో వినాయకుడి లడ్డూ భారీ ధర పలికింది. గణేష్ లడ్డూ వేలం పాటలో ఇల్లందుకు చెందిన గణేష్ అనే వ్యక్తి రూ.51,77,77కు దక్కించుకున్నాడు. గత సంవత్సరం ఇక్కడ లడ్డూను రూ.29 లక్షలకు దక్కించుకున్నారు. లక్షల్లో వేలంపాటలు పాడుతున్నారు. కోకాపేట పాలోమి అవంతెలో వినూత్నంగా రెండు లడ్డూలు, రెండు పంచలకు వేలంపాట పాడారు. పెద్దలడ్డూ ధర 8,50 లక్షలు పలకగా విక్రమ్ అనే స్థానిక నివాసి కొన్నాడు. వేలంలో పాల్గొని అతను లడ్డూను దక్కించుకున్నాడు. ఇక చిన్నలడ్డును 3 లక్షలకు ఇతరులు దక్కించుకున్నారు. వర్టెక్స్ పనాచీ కమ్యూనిటీలో లడ్డూ 3లక్షలకు వేలంలో దక్కించుకున్నారు. ఆయా కమ్యూనిటీల్లో ఇదో సెంటిమెంట్‌గా మారింది. గణపతి లడ్డూ దక్కితే పట్టిందల్లా బంగారం అన్న నమ్మకం ఏర్పడింది. ఇకపోతే గత సంవత్సరం రంగారెడ్డి జిల్లా బండ్లగూడ జాగీర్‌లోని గణేశ్ లడ్డూ రూ.1.87 కోట్లు- రికార్డు ధర పలికిన విషయం విదితమే. కీర్తి రిచ్‌మండ్ విల్లాస్‌లో జరిగిన వేలంపాటలో ఒక కోటి 87 లక్షల రూపాయలకు విల్లాలోని కమ్యూనిటీ- వారు వేలంలో దక్కించుకున్నారు. గత సంవత్సరం బాలాపూర్ గణేష్ లడ్డూను కొలను శంకర్ రెడ్డి రూ.30,01000 దక్కించుకున్న విషయం తెలిసిందే.

# వెలిచాలను వెలివేయండి

## దళిత సంఘాల జెఎసి డిమాండ్

**కరీంనగర్,సెప్టెంబరు 4 :** జిల్లా కాంగ్రెస్‌లో మరోసారి అంతర్గత విభేదాలు బహిర్గతమయ్యాయి. మానకొండూరు నియోజకవర్గానికి చెందిన దళిత సంఘాల జేఏసీ, కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌ఛార్జి వెలిచాల రాజేందర్ రావును కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసింది. గత ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ-చేసిన రాజేందర్ రావు, ఎస్సీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నాడని పలువురు నేతలు ఆరోపించారు. జిల్లాలో జరిగే కాంగ్రెస్ కార్యక్రమాల్లో ప్రోటోకాల్‌ను ఉల్లంఘిస్తూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఫొటోలు ఫ్లెక్సీలలో ముద్రించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఆగ్రహం వ్యక్తం చేసిన ఎస్సీ సంఘాలు తెలంగాణ చౌక్‌లో నిరసన తెలిపాయి. కాంగ్రెస్ నేత రాజేందర్ రావు ఫ్లెక్సీని తగలబెట్టేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకున్నారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణను అణగదొక్కే ప్రయత్నం జరుగుతోందని ఆరోపిస్తూ, వెంటనే వెలిశాల రాజేందర్ రావును కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయాలని ఎస్సీ దళిత సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది.

# నేటి సాక్షి

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

శుక్రవారం 5 సెప్టెంబర్ 2025 | కరీంనగర్










# ఉన్నంతలో ఉండ్రాలయ్యకు వీడ్కోలు!

## వినూత్న ప్రయోగం.. • వినాయక నిమజ్జనం.

## కోరుట్లలో 'ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్' ఆధ్వర్యంలో మట్టి గణపతి నిమజ్జన వేడుకలు

**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):** భక్తి భావనతో సాగిన వినాయక నవరాత్రి ఉత్సవాలు.. పర్యావరణ హితం దిశగా ఒక వినూత్న ఆవిష్కరణ.. సమాజంలో ఐక్యతకు చిహ్నంగా నిలిచిన ఓ వేడుక.. వావ్! డిఫరెంట్ ఆలోచన.! అంటూ.. కోరుట్ల 'ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్' ఆధ్వర్యంలో జరిగిన మట్టి గణపతి నిమజ్జనం అందరినీ అలరించింది. శాస్త్రోక్త పూజలు, తొట్టిలో 'పాలాభిషేకం'తో గణపతికి నిమజ్జనం.! అనంతరం 'మట్టిపూజ' ఈ సమ్మేళనం ఆధ్యాత్మికతకు, ప్రకృతి ప్రేమకు, సామాజిక స్ఫూర్తికి ప్రతీకగా మారింది.ఎలాంటి హంగూ..ఆర్భాటాలు లేకుండా..డిజె పాటలతో చికాకు కలిగించకుండా.. సంస్కృతి, సంప్రదాయాలు మరిచి.. 'మద్యం మత్తు'లో ఊరేగింపులు చేసి అర్ధరాత్రి వరకు రాద్ధాంతం సృష్టించకుండా.. సింపుల్ గా..'ఉన్నంతలో..ఉండ్రాలయ్యకు వీడ్కోలు' పలికిన విధానంపై నూతనంగా ఆవిర్భవించిన 'ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్' మిత్రులకు సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.!

### శాస్త్రోక్త పూజలలో విశేషం

గురువారం 'ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్' ముందు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారి బ్రహ్మనగారి శంకర్ గణపతికి మంత్రోచ్ఛరణల మధ్య పాలాభిషేకం చేసి, నైవేద్యాలు సమర్పించారు. అనంతరం 'పాత్రికేయ భక్తులు' భక్తిపారవశ్యంతో.. ఆధ్యాత్మిక నినాదాల మధ్య ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తొట్టిలోనే 'పాల'తో అభిషేకిస్తూ.. గణపతిని కరిగిపోయే వరకు నిమజ్జనం చేయడం అక్కడి వాతావరణాన్ని భక్తితో నింపేసింది. పూల సుగంధం, భక్తుల గోష్ఠి, మంత్రస్వరాలుఅన్నీ కలసి ఓ పవిత్రతను విరజిమ్మాయి.

### పర్యావరణహితం.. సమాజానికి ఆదర్శం

'మట్టి గణపతి ప్రతిష్ఠించి, మట్టిలోకే సమర్పించడం ప్రకృతికి చేయు పూజే..'అని మున్సిపల్ కమిషనర్ రవీందర్ వ్యాఖ్యానించారు. నేటి ఉదయం ఎడిటర్ బలిజ రాజిరెడ్డి మాట్లాడుతూ..'ఈ ఆవిష్కరణ ప్రతి ఒక్కరికీ ఆదర్శం. నదుల కాలుష్యం తగ్గించాలంటే ఇలాగే మట్టి గణపతులను నిమజ్జనం చేయాల'ని



పేర్కొన్నారు. బీజేపీ జిల్లా నాయకులు రాచమడుగు శ్రీనివాస్ రావు కూడా ఇలాంటివి మరింత విస్తరించాలని సూచించారు. వారి ప్రసంగాలు వినిపించిన ప్రతి ఒక్కరికి వావ్ అనిపించేలా స్ఫూర్తి నింపాయి.

### మట్టిపూజలో మహత్తు

నిమజ్జనం అనంతరం మిగిలిన మట్టిని 'ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్' అధ్యక్షుడు చిలివేరి లక్ష్మీరాజం తోటి ప్రెస్ మిత్రులకు పంపిణీ చేశారు. ఆ మట్టిని తమ ఇళ్లలో తులసిమందిరాల్లో వేసుకున్న సభ్యులు.. గణపతిని మన గృహాల్లోనే నిలుపుకున్నట్టే'నని సం తోషం వ్యక్తంచేశారు. 'ఈ మట్టిపూజ సాక్షాత్తు వినాయకుడినే ఆరాధించినట్టే'నని పూజారి శంకర్ వివరించారు.

### ఐక్యత-సామాజిక స్ఫూర్తి

'ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్' ఆధ్వర్యంలో జరిగిన ఈ నిమజ్జనం ఒక సాధారణ వేడుక మాత్రమే కాదు.. ఐక్యతకు ప్రతీక. ప్రజలు, అధికారులు, మీడియా మిత్రులు ఒకే వేదికపై కలసి వినాయకుడిని ఆరాధించడం అందరినీ ఆకట్టుకుంది. భక్తి, ప్రకృతి హితం, సామాజిక బాధ్యత, మిత్రబంధంయిఅన్నీ సమ-



పాళ్లలో మేళవించిన ఈ వేడుక కోరుట్లలో చరిత్రగా మిగిలిపోతుంది.కాగా..ఈ నవరాత్రులు టిడబ్ల్యూజెఎఫ్ యూనియన్ నాయకులు బలిజ రాజిరెడ్డి,గౌరవ సలహాదారు రాధారపు నర్సయ్య, గౌరవాధ్యక్షులు ఉదయ్,అధ్యక్షులు చిలువేరి లక్ష్మీరాజం, ప్రధాన కార్యదర్శి కత్తిరాజ్ శంకర్, ఉపాధ్యక్షులు గిన్నెల శ్రీకాంత్,ముఖ్రిమ్ మిర్జా, సహాయ కార్యదర్శులు వనతడుపుల సంజీవ్, మహ్మద్ జాకీర్ హుస్సేన్, కోశాధికారి శోభన్ రావు, లీగల్ అడ్వైజర్ అడ్వకేట్ బద్రి సృజన్ కుమార్, లతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు విఆర్ భార్గవ్, గణేశ్, రఫీ, నరేష్, మహేష్, జమిల్, యూసఫ్, రాజేష్, కట్కం గణేశ్ పాల్గొన్నారు.







నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# ఈ నెల 7న చంద్రగ్రహణం

## రాజన్న ఆలయం మూసివేత

**నేటి సాక్షి, వేములవాడ :** ఈనెల 7న చంద్రగ్రహణం ఉన్నందున ఉదయం 11:25 గంటల తర్వాత రాజన్న ఆలయం మూసివేయనున్నట్లు ఈవో రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం వరకు మాత్రమే ఆలయ సేవలు నిర్వహించబడతాయన్నారు. చంద్రగ్రహణం అనంతరం 8వ తేదీన ఉదయం 3:45 గంటల నుండి సంప్రోక్షణ కార్యక్రమం చేపట్టి.. మంగళవాయిద్యాల నడుమ సుప్రభాతం, ప్రాతఃకాల పూజలు నిర్వహించి భక్తుల దర్శనం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.





# డిప్రెషన్ ఎందుకొస్తుంది? ముందస్తు లక్షణాలేంటి?

మానసిక సమస్యలు ఎంత ప్రమాదకరమైనవో నిపుణులు చెప్తున్నప్పటికీ ప్రజలు పెద్దగా పట్టించుకోరు. అందుకే ఎంతోమంది చదువులు, మార్కుల ఒత్తిడికి బలవుతున్నారు. కెరీర్, ఫ్యామిలీ పరంగా అన్నీ ఉన్నా కొందరు యువత డిప్రెషన్ సమస్యతో జీవితాన్నే అల్లకల్లోలం చేసుకున్నారు. బాలీవుడ్ హీరోయిన్ దీపికా పదుకొణే, పాప్ స్టార్లు జస్టిన్ బీబర్, కేటీ పెర్రీ ఇలా ఎందరో సెలబ్రిటీలు డిప్రెషన్ కారణంగా చీకటిలో మగ్గారు. ఒక వ్యక్తి ఆలోచనా విధానాన్ని అంతలా మార్చేస్తుంది డిప్రెషన్. ఈ సమస్య కేవలం సెలబ్రిటీలకే కాదు. సామాన్యులనూ ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. ఈ సమస్యకు మూల కారణాలేంటి? ఎలా అధిగమించాలి? ఈ స్టోరీలో చూద్దాం.

**డిప్రెషన్ ఎందుకొస్తుంది?**

డిప్రెషన్ అనేది ఒక మానసిక సమస్య. ఒక వ్యక్తి నిరంతరం విచారంగా ఉన్నా, అలసట, ప్రతికూల ఆలోచనలు చేస్తున్నా ఈ ప్రాబ్లెం ఉన్నట్లే. హార్మోన్ల అసమతుల్యత, మెదడులో రసాయన మార్పులు, ఒత్తిడితో కూడిన జీవిత పరిస్థితులు, దీర్ఘకాలిక అనారోగ్యం లేదా కోలుకోలేని నష్టం ఎదురైనప్పుడు డిప్రెషన్ బారిన పడవచ్చు. పేలవమైన జీవనశైలి, పని ఒత్తిడి, సోషల్ మీడియాను అధికంగా ఉపయోగించడం కూడా ఈ సమస్యను సృష్టిస్తున్నాయి. కొన్నిసార్లు జన్యుపరమైన కారణాలు వల్ల డిప్రెషన్ వచ్చే ఛాన్సుంది. దీన్ని సకాలంలో గుర్తించి చికిత్స పొందడం చాలా ముఖ్యం. లేకుంటే జీవితాంతం అశాంతితోనే గడపాల్సి వస్తుంది.

**డిప్రెషన్ రకాలు?**

డిప్రెషన్‌లు అనేక రకాలు. మేజర్ డిప్రెసివ్ డిజార్డర్ ఉన్న ఒక వ్యక్తి చాలా తీవ్ర బాధ అనుభవిస్తాడు. పెర్సిస్టెంట్ డిప్రెసివ్ డిజార్డర్ తేలికపాటి సమస్యే. కానీ దీర్ఘకాలికంగా వెంటాడుతుంది. ప్రసవానంతర డిప్రెషన్ తరచుగా మహిళల్లో కనిపిస్తుంది. దీనితో పాటు వాతావరణం మారినప్పుడు సీజనల్ ఎఫెక్టివ్ డిజార్డర్ కొంతమందికి రావచ్చు. మానసిక ఒత్తిడి, హార్మోన్ల అసమతుల్యత, దీర్ఘకాలిక వ్యాధులు లేదా జన్యుపరంగా వ్యక్తులు డిప్రెషన్‌కు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా మహిళలు, టీనేజర్లు, వృద్ధులు త్వరగా డిప్రెస్ అవుతారు. అధికంగా మద్యం లేదా మాదకద్రవ్యాలు తీసుకునే వ్యక్తులు కూడా డిప్రెషన్ బారిన పడతారు.

**డిప్రెషన్ ప్రారంభ లక్షణాలు ఏమిటి?**

సాధారణంగా డిప్రెషన్ చిన్న చిన్న లక్షణాలతోనే మొదలవుతుంది. నిరంతర విచారం, నిరాశ, నిద్ర సమస్యలు, చిరాకు, అలసట, ఏ పనిపైనా ఆసక్తి లేకపోవడం డిప్రెషన్ ప్రారంభ సంకేతాలు. అలాగే, ఆహారపు అలవాట్లలో మార్పు కూడా రావచ్చు. ఎక్కువగా తిన్న తర్వాతా ఆకలిగా అనిపించడం ఓ లక్షణం. అలాగే, ఆత్మవిశ్వాసం లేకపోవడం, ప్రతికూల ఆలోచనలు, తనను తాను పనికిరానివాడిగా భావించడం కూడా డిప్రెషన్ ప్రారంభ లక్షణాలే.

**ఎలా రక్షించుకోవాలి?**

పోషకారం ఆహారం తీసుకోవడంపై శ్రద్ధ చూపాలి.

వ్యాయామం, యోగాను మీ దినచర్యలో భాగంగా చేసుకోండి.

తగినంత నిద్ర పోవడం అవసరం. నిద్రపోయే, మేల్కొనే సమయం రోజూ ఒకేలా ఉండాలి.

ఒత్తిడిని తగ్గడానికి ధ్యానం చేయండి.

వ్యసనాలకు దూరంగా ఉండండి.

మీ ఆలోచనలు, భావాలను కుటుంబం లేదా స్నేహితులతో పంచుకోండి.

అవసరమైతే వైద్యుడిని సంప్రదించండి.

# కోటి యాభై లక్షలతో ఉడాయించిన దంపతులు

## పైడిమడుగులో కలకలం

**నమ్మకంతో అప్పులిచ్చిన బాధితులకు గట్టి దెబ్బ**

## చిట్టీల పేరుతో వసూళ్లు

**రెండేళ్ల క్రితం పరారైన రమేష్, గాయత్రి**

**కోరుట్లలో కోర్టు వద్ద పట్టుబడిన భర్త**

**పోలీసులకు బురిడీ కొట్టిస్తున్న భార్య**

**కోరుట్ల పోలీసు స్టేషన్ వద్ద బాధితుల ఆందోళన**

జగిత్యాల జిల్లా కోరుట్లలో మరో పెద్ద 'ఆర్థిక మోసం' వెలుగులోకి వచ్చింది. కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామానికి చెందిన గుగ్గిళ్ళ రమేష్ - గాయత్రి దంపతులు ఒక కోటి యాభై లక్షలకు పైగా అప్పులు, చిట్టీల రూపంలో వసూలు చేసి ఉడాయించడం కలకలం రేపుతోంది. ఎంతో నమ్మకంతో తమ డబ్బులు అప్పగించిన గ్రామస్తులు ఒక్కసారిగా మోసపోయామని గ్రహించి పోలీస్ స్టేషన్‌కు పరుగెత్తుకు వచ్చారు.రెండేళ్ల క్రితం పరారై.. కనిపించకుండా రహస్య ప్రదేశంలో ఉంటున్న రమేష్ అనూహ్యంగా కోరుట్లలో 'కోర్టు' వద్ద కనిపించడంతో బాధితులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు.అయితే పోలీసులు.. 'ఏమ్మా..గాయత్రీ..నీ భర్త కోరుట్ల కోర్టు వద్ద పట్టుబడ్డాడు..నీవు ఎక్కడున్నా..పోలీసు స్టేషన్ కు రావాలని.. రమేష్ భార్య గాయత్రికి ఫోన్ చేశారు.ఈ క్రమంలో గాయత్రి మాత్రం..ఒక్క 'కాల్'లోనే రకరకాల సమాధానాలు ఇస్తూ 'తప్పించుకునే' పద్ధతులు పాటించడంతో పోలీసులకు ఆగ్రహం తెప్పించింది.ఈ సంఘటన కోరుట్ల పట్టణంలో చర్చానీయాంశమైంది.!

\- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)




**నమ్మకాన్ని వలగా మార్చిన దంపతులు**

'పైడిమడుగు' గ్రామస్తుల విశ్వాసాన్ని చాకచక్యంగా వాడుకున్న రమేష్%-%గాయత్రి దంపతులు అప్పుల రూపంలోనూ, చిట్టీల రూపంలోనూ పెద్ద మొత్తాలను వసూలు చేశారు. 'మీ డబ్బు తిరిగి వస్తుంది, రెట్టింపు లాభం వస్తుంది.' అంటూ నమ్మబలికారు.దాదాపు 60 మంది బాధితుల నుంచి సుమారు రూ.1 కోటిన్నరకు పైగా వసూళ్లు చేసినట్టు పేర్కొంటున్నారు. కొంతకాలం వరకూ సజావుగా డబ్బులు ఇచ్చి విశ్వాసం పెంచినా, చివరికి రూ.కోటిన్నర జమ కాగానే..వాటిని తీసుకుని రాత్రికి రాత్రే ఊళ్లో నుంచి ఉడాయించినట్టు బాధితులు కన్నీటి మధ్య బయటకు పొక్కింది.

**ఒక కేసులో వచ్చి.. ఇంకో కేసులో ఇరుక్కున్న వైనం**

రెండేళ్ల నుంచి అజ్ఞాతంలో ఉన్న రమేష్ ఒక భూ-వివాదంలో ఖచ్చితంగా కోర్టుకు హాజరు కావాల్సి వచ్చింది. అనూహ్యంగా ఒక మిత్రుడు 'బాధితుడి'కి.. ఈ 'నిందితుడి' గురించి చెప్పడంతో ఉన్నఫలంగా కోరుట్ల కోర్టు వద్ద చాకచక్యంగా పట్టేసుకున్నారు. అయితే.. రమేష్ జరుగబోయే ప్రమాదాన్ని పసిగట్టి పరారయ్యేందుకు ప్రయత్నించారు. 'వినాయకుడి మండపం' వద్ద అన్నదానం జరుగుతుండడంతో ఆ జనాల్లోంచి 'రమేష్' తప్పించుకోలేకపోయాడు. అతని వెంటపడ్డ బాధిత మహిళ రమేష్‌పై 'శివంగి'లా దూకి పట్టేసుకుని.. దగ్గరలోనే ఉన్న ఠాణాకు లాక్కు పోయి పోలీసులకు అప్పగించింది.

**బాధితుల ఆవేదన, పోలీసులకు ఫిర్యాదు**

'మా వద్ద ఉన్నంతా ఇచ్చేశాం.. ఇప్పుడు మమ్మల్ని మోసం చేశారు'.. అంటూ బాధితులు కన్నీరు పెట్టుకున్నారు. తనకొడుకు 'దివ్యాంగుడు'.. అతని చేతికి ఆపరేషన్ చేయించుకునేందుకు 'చిట్టీ' వేశాను. నెలనెలా వచ్చే కొడుకు పింఛనుకు బీడీలు చేసి కట్టానని పేర్కొందో తల్లి. ఇలా కూలీ-నాలీ చేసుకుని చిట్టిలు కడితే.. అన్నీ జమయ్యాక ఓ శుభముహూర్తాన ఊళ్లో నుంచి ఉడాయించారని వారు వాపోయారు. ఎవరికి అప్పులు ఇస్తే, ఎవరికి చిట్టీలు పెట్టిస్తే డబ్బులు దొరకవు అన్న భయాందోళన గ్రామమంతటా నెలకొంది. లభ్యమైన సమాచారం మేరకు రమేష్‌ను పట్టుకొని బాధితులు కోరుట్ల పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. అయితే, అతను 'ఇప్పుడేం డబ్బులు లేవు' అని బుకాయించడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**తప్పించుకుంటున్న గాయత్రి**

ఈ వ్యవహారంలో గాయత్రి కూడా సమానంగా పాలుపంచుకుందనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా మహిళల వద్ద నుంచి డబ్బులు సులభంగా వసూలు చేసిందని బాధితులు చెబుతున్నారు. కానీ, ఆమె మాత్రం 'తనకు అనారోగ్యం ఉంది.. అందుబాటులో లేను' అంటూ తప్పించుకుంటోందని ఆరోపిస్తున్నారు.

**కఠిన చర్యలు కోరుతున్న ప్రజలు**

'మా డబ్బులు తిరిగి రాకపోతే మా జీవితాలు నాశనం అవుతాయి' అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోట్ల రూపాయలు దోచుకొని పరారైన ఈ దంపతులపై కఠిన చర్యలు తీసుకోవాలని, తమ కష్టార్జితం తిరిగి ఇవ్వాలని కోరుతూ పోలీసులు స్టేషన్ ముందు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**సత్తెనాసైన.. నా దగ్గరేం లేదు**

'ఔను.. అప్పులు తీసుకున్న.. చిట్టిలు కట్టించినం.. కానీ నేనిప్పుడు సత్తెనాసైన.. సర్వం లాసైన.. ఇప్పుడు నా దగ్గర ఏం లేదు..' అని రమేష్ అంటుండు.. అట్లెట్ల కుదురతది.. మేం బుక్కెడు బువ్వ తినకుండా.. కడుపు కట్టడి చేసుకుని.. పైసా పైసా జమచేసుకుని.. ఈ సావుపట్లోనికిచ్చినం.. ఇప్పుడు లాసైనాంటే ఇడిసిపెడుతమా.? అంటూ బాధితులు పోలీసులతో మొరపెట్టుకున్నారు. ఈ ఉదంతం పట్టణంలో కలకలం రేపింది.





నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
శుక్రవారం 5 సెప్టెంబర్ 2025 కరీంనగర్


# ఐపీఎల్ ఫ్యాన్స్‌కు బిగ్ షాక్

## టికెట్లపై భారీగా పెరిగిన జీఎస్టీ




కొత్త వస్తు సేవల పన్ను రేట్లు ఇప్పుడు క్రికెట్‌పై కూడా ప్రభావం చూపనున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద లీగ్ అయిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ టిక్కెట్లు ఖరీదైనవి కానున్నాయి. దీని కారణంగా, అభిమానులు మ్యాచ్ చూడటానికి స్టేడియానికి వెళ్లాలని అనుకుంటే, వారి జేబులపై మరింత భారం పడేలా ఉంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన సెప్టెంబర్ 3న న్యూఢిల్లీలో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో, ఐపీఎల్ టిక్కెట్లపై %+రూ% పెంచాలని నిర్ణయించారు. ఇందులో 12 శాతం పెరుగుదల ఉంది. దీని ప్రభావం ఐపీఎల్ 2026 సమయంలో చూడొచ్చు. జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో, ఐపీఎల్ టిక్కెట్లపై 40 శాతం జీఎస్టీ విధించాలని నిర్ణయించారు. గతంలో ఇది 28 శాతం ఉండేది. దీని కారణంగా, ఐపీఎల్ టిక్కెట్లు మరింత ఖరీదైనవి కావొచ్చు. ఇది టికెట్ అభిమానుల జేబులపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. మ్యాచ్ చూడటానికి స్టేడియానికి వెళితే, టికెట్ కొనడానికి ఎక్కువ చెల్లించాల్సి ఉంటుంది. గతంలో, రూ.1000 విలువైన ఐపీఎల్ టిక్కెట్లపై 28% జీఎస్టీ విధించారు. దీంతో టికెట్ మొత్తం రూ.1280 అయింది. ఇప్పుడు కొత్త రేటు ప్రకారం, ఈ టికెట్ ధర రూ.1400 అవుతుంది. అంటే, అభిమానులు రూ.120 ఎక్కువగా చెల్లించాల్సి ఉంటుంది. అదేవిధంగా, రూ.500 టికెట్‌పై, ఇప్పుడు రూ.640కి బదులుగా రూ.700 చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు, రూ.2000 టికెట్‌పై అభిమానులు రూ.2560కి బదులుగా రూ.2800 చెల్లించాల్సి ఉంటుంది. దీని ప్రభావం ఐపీఎల్ 2026 సమయంలో స్టేడియంలో కనిపిస్తుంది. ఐపీఎల్ టిక్కెట్ల ధర పెరిగితే, స్టేడియంలో అభిమానుల సంఖ్య తగ్గే అవకాశం ఉంది. ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో, పెద్ద సంఖ్యలో అభిమానులు మ్యాచ్‌ను ఆస్వాదించడానికి స్టేడియానికి వెళతారు. కానీ,



ఇప్పుడు వారి సంఖ్య తగ్గవచ్చు. ఇది ఐపీఎల్ ప్రజాదరణను ప్రభావితం చేయవచ్చు. మరోవైపు, గుర్తింపు పొందిన క్రీడా కార్యక్రమాలపై జీఎస్టీ విధించలేదు. గుర్తింపు పొందిన క్రీడా కార్యక్రమానికి టికెట్ ధర రూ. 500 అయితే, దానిపై జీఎస్టీ ఉండదు. అంతకంటే ఎక్కువ ధర ఉన్న టిక్కెట్లపై 18 శాతం జీఎస్టీ ఉంటుంది. దీంతో పాటు, బెట్టింగ్, జూదం, లాటరీ, గుర్రపు పందెం, ఆన్‌లైన్ మనీ గేమింగ్ వంటి కార్యకలాపాలపై 40 శాతం జీఎస్టీ విధించాలని కూడా జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయించింది.

## శిఖర్ ధావన్‌కు సమన్లు జారీ చేసిన ఈడీ



భారత జట్టు మాజీ ఓపెనర్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు ??జారీ చేసింది. బెట్టింగ్ యాప్ ప్రమోషన్‌కు సంబంధించిన కేసులో ఆయనను ప్రశ్నించడానికి పిలిచారు. నివేదికల ప్రకారం, ఈ దర్యాప్తు ధావన్ సోషల్ మీడియాలో ప్రమోట్ చేస్తున్న ఆన్‌లైన్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్ 1xబెట్ కి సంబంధించినది. ఇప్పుడు ఈ విషయంలో తన పాత్రను స్పష్టం చేయడానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ శిఖర్ ధావన్‌ను దర్యాప్తులో చేరమని కోరింది. ఇటీవల, టీమిండియా మాజీ క్రికెటర్లు సురేష్ రైనా, హర్భజన్ సింగ్‌లను కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రశ్నించిన సంగతి తెలిసిందే. త సంవత్సరం నుంచి అనేక మంది బాలీవుడ్, సౌత్ సినీ నటులు, క్రికెటర్లు అక్రమ బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించినందుకు దర్యాప్తులో ఉన్నారు. ఈ జాబితాలో విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, ప్రకాష్ రాజ్, హర్భజన్ సింగ్, ఊర్వశి రౌతేలా, సురేష్ రైనా ఉన్నారు. ఇప్పుడు శిఖర్ ధావన్ పేరు కూడా దీనికి జోడించారు. ఇటీవల భారత మాజీ క్రికెటర్లు సురేష్ రైనా, హర్భజన్ సింగ్ ముందు తమ వాంగ్మూలాలను నమోదు చేశారు. ఇప్పుడు ఈ కేసులో శిఖర్ ధావన్‌కు కూడా సమన్లు ??జారీ చేసింది. ఈ సమయంలో, ఆగస్టులో అరెస్టయిన కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే కేసీ వీరేంద్ర నిర్వహిస్తున్న ఆన్‌లైన్ బెట్టింగ్ సైట్‌లు చాలా తక్కువ సమయంలోనే రూ.2,000 కోట్లకు పైగా సంపాదించాయని ఆరోపించింది. అక్రమ ఆన్‌లైన్ బెట్టింగ్ ద్వారా ప్రజలను మోసం చేసిన కేసులో ప్రధాన నిందితుడైన వీరేంద్ర, దుబాయ్‌లోని అతని సహచరులు వివిధ గేట్‌వేలు, ఫిన్‌టెక్ సర్వీస్ ప్రొవైడర్లను ఉపయోగించి అనేక గేమింగ్ వెబ్‌సైట్‌లను నడుపుతున్నారని, నిధులను సేకరించడానికి, వారి చట్టవిరుద్ధ కార్యకలాపాలను నిజమైన ఇ-కామర్స్ వ్యాపారాలుగా దాచిపెట్టారని కూడా అది పేర్కొంది. ఆగస్టులో సిక్కింకు చెందిన చిత్రదుర్గ ఎమ్మెల్యే కె.సి. వీరేంద్రను ఈడీ అరెస్టు చేసింది. అక్కడ ఆయన క్యాసినో అద్దెకు తీసుకోవడానికి వెళ్లారు. ప్రస్తుతం ఈడీ కస్టడీలో ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొత్త చట్టం ద్వారా రియల్ మనీ ఆన్‌లైన్ గేమింగ్‌ను నిషేధించింది. అక్రమ బెట్టింగ్ కేసులో ఈడీ నిరంతరం చర్యలు తీసుకుంటోంది.

## సెమీస్‌కు జానిక్ సిన్నర్, ఒసాక



ప్రతిష్ఠాత్మక టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ యూఎస్ ఓపెన్ 2025లో సంచలన ఫలితాలు నమోదయ్యాయి. మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో రెండో సీడ్, పోలాండ్ స్టార్ ఇగా స్వైటెక్, 11వ సీడ్, చెక్ రిపబ్లిక్ ప్లేయర్ కరోలినా మచోవాకు చుక్కెదురైంది. ఈ టాప్ సీడ్ ఆటగాళ్లను ఓడించిన అమెరికా స్టార్ అమాండా అనిసిమోవా, జపాన్ దిగ్గజం నవోమి ఒసాకా సెమీఫైనల్‌కు దూసుకెళ్లారు. గురువారం తెల్లవారుజామున జరిగిన క్వార్టర్ ఫైనల్లో అమెరికా స్టార్, 8వ సీడ్ అమాండా అనిసిమోవా 6-4, 6-3 తేడా ఇగా స్వైటెక్‌ను ఓడించింది. గంటా 36 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో అమెరికా ప్లేయర్ అమాండా పూర్తి ఆధిపత్యం చెలాయించింది. తొలి సెట్‌లో ఇద్దరూ హోరాహోరీగా తలపడ్డారు. 4-4తో సమంగా ఉన్న సమయంలో అనిసిమోవా తన దూకుడు ఆటతో స్వైటెక్ సర్వీసును బ్రేక్ చేసి వరుస పాయింట్స్‌తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అదే జోరులో 6-4తో తొలి సెట్‌ను గెలుచుకుంది. రెండో సెట్ ఆరంభంలోనూ స్వైటెక్ 2-0తో ఆధిక్యంలో నిలిచింది. కానీ, అనిసిమోవా బలంగా పుంజుకుని వరుసగా బ్రేక్ పాయింట్స్ సాధించి 5-3తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఈ పరిస్థితుల్లో స్వైటెక్ సర్వీసులో ఆమె చేసిన డబుల్ ఫాల్ట్‌తో అనిసిమోవాకు మ్యాచ్ పాయింట్ లభించింది. ఈ మ్యాచ్‌లో అమాండా అనిసిమోవా ఒక ఏస్‌తో పాటు 23 విన్నర్స్ కొట్టింది. 12 అనవసర తప్పిదాలు చేసిన అమెరికా స్టార్.. 2 డబుల్ ఫాల్ట్స్‌తో పాటు 4 బ్రేక్ పాయింట్స్ సాధించింది. మరోవైపు 2 ఏస్‌లు, 13 విన్నర్స్ కొట్టిన ఇగా స్వైటెక్.. 18 అనవసర తప్పిదాలతో పాటు 3 డబుల్ ఫాల్ట్స్‌తో మూల్యం చెల్లించుకుంది. 5 బ్రేక్ పాయింట్ అవకాశాలు రాగా రెండింటిని మాత్రమే గెలుచుకుంది. ఇది కూడా ఆమె ఓటమిని శాసించింది.మరో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో నవోమి ఒసాకా (జపాన్), 6-4, 7-6 (3) తేడాతో కరోలినా ముచోవా (చెక్ రిపబ్లిక్)ను ఓడించి సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. 2 గంటల 4 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో జపాన్ స్టార్ అసాధారణ ప్రదర్శన కనబర్చింది. తనదైన దూకుడు, పవర్‌ఫుల్ గేమ్‌తో ఒసాకా తొలి సెట్‌ను సునాయసంగా గెలుచుకుంది. ముచోవా ప్రతిఘటించినప్పటికీ ఒసాకా తన సర్వీస్ గేమ్‌లో పటిష్టంగా ఉండి తొలి సెట్‌ను కైవసం చేసుకుంది. రెండో సెట్‌లో ఇద్దరు ప్లేయర్స్ హోరాహోరీగా తలపడ్డారు. దాంతో ఫలితం ఉత్కంఠగా మారింది. తమ సర్వీసులను నిలుపుకునేందుకు ఇద్దరు తీవ్రంగా పోరాడారు. స్కోర్ 6-6తో సమం కాగా.. టై-బ్రేక్‌కు దారి తీసింది. టై బ్రేక్‌లో ఒసాకి తన అనుభవాన్ని ఉపయోగించి 7-3తో గెలుచుకుంది. ఈ మ్యాచ్‌లో 8 ఏస్‌లు, 28 విన్నర్స్ కొట్టిన ఒసాకా 4 డబుల్ ఫాల్ట్స్‌తో పాటు 22 అనవసర తప్పిదాలు చేసింది. 10 బ్రేక్ పాయింట్ అవకాశాల్లో 3 గెలుచుకుంది. మరోవైపు ముచోవా 4 ఏస్‌లు, 24 విన్నర్లు కొట్టింది. 28 అనవసరం తప్పిదాలతో పాటు 5 డబుల్ ఫాల్ట్స్ చేసింది. 8 బ్రేక్ పాయింట్ అవకాశాల్లో 2 గెలుచుకుంది. ఒసాకా 71 పాయింట్స్‌తో పాటు 13 గేమ్స్ గెలవగా.. ముచోవా 64 పాయింట్స్‌తో పాటు 10 గేమ్స్ గెలిచింది. శుక్రవారం జరిగే సెమీఫైనల్లో అమెరికా స్టార్ అమాండా అనిసిమోవాతో ఒసాకా తలపడనుంది. పురుషుల సింగిల్స్‌లో టాప్ సీడ్, ఇటాలియన్ స్టార్ జానిక్ సిన్నర్ 6-1, 6-4, 6-2 తేడాతో ఇటలీకే చెందిన 10వ సీడ్ లోరెంజో ముసెట్టిని ఓడించాడు. తొలి సెట్‌ను జానిక్ సిన్నర్ పూర్తి ఆధిపత్యం చెలాయించి సునాయస విజయాన్నందుకున్నాడు. రెండో సెట్‌లో లోరెంజో ప్రతిఘటించినా.. జానిక్ సిన్నర్ తన అనుభవంతో మ్యాచ్‌ను సొంతం చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో జానిక్ సిన్నర్ 10 ఏస్‌లు కొట్టాడు. 5 బ్రేక్ పాయింట్స్ సాధించిన అతను 28 పాయింట్స్ గెలుచుకున్నాడు. మరోవైపు 2 ఏస్‌లు మాత్రమే కొట్టిన లోరెంజో ఒక్క బ్రేక్ పాయింట్ కూడా గెలవలేదు. శనివారం జరిగే సెమీఫైనల్లో జానిక్ సిన్నర్.. కెనడా ప్లేయర్ ఫెలిక్స్ అగర్‌తో తలపడుతాడు.

## సౌత్ జోన్ ఛాంపియన్స్ తమిళనాడు



**హైదరాబాద్, సెప్టెంబర్ 4:** హార్ట్‌ఫుల్‌నెస్ గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ వేదికగా జరుగుతున్న యోనెక్స్ సన్‌రైజ్ 79వ సౌత్‌జోన్ ఇంటర్ స్టేట్ బ్యాడ్మింటన్ టీమ్ ఛాంపియన్‌షిప్స్ - 2025లో తెలుగు రాష్ట్రాలు మెరిశాయి. అందులో భాగంగా తమిళనాడు ఆటగాళ్లు సీనియర్స్ పురుషుల విభాగంలో విజేతలుగా నిలిచారు. జూనియర్స్ బాలికలు రన్నరప్, బాలురు మూడో స్థానం సాధించారు. సీనియర్స్ మహిళల విభాగంలో మూడో స్థానం దక్కించుకున్నారు. కేరళ ఆటగాళ్లు జూనియర్స్ బాలురు, బాలికల విభాగాల్లో మూడో స్థానాలు సంపాదించారు. టీమ్ ఈవెంట్లతో ముగిసిన ఈ పోటీలు, సెప్టెంబర్ 3 నుంచి 5 వరకు జరిగే ఇండివిడ్యువల్ ఛాంపియన్‌షిప్స్ మరింత రసవత్తరంగా కొనసాగనున్నాయి. గెలిచిన క్రీడాకారులకు నేషనల్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ వారికి బహుమతులను అందజేశారు.

## అమిత్ మిశ్రా అన్ని ఫార్మాట్లకు రిటైర్



లెగ్ స్పిన్నర్ అమిత్ మిశ్రా గురువారం అన్ని రకాల క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. అతను 2017లో ఇంగ్లాండ్‌తో తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. 42 ఏళ్ల మిశ్రా 2003లో బంగ్లాదేశ్‌లో జరిగిన వన్డే ముక్కోణపు సిరీస్ సందర్భంగా అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు.మిశ్రా భారత జట్టు తరపున 22 టెస్టులు, 36 వన్డేలు, 10 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్‌లో మూడు హ్యాట్రిక్‌లు తీసిన ఏకైక బౌలర్‌గా నిలిచాడు.ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్‌లో తన రిటైర్మెంట్ ప్రకటనను పోస్ట్ చేశాడు. సోషల్ మీడియా పోస్ట్‌లో "క్రికెట్‌లో నా ఈ 25 సంవత్సరాలు చిరస్మరణీయమైనవి. ఈ సమయంలో నాకు అండగా నిలిచిన బీసీసీఐ, హర్యానా క్రికెట్ అసోసియేషన్, సహాయక సిబ్బంది, నా సహచరులు, నా కుటుంబ సభ్యులకు నేను చాలా కృతజ్ఞుడను" అంటూ చెప్పుకొచ్చాడు. "నేను ఎప్పుడు, ఎక్కడ ఆడినా ఈ ప్రయాణాన్ని చిరస్మరణీయంగా మార్చిన అభిమానుల ప్రేమ, మద్దతుకు నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. క్రికెట్ నాకు లెక్కలేనన్ని జ్ఞాపకాలను, అమూల్యమైన పాఠాలను ఇచ్చింది. మైదానంలో గడిపిన ప్రతి క్షణం నా జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకంగా మారింది" అని ఆయన అన్నారు. ఐపీఎల్‌లో అత్యధిక వికెట్లు తీసిన ఏడో బౌలర్‌గా ఉన్న మిశ్రా, చివరిసారిగా 2024లో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తరపున ఆడాడు. 162 మ్యాచ్‌ల్లో 174 వికెట్లతో ఏడో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. లీగ్ చరిత్రలో మూడు హ్యాట్రిక్‌లు తీసిన ఏకైక బౌలర్ మిశ్రా. ఐపీఎల్‌లో వివిధ జట్లకు ఆడుతూ అతను మూడు హ్యాట్రిక్‌లు సాధించాడు. 2008లో ఢిల్లీ డేర్‌డెవిల్స్, 2011లో కింగ్స్ ఎలెవన్ పంజాబ్ మరియు 2013లో సన్‌రైజర్స్ హైదరాబాద్. 'నా 25 ఏళ్ల క్రికెట్ జీవితం చిరస్మరణీయం. ఈ ప్రయాణంలో నాకు అండగా నిలిచిన బీసీసీఐ, హర్యానా క్రికెట్ అసోసియేష అధికారులు, సహాయక సిబ్బంది, నా సహచర ఆటగాళ్లు, కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు. నేను ఎక్కడ, ఎప్పుడు ఆడినా మద్దతు ఇచ్చి, ప్రేమ చూపిన అభిమానులకు కృతజ్ఞతలు చెప్పాలనుకుంటున్నాను. వారి వల్లే నా క్రికెట్ ప్రయాణం మరింత చిరస్మరణీయమైంది. క్రికెట్ నాకు లెక్కలేనన్ని మధుర జ్ఞాపకాలను, అమూల్యమైన పాఠాలను ఇచ్చింది. మైదానంలో నేను గడిపిన ప్రతి క్షణం జీవితాంతం గుర్తుంచుకునే మధుర జ్ఞాపకమే.'అని ఓ వార్త సంస్థతో అమిత్ మిశ్రా అన్నారు. అమిత్ మిశ్రా.. 2003లో బంగ్లాదేశ్‌తో జరిగిన వన్డే ట్రై సిరీస్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. 2008లో ఆస్ట్రేలియాతో మొహాలీ వేదికగా జరిగిన మ్యాచ్‌తో టెస్ట్ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన అమిత్ మిశ్రా.. 2010లో జింబాబ్వేతో తొలి టీ20 మ్యాచ్ ఆడాడు. 2013లో జింబాబ్వేతో జరిగిన ఐదు వన్డేల సిరీస్‌లో 18 వికెట్లు పడగొట్టి జవగళ్ శ్రీనాథ్ పేరిట ఉన్న వరల్డ్ రికార్డ్‌ను అమిత్ మిశ్రా సమం చేశాడు. బంగ్లాదేశ్ వేదికగా జరిగిన 2014 టీ20 ప్రపంచకప్ ఆడిన మిశ్రా 10 వికెట్లు తీసాడు. ఈ టోర్నీలో భారత్ రన్నరప్‌గా నిలిచింది.2017లో చివరిసారిగా అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన మిశ్రా.. ఐపీఎల్‌తో దేశవాళీ క్రికెట్‌లో కొనసాగాడు. ఐపీఎల్‌లో చివరి మ్యాచ్‌ను 2024లో లక్నో సూపర్ జెయింట్స్ తరఫున రాజస్థాన్ రాయల్స్‌తో ఆడాడు. ఈ ఏడాది టోర్నీకి దూరంగా ఉన్నాడు. ఐపీఎల్‌లో 162 మ్యాచ్‌లు ఆడిన మిశ్రా 23.82 సగటు, 7.37 ఎకానమీతో 174 వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్ చరిత్రలోనే ఏడో హయ్యెస్ట్ వికెట్ టేకర్‌గా కొనసాగుతున్నాడు. ఐపీఎల్ చరిత్రలోనే మూడు హ్యాట్రిక్స్ తీసిన ఏకైక బౌలర్ అమిత్ మిశ్రానే కావడం విశేషం.2008లో ఢిల్లీ డేర్ డేవిల్స్ తరఫున తొలి హ్యాట్రిక్ సాధించిన అమిత్ మిశ్రా, కింగ్స్ ఎలెవన్ పంజాబ్ తరఫున 2011లో, సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున 2013లో హ్యాట్రిక్ వికెట్ తీసాడు. కోచ్‌గా, కామెంటేటర్‌గా రెండో ఇన్నింగ్స్ ప్రారంభించాలని అమిత్ మిశ్రా భావిస్తున్నాడు. సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానెల్‌తో ప్రేక్షకులతో టచ్‌లో ఉండాలని నిర్ణయించుకున్నాడు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..






# పవర్‌ఫుల్ రోల్‌లో అనుష్క ఘాటి

## గ్లింప్స్‌ను పంచుకున్న ప్రభాస్

అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో దర్శకుడు క్రిష్ తెరకెక్కించిన సినిమా 'ఘాటి' ఈ యాక్షన్ క్రైమ్ డ్రామా ఈనెల 5న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈనేపథ్యంలో తాజాగా రిలీజ్ గ్లింప్స్ విడుదలైంది. అగ్రకథానాయకుడు ప్రభాస్ దీన్ని పంచుకున్నారు. 'వాళ్లు ఊరుకోరు, వీళ్లు ఊరుకోరు, అంటే నేను ఊరుకోను..' అంటూ సీరియస్ డైలాగుతో పవర్‌ఫుల్ పాత్రలో అనుష్క కనిపించారు. అనుష్క లీడ్ రోల్‌లో క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఒడిశా నేపథ్యంలో యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన 'ఘాటి' సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. చాలా గ్యాప్ తర్వాత అనుష్క నటిస్తున్న సినిమా కావడంతో.. మొదటి నుంచి 'ఘాటి'పై మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే రిలీజ్ అయిన సాంగ్స్, టీ-జర్, -ట్రైలర్.. అనుష్క చేయబోయే విధ్వంసానికి శాంపిల్‌గా ఉండగా.. లే-టె-స్ట్‌గా ప్రభాస్ చేతుల మీదుగా విడుదల అయిన రిలీజ్ -ట్రైలర్ అంచనాలను నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లేలా ఉంది. ఈ రిలీజ్ -ట్రైలర్‌ను సోషల్ మీడియా ఖాతా ద్వారా రిలీజ్ చేశాడు డార్లింగ్. ఇక ఈ రిలీజ్ ట్రైలర్ మాత్రం అదిరిపోయిందనే చెప్పాలి. అనుష్క చేయబోయే ఊచకోతకు గూస్‌బంప్స్ గ్యారెంటీ అనేలా ఉంది. స్వీటీ- చేసిన యాక్షన్ సినిమాకే హైలెట్‌గా నిలిచేలా ఉంది. సూపర్బ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో సాగిన రిలీజ్ -ట్రైలర్‌లో అనుష్క పర్ఫామెన్స్ మామూలుగా లేదు. శీలావతిగా ఆమె చేసిన పోరాట సన్నివేశాలు -ట్రైలర్‌లో హైలెట్‌గా నిలిచాయి. ఈసారి దర్శకుడు క్రిష్ ఊహించని యాక్షన్ ఎలిమెంట్స్‌తో అనుష్కతో ఊచకోత చేయించినట్టు-గా ఉంది. అనుష్క ఈ సినిమా ప్రమోషన్స్ కోసం ముందే రానని చెప్పినప్పటికీ.. సోషల్ మీడియా వేదికగా ప్రమోట్ చేస్తున్నారు. ఇప్పటికే రానాతో ఫోన్ కాల్‌లో మాట్లాడిన స్వీటికి ఇప్పుడు ప్రభాస్ రిలీజ్ -ట్రైలర్ లాంచ్ చేయడం సినిమాకు మంచి బజ్ జనరేట్ అయ్యేలా చేసింది. దీంతో.. ఘాటి రాక కోసం ఎదురు చూస్తున్నారు అభిమానులు. సెప్టెంబర్ 5న ఈ చిత్రం థియేటర్లోకి రానుండగా.. ఇంకొన్ని గంటల్లో తెరపై శీలావతి ఊచకోతను చూడబోతున్నాం. ఈ సినిమాలో అనుష్క పాత్ర అరుంధతికి మించి ఉంటు-ందనే టాక్ అయితే గట్టిగా వినిపిస్తోంది. గతంలో క్రిష్ దర్శకత్వంలో వేదం అనే సినిమాలో నటించారు అనుష్క. ఆ సినిమాలో సరోజ పాత్ర లాగే, ఇప్పుడు 'ఘాటి'లో షీలావతి పాత్ర ప్రత్యేకంగా ఎప్పటికి ప్రేక్షకులకు గుర్తుండిపోయేలా ఉంటు-ందనే అంచనాలున్నాయి.

## ఆంధ్రాకింగ్ తాలూకా...రామ్

టాలీవుడ్ యాక్టర్ రామ్ పోతినేని హీరోగా నటిస్తోన్నతాజా ప్రాజెక్ట్ 'ఆంధ్ర కింగ్ తాలూకా'. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తున్న ఈ మూవీకి 'మిస్‌శెట్టి మిస్టర్ పొలిశెట్టి' ఫేం మహేష్‌బాబు దర్శకత్వం వహిస్తున్నాడు. భాగ్యశ్రీ బోర్సే హీరోయి-న్‌గా నటిస్తోంది. కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర ఈ మూవీలో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన -టైటిల్ గ్లింప్స్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 28న విడుదల చేస్తున్నట్టు-ఇప్పటికే ప్రకటించారు. కాగా ఈ మూవీ నుంచి సెకండ్ సింగిల్ పప్పీ షేమ్ లాంచ్ అప్‌డేట్ అందించారు. ఈ పాటను సెప్టెంబర్ 8న లాంచ్ చేయబోతున్నారు.





# పరమ్ సుందరిలో జాన్వీ కపూర్

## విమర్శలపై క్లారిటీ ఇచ్చిన పవిత్రామీనన్

జాన్వీ కపూర్ నటించిన లేటెస్ట్ రొమాంటిక్ కామెడీ మూవీ 'పరమ్ సుందరి'. ఈ సినిమాలో జాన్విని తీసుకోవడంపై పలు విమర్శలు ఎదురైన సంగతి తెలిసిందే. ఉత్తరాదికి చెందిన ఆమెను మలయాళ యువతిగా చూపించడంపై పలువురు అసంతృప్తి వ్యక్తంచేశారు. కేరళ బ్యాక్‌డ్రాప్ చిత్రంలో నటించేందుకు మలయాళ హీరోయిన్స్ లేరా? అంటూ గాయని పవిత్రా మేనన్ ఓ వీడియో విడుదల చేయగా అది చర్చనీయాంశమైంది. తాజాగా ఆమె దీనిపై స్పష్టతనిచ్చారు. నేను నటిని కాదు.. గాయనిని.. జాన్వీకి వ్యతిరేకంగా ఒక మలయాళ నటి విమర్శలు చేసింది అనే వార్తల్లో నిజం లేదు. నేను చెప్పింది పూర్తిగా భిన్నమైన అంశం. ఇది వృత్తిపరమైన అసూయ కాదు. నిజాయితీగా చెప్పాలంటే నేను వేరొకరి నోటి దగ్గర తిండిని లాగేసుకొనే ప్రయత్నం చేయలేదు. నేను భాష గురించి మాత్రమే మాట్లాడాను. మరొక ప్రాంతానికి చెందిన వారు మలయాళం సరిగ్గా మాట్లాడలేరని చెప్పానంతే. జాన్వీ ఆ పాత్రకు న్యాయం చేసింది. నేను ఆమెను రెండుసార్లు కలిశాను. ఆమె వ్యక్తిగతంగానూ తెలుసు. సినీ ఇండస్ట్రీలో ఏ ప్రాంతం నుంచైనా నటీనటులను ఎంపిక చేసుకోవచ్చు. కాకపోతే ఇతర ప్రాంతాల నుంచి తీసుకున్నప్పుడు వారికి మన భాషను నేర్పించడానికి కోచ్‌ను నియమించుకోవాలి. అలా నియమించడం వల్ల నష్టం లేదు కదా..' అని చెప్పారు. ఇక ఈ వివాదంపై జాన్వీకపూర్ గతంలోనే స్పందించిన విషయం తెలిసిందే. 'నేను మలయాళ అమ్మాయిని కాదు. మా అమ్మ (శ్రీదేవి) కూడా మలయాళీ కాదు. కానీ, కేరళ సంస్కృతిపై నేనెప్పుడూ ఆసక్తి చూపిస్తా. ముఖ్యంగా మలయాళ సినిమాలకు నేను అభిమానిని. 'పరమ్ సుందరి'లో నేను మలయాళ అమ్మాయిగానే కాదు తమిళ అమ్మాయిగానూ కనిపిస్తా' అని తెలిపారు. కేరళ యువతి, దిల్లీ యువకుడి ప్రేమకథే ఈ 'పరమ్ సుందరి'. సిద్ధార్థ్ మల్హోత్రా హీరో. ఈ సినిమా ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకువచ్చింది.



# అమెజాన్ ప్రైమ్‌లో 11 నుంచి కూలీ

రజనీకాంత్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన చిత్రం 'కూలీ'. ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద పర్వాలేదనిపించింది. ముఖ్యంగా రజనీ, నాగార్జున, సౌబిన్ షాహిర్‌ల నటన, లోకేశ్ టేకింగ్ మెప్పించింది. ఈ క్రమంలో 'కూలీ' మూవీ ఓటీటీ- ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ- వేదిక అమెజాన్‌ప్రైమ్ వీడియోలో సెప్టెంబరు 11వ తేదీ నుంచి 'కూలీ' చిత్రం ఓటీ-టీ-లో స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ అమెజాన్ సరికొత్త పోస్టర్‌ను పంచుకుంది. కథేంటంటే.. కింగ్‌పిన్ లాజిస్టిక్స్ అధినేత సైమన్ (నాగార్జు) శక్తిమంతమైన డాన్. ప్రభుత్వం నుంచి వైజాగ్ పోర్టును 99ఏళ్లకు లీజుకు తీసుకుని అనేక అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతుంటాడు. అక్కడ ప్రతి దాన్ని నియంత్రించే వ్యక్తి దయాల్ (సౌబిన్ షాహిర్). సైమన్‌కు అతను నమ్మిన బంటు-. పోర్టులో జరిగే వ్యవహారాన్ని ఎవరు బయట పెట్టాలని చూసినా.. వాళ్లని వెతికి పట్టు-కుని అక్కడిక్కడే ప్రాణం తీసేస్తుంటాడు. అలా అంతం చేసిన వారి శవాల్ని సాక్ష్యాధారాల్లేకుండా మాయం చేయడం సైమన్ ముఠాకు ఓ సవాల్‌గా మారుతుంది. సరిగ్గా అప్పుడే రాజశేఖర్ (సత్యరాజ్) కనిపెట్టిన మొబైల్ క్రిమేటర్ కుర్చీ గురించి తెలుస్తుంది. దాని ప్రత్యేకత గురించి తెలుసుకున్న సైమన్.. తన నేరాల్ని కప్పిపుచ్చేందుకు రాజశేఖర్‌ను తనతో కలిసి పని చేయమని కోరతాడు. లేదంటే అతని ముగ్గురు కూతుర్లను చంపేస్తానని బెదిరిస్తాడు. దీంతో తప్పక ఆ పని చేసేందుకు కూతురు ప్రీతి (శ్రుతిహాసన్)తో కలిసి రంగంలోకి దిగుతాడు. కానీ, అంతలోనే అనూహ్యంగా రాజశేఖర్ హత్యకు గురవుతాడు. దీంతో ఆ హత్యకు కారణమైన వాళ్లను వెదికి పట్టుకోవడంలో కథ ఆసక్తికగా మారుతుంది.





# అల్లరి నరేశ్ ..ఆల్కహాల్ టీజర్ విడుదల

అల్లరి నరేశ్ నటిస్తున్న తాజా సినిమా ఆల్కహాల్ . రుహానీ శర్మ కథానాయిక. మెహర్ తేజ్ దర్శకత్వంలో ఇది రూపొందుతోంది. వచ్చే ఏడాది జనవరి 1న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. సత్య, నిహారిక ఎన్ఎమ్ కీలకపాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమా ప్రేక్షకులను కట్టిపడేసే, ఒక గొప్ప సినిమాటిక్ అనుభవాన్ని ఇస్తుందనే నమ్మకాన్ని టీజర్ కలిగించింది. 'ఆల్కహాల్' చిత్రం ఒక ఉత్కంఠభరితమైన థ్రిల్లర్ డ్రామా అని తెలిపేలా టీ-జర్ ను అద్భుతంగా రూపొందించారు. మద్యం కథానాయకుడి జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో, తాగడానికి ముందు మరియు తాగిన తరువాత అతని ప్రవర్తన, మరియు దాని చుట్టూ జరిగే సంఘటనల సమాహారాన్ని ఈ టీ-జర్ సూచిస్తుంది. హాస్యం మాత్రమే కాకుండా, నవరసాలను అద్భుతంగా పలికించగల నటు-డిగా పేరుగాంచిన అల్లరి నరేష్, 'ఆల్కహాల్' రూపంలో మరో వైవిధ్యమైన చిత్రాన్ని అందించబోతున్నారు. ఇందులో సత్య సరికొత్త అవతారంలో కనిపిస్తున్నారు. ఈ సినిమాతో నరేష్, పూర్తిగా కొత్త మార్గంలో అడుగుపెడుతున్నట్లు- కనిపిస్తోంది. ఇది ప్రేక్షకులలో కాస్త క్యూరియాసిటీ-ని పెంచుతుందనే చెప్పాలి. సుహాస్ నటించిన 'ఫ్యామిలీ డ్రామా'తో విమర్శకుల ప్రశంసలతో పాటు-, ప్రేక్షకుల మెప్పు పొందిన దర్శకుడు మెహర్ తేజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈసారి ఆయన, బలమైన సాంకేతిక విలువలతో కూడిన అద్భుతమైన కథాంశంతో తిరిగి వస్తున్నారు. ఈ సినిమాని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్-టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై తెలుగు చిత్ర పరిశ్రమలో అత్యంత ప్రసిద్ధి చెందిన నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి గిబ్రాన్ సంగీతం అందిస్తుండగా, చేతన్ భరద్వాజ్ నేపథ్య సంగీతం అందిస్తున్నారు. నూతన సంవత్సర కానుకగా జనవరి 1, 2026న 'ఆల్కహాల్' విడుదల కానుంది.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

# అంగన్‌వాడీ సమస్యల పరిష్కారానికై వినతి

- సచివాలయంలో మంత్రి సీతక్కను కలిసిన ప్రతినిధి బృందం



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర అంగన్‌వాడీ టీచర్స్ %ు% హెల్పర్స్ అసోషియేషన్ (ఎఐటియుసి) ప్రతినిధి బృందం రాష్ట్ర మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్కను తెలంగాణ సచివాలయంలో కలిసి అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాన్ని అందజేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు సాయీశ్వరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందూరి కరుణకుమారి, రాష్ట్ర డిప్యూటి జనరల్ సెక్రటరి సీతామహాలక్ష్మి పాల్గొన్నారు. ప్రతినిధి బృందం వినతిని స్వీకరించిన మంత్రి సీతక్క సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**పోషణ ట్రాకర్ యాప్‌తో ఇబ్బందులు**

ప్రతినిధి బృందం సమర్పించిన వినతిలో, 'పోషణ్ ట్రాకర్ యాప్'లో భాగంగా అమలు చేస్తున్న ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్) వల్ల లబ్ధిదారులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, చిన్నారులకు అందించాల్సిన 'టేక్ హోమ్ రేషన్' (టిహెచ్ఆర్) పోషకాహారం చేరకపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ సిబ్బందికి అవసరమైన మె-ుబైల్ పరికరాలు లేకపోవడం, నెట్‌వర్క్ సమస్యలు, ఓటిపి ఆధారిత ధృవీకరణలో ఇబ్బందులు వంటి అంశాలు లబ్ధిదారులను హక్కుల నుండి దూరం చేస్తున్నాయని చెప్పారు. సుప్రీంకోర్టు కూడా ఆధార్ ధృవీకరణ లేకపోయినా సేవలు ఆపకూడదని స్పష్టం చేసినా, ప్రస్తుత విధానం ఆహార భద్రత హక్కులను అడ్డుకుంటోందని విన్నవించారు. అందువల్ల ఎఫ్ఆర్ఎస్ తప్పనిసరి అమలు రద్దు చేసి, ఆధార్ లేకుండా అర్హులకు పోషణ అందించేలా చూడాలని కోరారు.

**పిఎంశ్రీ స్కూల్స్-అంగన్‌వాడీ భవిష్యత్‌పై ఆందోళన**

ప్రతినిధి బృందం మరింతగా పిఎంశ్రీ స్కూల్స్ ఆదేశాలపై ఆందోళన వ్యక్తం చేసింది. విద్యాశాఖ ఆదేశాల ప్రకారం నాలుగో ఏట నుండే పిల్లలను ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించాలనే ఒత్తిడి కారణంగా అంగన్‌వాడీ కేంద్రాల భవిష్యత్తు ఏమవుతుందో అనిశ్చితి నెలకొంటుందని పేర్కొన్నారు. ఈ అంశంపై పై నుండి క్రింది స్థాయి అధికారుల వరకు స్పష్టత ఇవ్వాలని కోరారు. అలాగే ఎన్‌హెచ్‌టిఎస్, పోషణ ట్రాకర్ యాప్‌లను సరళతరం చేయాలని సూచించారు.

**రిటైర్మెంట్ బెనిఫిట్లు, వేతనాలు, ఖాళీల భర్తీపై డిమాండ్లు**

అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలపై కూడా వినతి సమర్పించారు. రిటైర్ అయిన వారికి జీతం లేకపోవడం, బెనిఫిట్లు, ఆసరా పెన్షన్ అందకపోవడం వల్ల పరిస్థితి దారుణంగా మారిందని తెలిపారు. జి.ఓ. ప్రకారం టీచర్‌కు రూ.2 లక్షలు, ఆయాకు రూ.1 లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్ చెల్లించాల్సి ఉన్నా పూర్తిగా చెల్లించలేదని, పెండింగ్ మొత్తాలను విడుదల చేయాలని విన్నవించారు. పదోన్నతి పొందిన మినీ అంగన్‌వాడీ టీచర్లకు బకాయి జీతాలు చెల్లించాలని, సమ్మెకాలపు 24 రోజుల జీతం బకాయిలను ఇవ్వాలని కోరారు.

**ఎన్నికల హామీలపై దృష్టి పెట్టండి**

అలాగే, ఎన్నికల హామీ ప్రకారం టీచర్లకు, ఆయాలకు రూ.18 వేల వేతనం అమలు చేయాలని, ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని, పిఎఫ్, ఇయస్ఐ, గ్రాట్యూటీతో పాటు ప్రమాద బీమా రూ.10 లక్షలు అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఐఆర్ 5%, పిఆర్‌సి 30% ఇవ్వాలని, సెంటర్ అద్దెలు, కూరగాయల బిల్లులు అడ్వాన్స్‌గా చెల్లించాలని కోరారు. లబ్ధిదారులకు మెనూ చార్జీలు పెంచి నాణ్యమైన సరుకులు సకాలంలో అందించాలి, అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి, బిఎల్ఓ డ్యూటీలు, అదనపు పనులు రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో సెంటర్ అద్దెలు పెంచాలని కూడా ప్రతినిధి బృందం డిమాండ్ చేసింది.

# టీఎంఎఫ్ సూర్యాపేట వారి ఆధ్వర్యంలో చేయూత



**నేటిసాక్షి రిపోర్టర్ చిలుకూరు మండలం :** సూర్యాపేట జిల్లా తాళ్ల మల్కాపురం యుపిఎస్ లో మాథ్స్ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న భూక్య గోవింద నాయక్ ఇటీవల గుండెపోటుతో హఠాన్మరణం చెందారు.. ఈ సందర్భంగా నిన్న హుజూర్నగర్ కాండిన్య ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆయన దశదినకర్మలో తెలంగాణ గణిత ఫోరం సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో మాథ్స్ స్కూల్ అసిస్టెంట్స్ నుండి చందాల రూపంలో వసూలు చేసిన 85000/చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.. మారుమూల గిరిజన తండాల్లో జన్మించిన తను అంచలంచలుగా పైకెదిగి విద్యా రంగానికి విశిష్టమైన సేవలు చేశారని,TMF కు వారు లేని లోటు వెలకట్టలేనిదని కొనియాడారు.ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండా వెంకటేశ్వర్లు గారు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మందాడి అశోక్ గారు ప్రధాన కార్యదర్శి రాముల కోటేశ్వరరావు గారు మంచాల శ్యాం కుమార్ గారు మరియు జిల్లా ఉపాధ్యక్షులు మండల ఉపేందర్ గారు తదితరులు పాల్గొన్నారు..

# కళాశాల,పాఠశాల మరమ్మతులకు నిధులు విడుదల

**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో కళాశాల బిల్డింగ్ మరమ్మతులకు, విద్యుత్, త్రాగునీటి మరమ్మతులు, పారిశుద్ధ్యల అవసరాలకు 18 లక్షల 47 వేలు రూపాయలు, కేజీబీవీ కి సమగ్ర శిక్ష నిధుల నుండి 58 లక్షలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నిధులు మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కళాశాల సిబ్బంది, విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు..

# ఎన్నికల వాయిదా ముసుగులో..'రాజకీయ లెక్కలు'.!

- హైకోర్టు ఆదేశాలున్నా ప్రభుత్వంలో సందేహం
- మళ్లీ హైకోర్టుకు వెళ్లే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం
- రిజర్వేషన్ల చిక్కుముడి..
- గవర్నర్ వద్దే ఫైల్ పెండింగ్
- పల్లెల్లో మాత్రం ఎన్నికల సందడి..

**ఆశావహులు బిజీ**



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ఉత్కంఠ మరింత పెరిగింది. హైకోర్టు క్లారిటీ ఇచ్చినా.. ప్రభుత్వం మాత్రం ముందడుగు వేయలేకపోతోంది. ముఖ్యంగా రిజర్వేషన్ల గజిబిజి ఇక్కడ పెద్ద అడ్డంకిగా మారింది. దీంతో ఎన్నికలు వాయిదా వేయాల్సి వస్తుందన్న సంకేతాలు స్పష్టమవుతున్నాయి. ఒకవైపు న్యాయపరమైన సమస్యలు, మరోవైపు పరిపాలనా ఆటంకాలు.. మొత్తానికి రాజకీయ లెక్కలు కలగలిపి ఎన్నికల ప్రక్రియను లంబింపజేస్తున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**రిజర్వేషన్ల బిల్లులే ప్రధాన అడ్డంకి**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై అనిశ్చితి ఇంకా కొనసాగుతోంది. ఈ నెలాఖరులోగా గ్రామపంచాయితీ ఎన్నికలు జరపాలని హైకోర్టు ఆదేశించినప్పటికీ.. ప్రభుత్వం ఇప్పుడే ఎన్నికలు నిర్వహించలేమన్న భావనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఎన్నికలను మరో రెండు మూడు నెలల పాటు వాయిదా వేసే దిశగా ఆలోచన చేస్తూ.. అందుకోసం హైకోర్టును ఆశ్రయించాలని యోచనలో ఉందన్న ప్రచారం బలంగా వినిపిస్తోంది.

**రిజర్వేషన్లు తేలకపోవటమే మూలం**

స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేస్తూ అసెంబ్లీలో ఇటీవల బిల్లు ఆమోదించి గవర్నర్‌కు పంపిన సంగతి తెలిసిందే. గవర్నర్ ఆమోదం ఆలస్యమవ్వడంతో ప్రభుత్వం వేచి చూడాలని నిర్ణయించుకుందని సమాచారం. ఈ బిల్లుపై గవర్నర్ న్యాయ సలహా కోరారు. ఒకవేళ అది రాష్ట్రపతికి పంపినా అక్కడి నుంచి త్వరగా స్పందన వచ్చే అవకాశాలు తక్కువే అని అధికార వర్గాలు చెబుతున్నాయి.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కేటాయింపుకు బీసీ సంక్షేమ శాఖ నుంచి జీఓ రావాలి. ఆ తర్వాత పంచాయతీరాజ్ శాఖ రిజర్వేషన్ల ఫార్ములా ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు కోటా ఖరారవుతుంది. ఇదంతా పూర్తి కావటానికి సమయం పట్టనుండటంతో ఎన్నికలు వాయిదా తప్పవని చెబుతున్నారు.

**బిహార్ ఫలితాల తర్వాతేనా..?**

మరోవైపు బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల దాకా రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగవని చర్చ సాగుతోంది. జాతీయ రాజకీయ సమీకరణాలు, కేంద్రం వైఖరి కూడా ఇక్కడ కీలక పాత్ర పోషిస్తాయన్నది అధికార వర్గాల విశ్లేషణ. అందుకే బిహార్ ఫలితాల తర్వాతే తెలంగాణలోని స్థానిక ఎన్నికల షెడ్యూల్ ఖరారవుతుందన్న ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి.

**పల్లెల్లో ఎన్నికల రంగం సిద్ధం**

ఇకపోతే.. పల్లెల్లో మాత్రం ఎన్నికల రంగం సిద్ధమవుతోంది. అధికారులు తుది ఓటర్ల జాబితా విడుదలకు రంగం సిద్ధం చేశారు. ఇప్పటికే పంచాయతీ వారీగా లిస్టులు పరిశీలనలో ఉన్నాయి. ఎంపీటీసీ, జెడ్పీటీసీ తుది జాబితా 10వ తేదీన వెలువడనుంది. ఈ క్రమంలో గ్రామాల్లో రాజకీయ హడావిడి మొదలైంది.

**పార్టీల వ్యూహాలు, ఆశావహుల పరుగులు**

ప్రధాన పార్టీలన్నీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. కాంగ్రెస్ గ్రామస్థాయిలో బలపడేందుకు వ్యూహాలు రచిస్తుండగా.. బీఆర్ఎస్ తన కేడర్‌ను మళ్లీ చురుకుగా మార్చే ప్రయత్నంలో ఉంది. బీజేపీ, వామపక్షాలు కూడా రంగంలోకి దిగేందుకు ముస్తాబవుతున్నాయి. మరోవైపు ఆశావహులు ఇప్పటికే పరుగులు మొదలుపెట్టారు. ఓటర్ల జాబితాలను పరిశీలిస్తూ తమ లెక్కలు సర్దుబాటు చేసుకుంటున్నారు. ఎవరు ఎక్కడ బలంగా ఉన్నారన్న లెక్కలు తేలుస్తున్నారు. చాలా చోట్ల సర్పంచ్ టికెట్ కోసం లాబీయింగ్ మొదలైపోయింది.

**అధికార-ప్రజల మధ్య విభిన్న దృశ్యం**

ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతుందనే సంకేతాలు రావడంతో ఆశావహుల్లో ఉత్సాహం పెరిగింది. ఎవరికి ఎక్కడ బలం ఉందో ఓటర్ల జాబితా ఆధారంగా లెక్కలు వేసుకుంటున్నారు. చాలా మంది సర్పంచ్‌గా పోటీ చేయాలనే ఉద్దేశ్యంతో గ్రామాల్లో పట్టు సాధించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలపై ఆశలు పెట్టుకున్న వారు మాత్రం నేతల వద్ద టికెట్ల కోసం లాబీయింగ్‌లో బిజీ అయ్యారు. ఒకవైపు ప్రభుత్వం న్యాయపరమైన అడ్డంకులు, పరిపాలనా సమస్యలు చూపించి ఎన్నికల ప్రక్రియను వాయిదా వేయాలని చూస్తుండగా.. మరోవైపు పల్లెల్లో మాత్రం ప్రజలు, ఆశావహులు ఎన్నికల ఉత్సవానికి సిద్ధమవుతున్నారు. ఇరువైపుల మధ్య ఈ విభిన్న దృశ్యం రాష్ట్ర రాజకీయాలకు కొత్త మలుపు తిప్పనుందన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి.

# అన్నదాన కార్యక్రమం

**అల్లిపురంపు వెంకటలక్ష్మి సేవా సమితి వారి ఆధ్వర్యంలో**



**నేటి సాక్షి మహబూబాబాద్ నరసింహులు పేట (బి. ఆర్. నాయక్) సెప్టెంబర్ 4 :** నరసింహుల పేట మండలంలోని పెద్ద నాగారం స్టేజి గ్రామంలో అల్లిపురం నరసింహారెడ్డి దామోదర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మోహన్ రెడ్డి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద నాగారం స్టేజి కమిటీ అధ్యక్షులు అల్లిపురం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అన్నారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కమిటీ సభ్యులు కొమ్ము పుల్లయ్య బొబ్బ లింగారెడ్డి పులిచింత అమృత రెడ్డి కృష్ణారెడ్డి చలమల్ల సోమయ్య శేఖర్ శ్రీను రాజు శ్రీపాల్ రెడ్డి కొమ్ము శ్రీను తునికి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ హెచ్ఎమ్ రామయ్య కు పుల్లెల జగన్ మోహన్ సన్మానం



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండల కేంద్రములో జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు గా పనిచేస్తున్న మండల విద్యాధికారి కె రామయ్య బుధవారం ఉత్తమ ప్రధానోపాధ్యాయుని గా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా ఈరోజు గన్నేరువరం జిల్లా పరిషత్ పాఠశాలలో తెలంగాణ రైతు మిత్ర సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుల్లెల జగన్ మోహన్ కె రామయ్య ను శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు పుల్లెల రాము జిల కుమార్ యాదవ్ జిల ఎల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబం లో వెలసిన వాసు గౌడ్ ఆణిముత్యం

- తండ్రికి అనారోగ్యం, బీడీల బంక్ లో కూర్చొని ఏకంగా డీఎస్సీలో రెండు ఉద్యోగాలు సాధించారు.

**నేటిసాక్షి :పాములపాడు సెప్టెంబర్ 04 :** తండ్రి అనారోగ్యంతో ఉండటంతో కుటుంబ జీవనాపవాదికి తండ్రి నడిపే బంకును నడవడం కోసం ఎటువంటి కోచింగ్ వెళ్లకుండా డీఎస్సీ తొలి ప్రయత్నం లోనే రెండు ఉద్యోగాలు సాధించారు నంద్యాల జిల్లా పాములపాడు మండలం ఎర్రగుడూరు గ్రామానికి చెందిన వాసు గౌడ్.. ఉమ్మడి కర్నూలు జిల్లా స్కూల్ అసిస్టెంట్ బయాలజీలో 79.75 643 మార్కులతో జిల్లా 25వ ర్యాంకు సాధించారు అలాగే జోన్4 బయాలజీలో 73.91 మార్కులతో 58వ ర్యాంకు సాధించారు. ఎటువంటి కోచింగ్ లేకుండా ఎర్రగుడు గ్రామంలో కేజీ రోడ్డుపై బీడీ బంకు నడుపుకుంటూ కాలి సమయంలో బంకులోనే చదువుతూ డీఎస్సీలో ఉద్యోగం సాధించడంతో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు, స్నేహితులు గ్రామస్తులు వాసు గౌడ్ కు అభినందనలు తెలియజేశారు



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

- కల్లెడ పిహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ సత్య ప్రసాద్



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రజలకు సూచించారు. గురువారం రోజున ఆయన జగిత్యాల రూరల్ మండలంలోని కల్లెడ గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ల్యాబ్, ఫార్మసీ విభాగాల పరిశీలన ఈ తనిఖీలో కలెక్టర్ సత్య ప్రసాద్ సామాజిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్‌లో జరుగుతున్న వైద్య పరీక్షల వివరాలు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. అలాగే ఫార్మసీ విభాగంలో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. రోగులకు కావలసిన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని వైద్యులకు ఆదేశించారు. ఆసుపత్రిలో ఎంతమంది ఇన్‌పేషెంట్లు, ఔట్‌పేషెంట్లు వస్తున్నారన్న విషయాన్ని కూడా ఆరా తీశారు.రోగులపై తప్పనిసరి పరీక్షలు సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఔట్‌పేషెంట్‌లలో వ్యాధి లక్షణాలు ఉన్న వారందరికీ తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలని, రోగుల లక్షణాలను రికార్డు చేయాలని వైద్యులకు ఆదేశించారు. ముందస్తుగా వ్యాధి నిర్ధారణ జరిగితే మెరుగైన చికిత్స అందించేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. సిబ్బంది సమయపాలనపై దృష్టి ఆసుపత్రి సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని, సమయపాలన పాటించాలని కలెక్టర్ సత్య ప్రసాద్ సూచించారు. ఈ తనిఖీలో ఆయన వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జగిత్యాల రూరల్ మండల తహసిల్దార్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నెట్‌వర్క్ వ్యాపారం ద్వారా 'బంగారు భవిష్యత్'కు బాటలు



## ఏడిఎంఎస్ ప్రతినిధులు బాలకృష్ణ, సతీష్ లు

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** నెట్‌వర్క్ వ్యాపారం ద్వారానే బంగారు భవిష్యత్తు సాధ్యమని, ఆర్థికంగా ఎదగవచ్చని ఏడిఎంఎస్ ఎలక్ట్రిక్ బైక్స్ కంపెనీ ప్రతినిధులు హౌస్ ఫండ్ అచీవర్ మేకల బాలకృష్ణ, హోండా సిటీ కార్ అచీవర్ పసర్తి సతీష్‌లు పేర్కొన్నారు. గురువారం జగిత్యాలలో జరిగిన ఏడిఎంఎస్ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరైన వారు కంపెనీ ద్వారా కాలుష్య రహిత వాహనాలు అందుబాటులోకి వస్తాయని, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందని తెలిపారు.

### వ్యాపారంలో విజయానికి నియమాలు

ఈ సందర్భంగా బాలకృష్ణ, సతీష్ మాట్లాడుతూ కంపెనీలో బుకింగ్ మాత్రమే కాకుండా, వ్యాపారంలో రాణించాలంటే డ్రెస్‌కోడ్ పాటించాలి, సమయపాలన ఉండాలి, సరైన వ్యక్తుల ఎంపిక చేయాలి అన్నారు. వ్యాపారంలో విజయానికి చక్కటి ప్రణాళిక అవసరమని, అప్లైనర్ల సూచనలు పాటిస్తూ ఒక సంవత్సరం పాటు క్రమబద్ధంగా పనిచేస్తే ఆర్థిక స్థిరత్వం పొందవచ్చని తెలిపారు. నెట్‌వర్క్ విస్తరణలో తొందరపాటు నిర్ణయాలు కాకుండా జాగ్రత్తగా ఎంపిక చేస్తే టీమ్ పెరిగి, రోజువారీ ఆదాయం వేలల్లో పెరగవచ్చని వివరించారు.

### నిబద్ధతతో కోటీశ్వరులవ్వొచ్చు

'నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తే ఏడిఎంఎస్ నెట్‌వర్క్ వ్యాపారం ద్వారా కోటీశ్వరులుగా ఎదగవచ్చు. డబ్బు లేకుంటే సమాజంలో విలువ ఉండదనే వాస్తవాన్ని గుర్తించాలి. ఈ కంపెనీలో ఎంత కష్టపడి పనిచేస్తే అంత ఆదాయం వస్తుంది. విద్యావంతులైన నిరుద్యోగులు ప్రైవేట్ ఉద్యోగాల్లో చిల్లిగవ్వల వేతనాలకు బదులు ఈ వ్యాపారంలో ప్రవేశించి జీవితాలను మార్చుకోవాల'ని ప్రతినిధులు సూచించారు.

### టార్గెట్ అచీవర్లకు సన్మానం

ఈ సందర్భంగా టీవీ, థాయ్‌లాండ్, దుబాయ్ అచీవర్లను ప్రతినిధులు సన్మానించారు. సమావేశంలో శైలజా రెడ్డి, శైలజ, శేఖర్, రాజేష్, రాకేష్, రామ్‌చరణ్, మౌనిక, కళావతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమల కోసం పోరాడుదాం

- నారా లోకేష్ ఇచ్చిన మాటలను నిలబెట్టుకోవాలి
- ఆర్టీసీ బస్టాండ్ నందు నూతన ఆటో స్టాండ్ ప్రారంభం



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** యువగళం పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లైసెన్స్ ఉన్న ప్రతి ఆటో కార్మికుడికి 15 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది . ఈ సందర్భంగా తిరుపతి బస్టాండ్ నందు నూతన ఆటో స్టాండ్ ప్రారంభం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆటో యూనియన్ అధ్యక్షులు రాము అధ్యక్షత వహించారు ఈ ప్రారంభోత్సవానికి టౌన్ బ్యాంక్ చైర్మన్ కేతం జయ చంద్రా రెడ్డి, ఆటో యూనియన్ గౌరవాధ్యక్షుడు ఎస్ జయచంద్ర, సిఐటియు నగర అధ్యక్షులు టి. సుబ్రహ్మణ్యం, నగర కార్యదర్శి ఎన్ మాధవకృష్ణ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ ఆటో యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు బాదుల్లా వాసు మరియు కార్మికులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తిరుపతి ఆధ్యాత్మిక కేంద్రం ఈ కేంద్రంలో తిరుపతి కేంద్రానికి ప్రతిరోజు లక్షల మంది భక్తులు వస్తుంటారు వారి పట్ల కనికరం దయతో ఆటో కార్మికుల మెలగాలని పిలుపునిచ్చారు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం శ్రీ శక్తి పథకాన్ని కి ఆటో యూనియన్ వ్యతిరేకం కాదు కానీ ఆటో కార్మికులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. డిగ్రీలు పీజీలు చేసి ఉద్యోగాల దొరక్క జీవనోభృతి కోసం ఆటోలు ఎంచుకోవడం జరిగింది అని ప్రభుత్వాలు ప్రోత్సహించాల్సింది పోయి ఆటో కార్మికులు పట్ల పన్నులు వేసి నడ్డి విరుస్తున్నారు. కోటకు ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆటో కార్మికులకు అందరికీ 15000 రూపాయలు నగదు చెల్లిస్తామని హామీ ఇచ్చారు అదేవిధంగా ఎలక్ట్రికల్ ఆటోను లోన్లు రూపంలో ఇప్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది లైసెన్స్ ఉన్న ప్రతి ఆటో కార్మికుడికి వాహన మిత్ర పథకం కింద 25 వేల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చారు ఈ హామీ ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదు . దీనిని అమలు కోసం రాబోయే కాలంలో పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శంకర్ రమేష్ గణేష్ దినేష్ హరి రాజా నీలకంఠ రవి తులసి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# నిమజ్జనం సందర్భంగా కరీంనగర్ లో ట్రాఫిక్ మళ్లింపులు

## పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం

**నేటి సాక్షి, కరీంనగర్ క్రైమ్:** గణేష్ నిమజ్జనం సందర్భంగా శుక్రవారం కరీంనగర్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని, ప్రజలు, వాహనదారులు సహకరించాలని పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఒక ప్రకటనలో కోరారు.

### మానకొండూర్ వైపు

హుజూరాబాద్ నుంచి కరీంనగర్ వైపు వచ్చే వాహనాలు మానకొండూర్ పల్లె బస్టాండ్ వద్ద నుంచి ముంజంపల్లి, పోరండ్ల వైపు మళ్లిస్తారు. ఆ తర్వాత తిమ్మాపూర్ వద్ద రాజీవ్ రోడ్డుకు చేరుకుని, అక్కడి నుంచి కరీంనగర్‌కు వెళ్లవచ్చు. నిమజ్జనం తర్వాత తిరిగి వెళ్లే వాహనాలు కూడా ఇదే మార్గంలో అంటే ముంజంపల్లి, పోరండ్ల మీదుగా తిమ్మాపూర్‌కు చేరుకుని, అక్కడి నుంచి కరీంనగర్‌కు వెళ్లాలి. కరీంనగర్ నుంచి హుజూరాబాద్ వైపు వెళ్లే వాహనాలకు ఎలాంటి మళ్లింపులు ఉండవు. అవి యథావిధిగా తమ మార్గంలో ప్రయాణించవచ్చు.

### కొత్తపల్లి వైపు

జగిత్యాల నుంచి కరీంనగర్ వైపు వచ్చే వాహనాలను వెలిచాల ఎక్స్ రోడ్డు వద్ద మల్యాపూర్, చింతకుంట, పద్మనగర్ ఎక్స్ రోడ్డు, ఎన్టీఆర్ విగ్రహం మీదుగా సిరిసిల్ల బైపాస్ రోడ్డు నుంచి కరీంనగర్ పట్టణానికి మళ్లిస్తారు. అవసరమైతే కరీంనగర్ నుంచి జగిత్యాల వైపు వెళ్లే వాహనాలకు రేకుర్తి జంక్షన్ వద్ద యూనివర్సిటీ ఎక్స్ రోడ్డు, మల్యాపూర్ వైపు మళ్లించి, వెలిచల ఎక్స్ రోడ్డు వద్ద జగిత్యాల రోడ్డుకు చేరుకుంటారు.

### నిమజ్జనం పాయింట్ల వద్ద

చింతకుంట, కొత్తపల్లిలో నిమజ్జనం తర్వాత, ఈ పాయింట్ల వద్దకు వచ్చిన వాహనాలు యు టర్న్ తీసుకుని అదే మార్గంలో కరీంనగర్‌కు తిరిగి వెళ్లాలి. శుక్రవారం, శనివారం గ్రానైట్, ఇతర భారీ సరుకు రవాణా వాహనాలను అనుమతించరు. ఈ నిబంధనలను తప్పక పాటించాలని విజ్ఞప్తి చేశారు.

# వ్యాపార సముదాయాన్ని ప్రారంభించిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 4:** మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంట గ్రామానికి చెందిన జనార్ధన్ యాదవ్ కు సంబంధించిన వ్యాపార సముదాయాన్ని లాల్ కోట చౌరస్తాలో గురువారం జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మధురై తాటి బెల్లం కాఫీ హొటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే శేఖర్ ముఖ్య అతిథిగా హాజరై నిర్వహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ను కార్యక్రమాన్ని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.

# నరకప్రాయంగా గన్నేరువరం డబుల్ రోడ్డు

## పాలకుల నిర్లక్ష్యమా కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** గుండ్లపల్లె నుండి గన్నేరువరం మీదిగా పోత్తూరు వరకు డబుల్ రోడ్డు పనులు నిలిచిపోయి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పాలకుల నిర్లక్ష్యమా కాంట్రాక్టర్ నిర్లక్ష్యమాని మండలం ప్రజలు అనుకుంటున్నారు. ఏడాదిన్నర గడుస్తున్నా రోడ్డు పనులు మాత్రం కొండాపూర్ వరకు వచ్చి ఆగిపోయిందని అక్కడి నుండి రోడ్డు గుంతలు గుంతలుగా కంకర తేలి జంగా పెల్లి హన్మజి పల్లె ఎక్స్ రోడ్ మాదాపూర్ గన్నేరువరం చొక్కరావు పల్లె పోత్తూరు వరకు రోడ్డు ప్రయాణం నరకంగా మారి ప్రయాణికులకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వెంటనే డబల్ రోడ్డు పనులు ప్రారంభించి మండలం ప్రజల చిరకాల కోరిక నెరవేర్చాలని మండలం ప్రజలు కోరుతున్నారు.

# నేటి పిల్లలే రేపటి పౌరులు

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోత్కుపల్లి మహిపాల్



**నేటి సాక్షిప్రతినిధి( సుధాకర్ గౌడ్ ముదేలి ) శంకర్పల్లి న్యూస్ :** శంకర్పల్లి మండల పరిధిలోని కొండకల్ గ్రామ జిల్లా ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సేవలు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోత్కుపల్లి మహిపాల్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామంలో విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ నేటి పిల్లలే రేపటి పౌరులు. కృషి, క్రమశిక్షణతో మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుంది అని అన్నారు. చదువుల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు తాను ఎల్లప్పుడూ విద్యార్థులకు తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. తదుపరి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీవనజ్యోతి మాట్లాడుతూ, పిల్లల భవిష్యత్తు కోసం ఆలోచించి పుస్తకాలు అందజేసిన మహిపాల్ కి ధన్యవాదాలు. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో చదువుపట్ల మరింత ఆసక్తిని కలిగిస్తాయి. మంచి విద్యతో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరితే పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు వస్తుంది అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థులు పాల్గొని మహిపాల్ చేసిన సత్కార్యాన్ని అభినందించారు.

# ఘనంగా వినాయకుడి శోభయాత్ర!



**నేటి సాక్షి,తొగుట, సెప్టెంబర్ 04:** మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో మీది బజారు గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక నిమర్జనం వైభవంగా సాగింది , విశేష పూజలు అందుకున్న గణనాధున్ని విధుల్లో ఊరేగింపుగా నిమజ్జనంకు తీసుకెళ్లారు.. ఎలాంటి డీజే లేకుండా.భక్తి శ్రద్దలతో,ఆడపడచులు, యువకులు కోలాట నృత్యం తో గణేషుడు ఊరేగింపును ఘనంగా నిర్వహించారు

# గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

- శాంతియుత వాతావరణంలో గణేష్ నిమజ్జనం పూర్తి చేయుటకు తగు చర్యలు
- జగిత్యాల జిల్లా ధర్మపురి మండల కేంద్రంలో గణేష్ నిమజ్జన ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. గురువారం రోజున ఆయన ధర్మపురి మండల కేంద్రంలోని గోదావరి నదిలో నిమజ్జన ప్రాంతాలను పరిశీలించారు.

### భక్తుల కోసం సమగ్ర ఏర్పాట్లు

నిమజ్జనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం నది తీర ప్రాంతాల్లో బారికేడింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భారీ వినాయక విగ్రహాల నిమజ్జనానికి తగిన క్రేన్లు, తెప్పలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. నిమజ్జనం సమయంలో రద్దీ నియంత్రణ, ప్రజల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన స్పష్టం చేశారు.

### సౌకర్యాలు, శానిటేషన్‌పై ఆదేశాలు

ఆయా నిమజ్జన ప్రాంతాల్లో శానిటేషన్ పనులు, హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, తగినంత లైటింగ్, మంచినీటి సౌకర్యం కల్పించాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తే గణేష్ నిమజ్జనం శాంతియుత వాతావరణంలో జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

### భద్రతకు ప్రాధాన్యం

విగ్రహాల తరలింపు సమయంలో ఎక్కడైనా విద్యుత్ షాక్‌లు కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ వైర్లను సరిచేయాలని కలెక్టర్ సూచించారు. భారీ విగ్రహాల తరలింపును ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. చెరువుల్లో నీటి మట్టం అధికంగా ఉండటంతో గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండేలా చూడాలని, వాహనాల రాకపోకలు సాఫీగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, రెవెన్యూ, మున్సిపల్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నక్ష (రిసర్వే) కార్యక్రమం నిర్వహించాలి



కమిషనర్ ఎన్.మౌర్య



**నేటి సాక్షి తిరుపతి బాదూరు బాల :** రాష్ట్రప్రభుత్వం చేపట్టిన నక్ష (రీసర్వే) కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులకు సూచించారు. కచ్చపి ఆడిటోరియంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం నక్ష ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని వార్డు ప్లానింగ్, అమెనిటీ సెక్రటరీలు, వి.ఆర్.ఓ లతో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ సర్వే కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 10 ప్రాంతాలను పైలెట్ ప్రాజెక్టులు గా ఎంపిక చేసిందని అన్నారు. అందులో తిరుపతి నగరం ను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో చిన్న చిన్న స్థలాలు ఉండడం వలన జాగ్రత్తగా సర్వే చేయాలని అన్నారు. నగరంలోని అన్ని ప్రాపర్టీస్ క్షుణ్ణంగా సర్వే చేసేలా 50 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వీరందరూ మీకిచ్చిన టార్గెట్ ను పూర్తి రికార్డు చేయాలని అన్నారు. ఈ సర్వే 60 రోజుల్లో పారదర్శకంగా పూర్తి చేయాలని అన్నారు. సర్వేకు వెళ్ళినప్పుడు స్థానిక నాయకులను కలుపుకుని వెళ్లాలని అన్నారు. ఈ ఓరియెంటేషన్ (శిక్షణ) కార్యక్రమాన్ని సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ముందుగా ప్రభుత్వ భూములను గుర్తించాలని అన్నారు. ఎవరు ఎటువంటి పొరపాట్లకు పాల్పడినా ఆన్లైన్ భూరికార్డుల తయారీలో ఇబ్బందులు వస్తాయని, జాగ్రత్తగా సర్వే చేయాలని అన్నారు. సర్వే పూర్తి అయిన తరువాత నగరంలోని ప్రభుత్వ, ప్రవేట్ ఆస్తులు అన్ని డిజిటల్ రికార్డింగ్ అవుతాయని, భవిష్యత్తులో ఎటువంటి న్యాయపరమైన చిక్కులు ఉండవని అన్నారు. నక్ష సర్వే కి వచ్చిన బృందానికి నగరంలోని అన్ని భవనల యజమానులు, స్థల యజమానులు భూ రికార్డు పత్రాలను చూపించి ఆన్లైన్ రికార్డుల్లో మీ స్థలాలను భద్ర పరచుకోవాలని అన్నారు.ఏపీ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ , రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ మాట్లాడుతూ పారదర్శకమైన భూ రికార్డులు ఏర్పాటు చేసేందుకు ఈ కార్యక్రమం చేపట్టారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అన్ని భూ రికార్డులు పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టారని అన్నారు. దేశ వ్యాపితంగా 152 నగరాలు ఆంధ్రాలో 10 నగరాలను పైలెట్ ప్రాజెక్టులుగా ఎంపిక చేశారని అన్నారు. అందులో తిరుపతి ఎంపిక కావడం అదృష్టమని అన్నారు. అధికారులు, సిబ్బంది జాగ్రత్తగా, పారదర్శకంగా సర్వే నిర్వహించాలని అన్నారు.రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ అధ్యక్షులు సదాశివం, ఎస్సీ కార్పొరేషన్ మెంబర్ కుమారమ్మ, రజక కార్పొరేషన్ మెంబర్ చంద్ర, కార్పొరేటర్లు కుమారి, అనిత, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డీసీపీ ఖాన్, తహసీల్దార్ సురేష్ బాబు, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, ఏసిపి లు మూర్తి, మధు, నగరపాలక సంస్థ సిబ్బంది, విఆర్ఓ లు, ప్లానింగ్ సెక్రటరీ లు, తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌లో వేగంగా విస్తరిస్తున్న ఆధునిక యూరాలజీ చికిత్సలు

## ప్రసిద్ధ యూరాలజిస్ట్, ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డా. రాఘవేంద్ర



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల):** చిత్తూరు, సెప్టెంబర్ 4: అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (ఎ ఐ ఎం ఎస్ ఆర్), చిత్తూరులో గురువారం జరిగిన డిస్టింగ్విష్డ్ గెస్ట్ లెక్చర్లో యూరాలజీ రంగంలోని తాజా పరిణామాలపై విస్తృత చర్చ జరిగింది. ఈ సందర్భంగా కర్నాటక రాష్ట్రం మైసూరు అపోలో హాస్పిటల్స్ కు చెందిన ప్రసిద్ధ యూరాలజిస్టు, ట్రాన్స్ ప్లాంట్ సర్జన్ డా. మణియూర్ రాఘవేంద్ర ప్రధాన వక్తగా పాల్గొని యూరాలజీ విభాగంలో తాజా పురోగతులు అనే అంశంపై ప్రేరణాత్మక ఉపన్యాసం ఇచ్చారు.డా. రాఘవేంద్ర మాట్లాడుతూ %-% యూరాలజీ విభాగంలో జరుగుతున్న ఆధునిక పరిశోధనలు, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ పద్ధతులు, ల్యాప్‌రోస్కోపిక్ సర్జరీలు, రోబోటిక్ టెక్నాలజీ వినియోగం గురించి విశదీకరించారు. ఈ కొత్త చికిత్సా విధానాలు రోగుల ఆరోగ్య ఫలితాలను గణనీయంగా మెరుగుపరుస్తున్నాయని, భారతదేశంలో కూడా వీటి వినియోగం వేగంగా విస్తరిస్తోందని ఆయన తెలిపారు. ముఖ్యంగా రోబోటిక్ సర్జరీలు శస్త్రచికిత్సలో ఖచ్చితత్వాన్ని పెంచుతూ, రికవరీ సమయాన్ని తగ్గిస్తున్నాయని వివరించారు. కార్యక్రమంలో ఎఐఎంఎస్ఆర్ అసోసియేట్ డీన్ రమ్యా రామకృష్ణన్, జనరల్ సర్జరీ హెచ్‌వోడి డాక్టర్ రామకృష్ణ.వై, ప్రొఫెసర్ ఓ.సిద్దార్థ్, ప్రొఫెసర్ శివచంద్రరాజు, ఫ్యాకల్టీ సభ్యులు, వైద్య విద్యార్థులు, నర్సింగ్ స్టూడెంట్స్, హెల్త్‌కేర్ ప్రొఫెషనల్స్ పాల్గొన్నారు.

# వినాయకుడి దర్శించుకున్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 4 :** నారాయణపేట జిల్లా మరికల్ మండలంలోని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ స్వగ్రామమైన పెద్ద చింతకుంటలో ని ఈశ్వరాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ వారిచే ఏర్పాటుచేసిన వినాయకుని గురువారం జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ మాట్లాడుతూ తమ గ్రామంలోని గ్రామస్తులందరికీ ఆయన వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామానికి వచ్చిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే శేఖర్ ను ఈశ్వర ఆంజనేయ స్వామి దేవస్థానం కమిటీ సభ్యులతో పాటు గ్రామస్తులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నట్లు మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ యువసేన నాయకుడు గోపాల్ తెలిపారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ జే తిరుపతి రావు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల సమర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ జె వేణుగోపాలరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల గొప్పదనం గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఎల్లప్పుడు ఉపాధ్యాయులు చెప్పిన మాటలు వినాలని, ఉపాధ్యాయులను గౌరవించాలని తెలియజేశారు. సమాజంలో ఉన్న అన్ని వృత్తుల వారిని తయారు చేసేది ఉపాధ్యాయుడేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయ గొప్పతనం వివరించే పాటల మీద నృత్యాలు , గేయం పాడుతూ అందరిని అలరించారు. అనంతరం విద్యార్థులు వివిధ భాషలలో ఉపాధ్యాయ దినోత్సవం గురించి ఉపన్యాసాలు ఇచ్చారు. పాఠశాల ఉపాధ్యాయులు అందరూ కలిసి పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ ను సన్మానించారు.

# దేశ భవిష్యత్తు నిర్మాతలు గురువులే!

### గ్రీన్ వుడ్ ప్రిన్సిపాల్ మహేష్ రెడ్డి



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండల కేంద్రంలోని శ్రీ గ్రీన్ వుడ్ పాఠశాలలో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని10 వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా పనిచేసి స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి మాట్లాడుతూ గురువు అంటే "మార్గదర్శి, నిపుణుడు, ఉపాధ్యాయుడు అని అర్థం. విద్యార్థి జీవితంలో ఒక ఆదర్శ వ్యక్తి, స్ఫూర్తిదాయకమైన వ్యక్తి, మన జీవితంలో గురువు ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ మనకు జ్ఞానాన్ని అందించడమే కాకుండా, అజ్ఞానాన్ని తొలగించి, సరైన మార్గంలో నడిపిస్తారని తెలిపారు. గురువుల మార్గదర్శకత్వం, విలువల పట్ల అవగాహన, నైపుణ్యాల అభివృద్ధికి సహాయపడుతుందన్నారు, వ్యక్తిగత ఎదుగుదలకు దోహదపడుతుందని చెప్పారు. గురువులు ఆదర్శప్రాయులుగా నిలిచి, మనం విజయం సాధించడానికి, స్వీయ-సాక్షాత్కారం పొందడానికి తోడ్పడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కాకర శ్రీనివాస్ రెడ్డి, అనిత, యజ్ఞశ్రీ ,రాజేష్, ఉపాధ్యాయులు టీచర్లు, పిల్లలు పాల్గొన్నారు

# వీధికుక్కల బెడదను నివారించాలి

### మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేత.



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ పట్టణంలో వీధికుక్కల బెడద తీవ్రంగా ఉందని, ఈ సమస్యపై ఆందోళన చెందిన పట్టణ ప్రజలు మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ కు గురువారం వినతిపత్రం సమర్పించారు. పట్టణంలోని వీధుల్లో సంచరించే కుక్కలు తరచూ ప్రజలపై దాడులు చేసి గాయపరుస్తున్నాయని. ఇటీవల పదుల సంఖ్యలో పిల్లలు, పెద్దలు కుక్కల దాడులకు గురై ఆస్పత్రి పాలైన ఘటనలు చోటుచేసుకున్నాయని మున్సిపల్ కమిషనర్కు ఇచ్చిన వినతిపత్రంలో తెలిపారు. చర్మవ్యాధులతో బాధపడుతున్న కుక్కలు కూడా వీధుల్లో తిరుగుతూ వాహనదారులపై దూకడం, వెంటపడడం వంటి ఘటనలు భయాందోళన కలిగిస్తున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. వీధికుక్కల బెడద నుండి విముక్తి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు సామల్ల సతీష్, లింగ శ్రీనివాస్, అందె శంకర్, అల్లె నర్సయ్య, శ్రీ గద్దె సుమన్, కడకుంట్ల మనోహర్, గట్ల కిషన్, వాసం గంగాధర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




శుక్రవారం
5 సెప్టెంబర్2025


# మరికల్ లో రైతులకు యూరియా ఎరువుల పంపిణీ



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 4, :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని శ్రీసుగేశ్వర ట్రేడర్స్ లో గురువారం మరికల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు యూరియా ఎరువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేశ్వర ట్రేడర్స్ యజమాని శరత్ బాబు మాట్లాడుతూ మరికల్ మండలంలోని వివిధ గ్రామాల రైతులకు దాదాపు 100 మంది పైగా రైతులకు యూరియా బస్తాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు.. మరో రెండు రోజుల్లో యూరియా వస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# నర్సవ్వ మరణం బాధాకరం

## మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



**నేటి సాక్షి తొగుట సెప్టెంబర్ 4 :** మండలంలోని లింగాపూర్ కు చెందిన బి ఆర్ ఎస్ యూత్ నాయకులు జీడిపల్లి స్వామి నానమ్మ జీడిపల్లి నర్సవ్వ గురువారం ఉదయం మరణించింది. విషయం తెలుసుకున్న మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఆమె మృత దేహాన్ని దర్శించి, ఆమె మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. స్వామి తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ బిక్కునూరి రజిత శ్రీశైలం, గ్రామ పార్టీ అధ్యక్షులు తగరం అశోక్, పులిగారి శివయ్య, నాయకులు బండారు స్వామి గౌడ్, భూపాల్ రెడ్డి, సంతోష్, రాంబాబు, జహంగీర్, శేఖర్, శ్రీనివాస్, యాదగిరి, స్వామి తదితరులు ఉన్నారు

# రోడ్డను తక్షణం మరమ్మతులు చేయాలి

## మాజీ మంత్రి జీవన్రెడ్డి



**నేటిసాక్షి, రాయికల్ :** దెబ్బతిన్న రోడ్లు, లో లెవల్ వంతెనలను తక్షణం రిపేర్ చేయించాలని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్రెడ్డి అధికారులను కోరారు. రాయికల్ మండలం రాజనగర్ గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు డ్యామేజ్ అయిన రోడ్లను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో ఫోన్ లో మాట్లాడుతూ డ్యామేజ్ అయిన రోడ్లు, లో లెవల్ బ్రిడ్జిల మరమ్మతులు వెంటనే పూర్తి చేయించాలని సూచించారు. పనులు అప్పగించిన గుత్తేదారులు సరిగా పని చేయకపోతే కాంట్రాక్ట్ క్యాన్సిల్ చేసి వేరే వారితో పనులు పూర్తి చేయించాలని కోరారు. రాయికల్ మండల పరిధిలో రాజ్ నగర్, మూటపల్లి , వస్తాపూర్ తదితర గ్రామాలలో డ్యామేజ్ అయిన రోడ్లను, బ్రిడ్జిలను వెనువెంటనే పూర్తి చేయించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు గోపి రాజిరెడ్డి , మాజీ సర్పంచ్ లక్ష్మి , కాంగ్రెస్ నాయకులు మహేందర్ గౌడ్ , మంద రమేష్ , కొయ్యడి మైపాల్ రెడ్డి , జగదీష్ , రాజేశ్వర్ రెడ్డి , శ్రీను , రవి , రంజిత్ , రాజేష్ ,లక్ష్మీనారాయణ , స్వామి తదితరులు పాల్గొన్నారు.

# 7న మన్యం కొండ దేవస్థానంలో భక్తుల దర్శనాలను నిలిపివేత

## 8న 9 గంటలకు మళ్ళీ దర్శనాలకు అనుమతి

**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 4 :** మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రధాన దేవాలయమైన మన్యం కొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 7న భక్తుల దర్శనాలను నిలిపివేయనున్నారు. చంద్రగ్రహణం సందర్భంగా దేవాలయంలో దర్శనాలను నిలిపివేస్తున్నారు. ఆరోజు మధ్యాహ్నం ఒ1గంట నుండి ఆలయ ద్వారబంధనం చేయనున్నారు. తిరిగి ఈనెల 8న దేవస్థానంలో ఉదయం 9 గంటలకు సంప్రోక్షణం, అభిషేకం, అలంకారం, బాల భోగం అనంతరం భక్తుల దర్శనాలను యధావిధిగా అనుమతించనున్నారు. కావున ఈ విషయంలో భక్తులు దేవాలయానికి సహకరించాలని దేవస్థానం వంశపారం పర్య ధర్మకర్త, చైర్మన్ అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు కోరారు.

# లక్ష్మీపల్లిలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు




**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 4 :** భారత రత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 138వ జయంతి ని పురస్కరించుకొని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండలం లక్ష్మీ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ల ఆవరణలో గురువారం గురుపూజోత్స వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి దేశానికి ఆయన అందించిన సేవలను కొని యాడారు. అనంతరం ఉన్నత పాఠశాల కు చెందిన సీనియర్ ఉపాధ్యాయులు కమల్ రాజ్ ( ఎస్ ఏ హిందీ), కె. మురళీ ధర్ ( ఎస్ ఏ గణితం) లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఉన్నత పాఠశాల హెచ్ యం కె కె శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన గురు పూజోత్సవ వేడుకలో పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ భారత రత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ దేశానికి అందించిన ఎనలేనివని అన్నారు. ఉ పాధ్యాయులుగా,ఉప కులపతిగా, ఉప రాష్ట్రపతిగా, రాష్ట్ర పతిగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశానికి గొప్ప సేవలు అందించారని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఉన్నత పాఠశాల హెచ్ యం కె కె శ్రీనివాస్ మాట్లాడుతూ సర్వే పల్లి జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ , ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు మురళీధర్, కమల్ రాజ్,అశ్విని చంద్రశేఖర్ ,ఆశ్ర ఖాద్రి, విజయ లక్ష్మీ, కావాలి సుజాత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :** నంచర్ల లో ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ సహకారంతో కొత్తగా మంజూరైన రేషన్ కార్డు బ్ధిదారుల కుటుంబాలకుఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ సన్న బియ్యం పంపిణీ చేశారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో కేసీఆర్ సర్కార్ ఒక్క కుటుంబానికి కూడా రేషన్ కార్డు మంజూరు చేయలేదని దానివల్ల పేద ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సర నరకాలంలోనే 6 గ్యారంటీలలో 4 గ్యారంటీలు అమలు చేస్తూ వాటితోపాటు యువతకు ఉద్యోగాలు ఉ పాధి కల్పన చేస్తు రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఇచ్చి రేషన్ కార్డులు జారీ చేసి పేద కుటుంబాల అందరికీ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో సన్నబియ్యం పంపిణి చేపట్టి పేదల పాలిట రేవంత్ రెడ్డి సర్కారు వరంగా మారిందన్నారు లబ్దిదారులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రి లక్ష్మణ్ కుమార్ కి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో స్థానిక మాజీ సర్పంచ్ కుంటాల అంజయ్య నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

## చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**నేటి సాక్షి తొగుట సెప్టెంబర్4 :** తొగుట మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయలి అని ఆయన అన్నారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పార్టీలో గుర్తింపు ఉంటుందని, రానున్న సర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటీసీ ఎన్నికలలో పార్టీ జెండా ఎగరవేయాలని తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి కార్యకర్త సైనికుడిల పనిచేయాలన్నారు. ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని అన్నారు.కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి అందరూ కృషి చేయాలని ఆయన సూచించారు. ఇట్టి కార్యక్రమంలో దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్),తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, ఉ పాధ్యక్షులు అనిల్, మాజీ సర్పంచ్ చిలివేరి రాంరెడ్డి, తోయేటి ఎల్లం, ఉప్పలయ్య, కుంభం బాల్ రెడ్డి, నాయకులు నిరంజన్ రెడ్డి, భూపాల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, కృష్ణ, కుంభాల శీను కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 49 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములను పునరుద్ధరించాలి

- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడుకి ఏలూరి వినతి
- వైసీపీ ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన స్కీములు
- 50 వేల ఎకరాలకు నీరందుతుందని వెల్లడి
- గతంలో సీఎం చంద్రబాబు దృష్టికి సమస్య
- సానుకూలంగా స్పందించిన మంత్రి నిమ్మల



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి (పర్చూరు) :** 49 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములను పునరుద్ధరించాలి అని పర్చూరు ఎమ్మెల్యే సాంబశివరావు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడుతో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడుతో గురువారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భేటీ అయ్యారు. గత వైసిపి ప్రభుత్వంలో నియోజకవర్గంలోని లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములన్ని తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. వేలాది ఎకరాలకు సాగునీరు అందించిన స్కీములు కనీస మరమ్మత్తులు నోచుకోక శిథిలావస్థకు చేరుకున్నాయని ఎమ్మెల్యే ఏలూరి మంత్రికి వివరించారు. పర్చూరు నియోజకవర్గంలో మొ-త్తం 49 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు ఉన్నాయని వీటిలో ఏపీ ఎస్ ఐ డి సి ఆధ్వర్యంలో 37, ప్రైవేట్ గా 12 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు ఉన్నాయని పేర్కొన్నారు. వీటి ద్వారా సుమారు 48,373 ఎకరాలకు నీరందుతోందని తెలిపారు. గతంలో ఈ స్కీముల ద్వారా నిర్విరామంగా మీరు అందించినట్లు ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. గత ఐదేళు ఈ స్కీములను పట్టించుకున్న నాథుడు లేదని, స్కీములు అన్ని శిథిలావస్థకు చేరి పని చేయడం లేదని సాగునీరు లేక రైతులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సొంత నిధులతో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన స్కీముల పునరుద్ధరణకు అంచనాలు రూపొందించినట్లు వెల్లడించారు. పర్చూరు నియోజకవర్గంలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల పునరుద్ధరణకు అవసరమైన నిధుల మంజూరు చేసి వేలాది ఎకరాలకు సాగునీరు ఇచ్చేలా చొరవ చూపాలని ఎమ్మెల్యే ఏలూరి మంత్రిని కోరారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గ పర్యటన నేపథ్యంలో ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల సమస్యను వెల్లడించినట్లు దీనిపై సీఎం సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని వెల్లడించారు. మొత్తం 49 స్కీముల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. ప్రధానంగా స్కీములకు ట్రాన్స్ఫార్మర్లు, మోటార్లు, పంప్ సెట్లు, పైప్లైన్లు, ఎలక్ట్రికల్ సామాగ్రి దెబ్బతిన్న తక్షణమే మరమ్మత్తులు అవసరమని చెప్పారు. ఈ పనులు చేపడితే ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల రైతులు,కౌలు రైతులు లబ్ధిపొందుతారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. దీనికి మంత్రి నిమ్మల సానుకూలంగా స్పందించారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

శుక్రవారం
5 సెప్టెంబర్2025




# పారిశుద్ధ్య కార్మికుల సేవలు ప్రశంసనీయం

## మాజీ మంత్రి జీవన్రెడ్డి



**నేటిసాక్షి, రాయికల్ :** గ్రామాల్లో తక్కువ వేతనంతో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు ప్రశంసనీయమని మాజీ మంత్రి జీవన్రెడ్డి అన్నారు. రాయికల్ మండలంలోని అల్లీపూర్ గ్రామంలో గురువారం సాయంత్రం పారిశుద్ధ్య కార్మికుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవల వల్లనే ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికుల అభ్యున్నతికి పాటుపడాలని కోరారు. పనికి తగ్గ వేతనాలు అందించాలని కోరారు. కాగ గ్రామంలో బారీగేట్స్ను ప్రారంభించారు. భారీగేట్స్ ఏర్పాటు ముందుకు వచ్చిన దాత అత్తినేని అనసూర్య, రాజన్నను సన్మానించి అభినందించారు. గ్రామస్తుల వినతి మేరకు గ్రామంలో ఆదివారం నిత్యావసర మార్కెట్ కొనసాగేలా గ్రామ పంచాయతీ తీర్మానం చేసి అనుమతి కోసం విన్నవిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెల్లి మార్కెట్ జరిగేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సుష్మ, మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, విండో చైర్మన్ రాజలింగం, పార్టీ నాయకులు గోపి రాజరెడ్డి, వాసు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ



**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 4 :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని పత్తి బజార్లోని కర్ణ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద పూజ కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకొన్న జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని, అందరు తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని, కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, కర్ణ ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనైనది ఇట్టి అన్నప్రసాద కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపిఎస్ గారు ప్రారంభించారు. గణేష్ నిమజ్జనం సంతోషంగా శాంతియుతంగా జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ పోలీస్ వారికి సహకరించాలని ఎటువంటి ఆటంకాలు లేకుండా నవరాత్రులు నిమజ్జన శోభాయాత్ర నిర్వహించుకోవాలని ప్రజలకు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు, కర్ణ ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు రవి, చెన్న రెడ్డి, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హర్షం

- జి ఎస్ టి పై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేసిన ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మార్నెని ఫణింద్ర




**నేటి సాక్షి ఉప్పల్ సెప్టెంబర్ 4 :** కేంద్ర ప్రభుత్వం జి ఎస్ టి పై తీసుకున్న నిర్ణయానికి హర్షంవ్యక్తం చేస్తూ బీజేపీ ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మార్నెని ఫనీంద్ర ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ నాయకులు ధర్మారెడ్డి మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం జి.ఎస్.టి విషయంలో పై తీసుకున్న నిర్ణయం చాల మంచిదని ఈ విధంగా ఇంకా సామాన్య ప్రజలకు మేలు చేసే ఎన్నో నిర్ణయాలు భవిష్యత్తులో తీసుకుంటారని ధీమా వ్యక్తం చేసారు ఈ సందర్భంగా అధ్యక్షులు ఫనీంద్ర మాట్లాడుతు అవినీతి లేని పాలన , దేశ ఆర్థిక వ్యవస్థను సక్రమ మార్గం లో పెట్టడమే కాకుండా మధ్యతరగతి దిగువ మధ్యతరగతి వారికి నిత్యావసరాల వస్తువుల పై భారం తాగిస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల ఊరట లభించిందన్నారు ఉప్పల్ పట్టణ ప్రజల తరుపున ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియచేసారు ఈ ప్రెస్ మీట్లో సీనియర్ నాయకులు ధర్మా రెడ్డి డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్ కోశాధికారి దువ్వల రమేష్ యువ మోర్చా నాయకులు ఆడెపు రమేశ్ పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ వినాయక లడ్డూ వేలంపాటలో రికార్డ్ ధర



- రూ.11,116కు లడ్డు దక్కించుకున్న పాత్రికేయుడు

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ వినాయక నవరాత్రి వేడుకల్లో ఆధ్యాత్మిక ఉత్సాహం, జర్నలిస్టుల ఐకమత్యం కలసి మరో విశేషాన్ని సృష్టించాయి. తహసీల్ చౌరస్తా వద్ద గల టియూడబ్ల్యూజే-ఐజేయు అనుబంధ ప్రెస్ క్లబ్లో వినాయక లడ్డూ వేలంపాట ఘనంగా జరిగింది. పూజలు అందుకున్న ఆ మహాప్రసాదం లడ్డూ రూ.11,116 భారీ ధర పలికింది.

## పన్నాల లక్ష్మారెడ్డికి లడ్డూ విజయం

ఈ వేలంపాటలో 'మన తెలంగాణ' పత్రికకు చెందిన పన్నాల లక్ష్మారెడ్డి పాట పాడి లడ్డూను రూ.11,116 ధరకు దక్కించుకున్నారు. ఆయన ఉత్సాహాన్ని ప్రెస్ క్లబ్ సభ్యులు చప్పట్లతో అభినందించారు. అనంతరం టియూడబ్ల్యూజే- ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు ఆయనను సన్మానించారు.

## గణపయ్య ఆశీస్సులు - జర్నలిస్టుల అదృష్టం

ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ..'ప్రెస్ క్లబ్ నిర్మాణం అనంతరం గత సంవత్సరం గణపతిని ఐదు రోజుల పాటు పూజించుకున్నాం. ఆ ఆశీస్సులతోనే ఈ సంవత్సరం ద్వితీయ సారి గణపయ్యను ఆరాధించే అదృష్టం జర్నలిస్టులకే దక్కింది. ప్రతి సంవత్సరం గణపతిని పూజించడం జర్నలిస్టుల ఐకమత్యానికి ప్రతీకగా నిలుస్తుంద'ని పేర్కొన్నారు.

## ప్రత్యేక పూజల్లో ప్రముఖులు

అంతకుముందు ప్రెస్ క్లబ్ గణపతి వద్ద జగిత్యాల డిఎస్పి రఘు చందర్, సీఐ కరుణాకర్, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్, పారిశ్రామికవేత్త కొండ లక్ష్మణ్, సీనియర్ పాత్రికేయులు రంగారావు, మేడిపల్లి వేణు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలో జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, ఉపాధ్యక్షులు గద్దల హరికృష్ణ, హైదర్ అలీ, సహాయ కార్యదర్శులు గుర్రం చంద్రశేఖర్, కోరేపు రాజ్ కుమార్, చింత నరేష్, ఉత్సవ కమిటీ సభ్యులు బొద్దుపల్లి అంజయ్య, సీనియర్ పాత్రికేయులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, నారాయణ రెడ్డి, మల్లారెడ్డి, అలిషెట్టి మదన్ మోహన్, షఫీ, హనుమంతు పటేల్, లక్ష్మణ్, సట్ల శ్రీనివాస్, రాజిరెడ్డితో పాటు గాజుల శ్రీనివాస్, హరీష్, పిట్టల శ్రీనివాస్, శ్రావణ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దేవరకద్రలో ఘనంగా వినాయక నిమజ్జనం



**నేటి సాక్షి,దేవరకద్ర సెప్టెంబర్ 4 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలో గురువారం వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో పట్టణ ప్రజలు ఘనంగా నిర్వహించారు. దాదాపు 9 రోజులపాటు పూజలందుకున్న గణనాథులను భారీ ఊరేగింపుగా తీసుకెళ్లి ఆయా ప్రాంతాలను నిమజ్జనం చేశారు. భక్తుల కోలాటాలు, యువకుల నృత్యాల మధ్య ఈ వినాయకుల ఊరేగింపు ముందుకు కదిలింది. ఈ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ఆయా వినాయక మండపాల వద్ద అన్నదాన సంతర్పణ కార్యక్రమాలను కూడా నిర్వహించారు.

# శ్రీగణనాథుని పూజలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 4 :** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మరికల్ మండల కేంద్రంలో మల్లికార్జున బాలల వినాయక కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల నాయకులు లంబాడి తిరుపతయ్య, వీర బసంత్ శెట్టి,సూరిటి చంద్ర శేఖర్, జగదీష్,సురిటి శ్రీనివాసులు, మతిన్,నర్సిములు పెంటమిది, వెంకటేష్ గౌడ్, రవి గౌడ్,జోగు యాదయ్య జోగు మల్లేష్, కానుగంటి నారాయణ, టంకరి శ్రీను రఘు , తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో వెంకట్రావ్ పేట విద్యార్థులు ప్రతిభ



**నేటి సాక్షి తొగుట సెప్టెంబర్ 4 :** మండల స్థాయి ఎస్ జీఎఫ్ క్రీడ పోటీలో వెంకట్రావ్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలో ప్రతిభ చాటి ప్రథమ స్థానంలో నిలిచారు. అండర్ 17 బాలుర భాగంలో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలో ప్రథమస్థానంలో నిలిచారు. బాలికల పోటీలో ద్వితీయ స్థానంలో నిలిచారు. ప్రతిభ చాటిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నయిమా కౌసర్ అభినందించారు.

# భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జనం



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 4 :** నారాయణపేట జిల్లా కేంద్రంలో ని శ్రీ హంసవాహిని స్కూల్లో చెవితి గడియల్లో ప్రతిష్టించిన గణనాథుని నవరాత్రులు ఘనంగా పూజలు నిర్వహించారు. విద్యార్థులు గురువారం మధ్యాహ్నం ప్రత్యేక పూజలు అనంతరం శోభాయాత్రగా కొండారెడ్డిపల్లి చెరువుకు తీసుకువెళ్లారు. భక్తిశ్రద్ధలతో భజనలు చేస్తూ దైవభక్తి పాటలకు నృత్యాలు చేస్తూ ముందుకు కదలారు. అనంతరం గణనాథుని చెరువులో నిమజ్జనం చేశారు. అంతకుముందు చిన్నారులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజేష్ కుమార్, ఉపాధ్యాయులు నమ్రత, అమల, విజయ, షమీనా, ఉదయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
12
శుక్రవారం
5 సెప్టెంబర్2025

# ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 4:** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారి జయంతి సందర్భంగా గౌతమ్ మోడల్ హై స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఉపాధ్యాయులకు ఆట పోటీలు నిర్వహించి సన్మాన కార్యక్రమం కూడా చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కరస్పాండెంట్ రాజేందర్ రెడ్డి గారు, ప్రిన్సిపల్ రాధిక మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఎక్కడున్నా భక్తి మారలేదు..

**కిష్టాపురం గ్రామంలో మహా అన్నదాన కార్యక్రమం..**



**నేటి సాక్షి పాలేరు , సెప్టెంబర్ 4:** ఎక్కడో దూరంగా కానరాని దేశాలు వెళ్ళినా తమ ఊరును ,దైవత్వానికి మాత్రం దూరం కాలేదు ఆ గ్రామ యువకులు.. కూసుమంచి మండలం కిష్టాపురం గ్రామంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.. గురువారం వినాయక విగ్రహ కమిటి శ్రీ భక్తాంజనేయ స్వామి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.. ఈ మహా అన్నదాన కార్యక్రమానికి దాతలు కంచర్ల అరవింద రెడ్డి ,పిట్ట పవన్ రెడ్డి ,గుండా మరోహర్ రెడ్డి . వీరు లండన్ లో చదువులు కొనసాగిస్తూ కూడా వారి దైవత్వాన్ని మాత్రం వదులుకోలేదు. దీంతో తమ సొంత గ్రామంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు.. మహా అన్నదాన కార్యక్రమానికి సహాయం చేసిన ముగ్గురికి గణేష్ కమిటి ,గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ వారికి అభినందనలు తెలిపారు.

# రైతులకు పండ్లు, వాటర్ ప్యాకెట్ల పంపిణీ



**నేటి సాక్షి,నారాయణపేట,, సెప్టెంబర్ 4 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడలో యూరియా కోసం క్యూలో నిలబడ్డ రైతులకు అరటి పండ్లు వాటర్ ప్యాకెట్స్ అందించడం జరిగింది యూరియా కోసం క్యూలో వెళ్ళగా అక్కడ ఉన్న రైతులతో మాట్లాడడం జరిగింది. మేము ఉదయం ఐదు గంటల నుండి నుండి ఇక్కడే ఉన్నాము ఇక్కడ త్రాగడానికి మంచినీళ్లు కూడా లేవు మాకు దాహం వేస్తుంది చాలా ఇబ్బందిగా ఉంది అని చెప్పడంతో అక్కడే ఉన్న రైతు గౌని శ్రీనివాస్ అనే నేను రైతుల పరిస్థితిని అర్థం చేసుకొని 300 అరటి పండ్లు 200 వాటర్ ప్యాకెట్స్ యూరియా కోసం క్యూలో ఉన్న రైతులకు అందించడం జరిగింది ప్రభుత్వ అధికారులు యూరియా కోసం క్యూలో ఉన్న రైతులకు కనీసం వాటర్ అన్న అందుబాటులో పెట్టండి వివిధ గ్రామాల రైతులు కోరుతున్నారు.

# జిల్లా ఉత్తమ హెడ్ మాస్టర్ కు ఘన సన్మానం



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండల కేంద్రం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల హెడ్ మాస్టర్ రామయ్య ఉత్తమ జిల్లా ప్రధానోపాధ్యాయుడు గా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా లైన్స్ క్లబ్ గన్నేరువరం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా శాలువాతో సన్మానం చేసి, అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సెకండరీ పాఠశాల మరియు ఖాసింపేట ఉపాధ్యాయులును ఘనంగా సన్మానం చేశారు.కార్యక్రమం లయన్స్ క్లబ్ సెక్రెటరీ జీల ఎల్లయ్య, జిల్లా క్యాబినెట్మెంబర్ లయన్ గంప వెంకన్న, జిల్లాకాబినెట్ మెంబర్ లయన్ బూర శ్రీనివాస్, ట్రెజరర్ తెల్ల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణపయ్య నవరాత్రి ఉత్సవాలు

- **తంగడపల్లి గ్రామంలో గణేష్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిమజ్జనం**



**నేటి సాక్షి ప్రతినిధి ( సుధాకర్ గౌడ్ ముదేలి ) చేవెళ్ల న్యూస్ :** చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో గణేష్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగగా నిర్వహించి గురువారం గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగింపు వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో గణేష్ యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ గణపతి అనుగ్రహంతో అందరూ బాగుండాలని, గణేష్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఒకే మాట ఒకే బాట అనే తీరుగా ఒకే గణపతిని ప్రతిష్టించి సోదర భావంతో అందరూ ఒక తాటిపైకి వచ్చి భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవాల నిర్వహించడం అభినందనీయమని, వ్యాపార రంగంలో రాణిస్తూ ధార్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అని అన్నారు, గణేష్ యువజన సంఘం ఆధ్వర్యంలో గణపతి విగ్రహం ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలు అందరం కలిసి భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందని అదే విధానం ఇప్పుడు కూడా కొనసాగడం, జరుగుతుందని ఒక ఇంటి పండుగ వలె అందరం కలిసి గణపతి నవరాత్రులు స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనుష సత్తయ్య గౌడ్ నరేందర్ గౌడ్ విష్ణువర్ధన్ రెడ్డి బండ శేఖర్ షాబాద్ నవీన్ గొల్లగూడెం గోవర్ధన్ రెడ్డి మల్లవద్ద శ్రీనివాస్ పామెన రాములు షాబాద్ శ్రీనివాస్ గోంగుపల్లి శేఖర్ సాయి కిషోర్ అశోక్ గోంగుపల్లి శ్రీపాల్ యాదవ్ కావాలి శంకర్ షాబాద్ బిక్షపతి పామేనా కుమార్ కావాలి కృష్ణ పామేన లక్ష్మయ్య దేవేందర్ మహేందర్ గ్రామ చిన్నలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు..

# ఈ - పంట నమోదు 30 లోపు పూర్తి చేయాలి



**జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి, సెప్టెంబర్ 4 : ఈ-పంట నమోదు కార్యక్రమంను సెప్టెంబర్ 30 లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.గురువారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథ రామిరెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవి కుమార్ తో కలిసి డివిజన్, మండల వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సేవా కేంద్ర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ - పంట నమోదు కార్యక్రమం పై సమీక్షించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఖరీఫ్ - 2025 సీజన్ కు గాను ఈ-పంట నమోదు కార్యక్రమం జూలై 15 వ తేదీ నుంచి ప్రారంభం అయిందన్నారు. ఈ సీజన్ లో పంట వేసిన, పంట వేయని అన్ని భూములను ఈ పంట యాప్ నందు నమోదు చేయాలని తెలిపారు. 13.48 లక్షల సర్వే నంబర్ లో ఉండే పంట వేసిన, వేయని భూములను సెప్టెంబర్ 30 లోపు రైతు సేవా కేంద్రాల్లో పని చేసే అధికారులు ఈ పంట నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 1,72,000 సర్వే నెంబర్ లోనీ భూములను సర్వే చేసి పంట నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి రైతు సేవా కేంద్రంలోని అధికారులు తమ పరిధిలోని రైతుల భూముల వివరాలను తప్పకుండా నమోదు అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ-పంట నమోదు కార్యక్రమం ను సీరియస్ గా తీసుకొని సెప్టెంబర్ 30 లోపు పూర్తి అయ్యేలా చూడాలన్నారు. జిల్లాలో చాలా గ్రామాలు ఈ- పంట నమోదు లో వెనుకబడి ఉన్నాయని శ్రద్ధ చూపాలన్నారు. డివిజన్, మండల వ్యవసాయ అధికారులు, గ్రామ వ్యవసాయ అధికారులతో సమన్వయం చేసుకొని ఈ - పంట నమోదు కార్యక్రమంను వేగవంతం అయ్యేలా చూడాలన్నారు.

# అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జనోత్సవం

- **నాయుడుపేటలో అంగరంగ వైభవంగా వినాయక విగ్రహ నిమజ్జనోత్సవం**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నాయుడుపేట పట్టణంలోని దర్గా రోడ్ లో నాయుడుపేట వినాయక చవితి కమిటీ సభ్యులు, ఎస్. జె.జువెలరీస్ అధినేత,టిడిపి నేత పొట్లపూడి రాజేష్,స్థానిక వ్యాపారుల ఆధ్వర్యంలో భారీ సినిమా సెట్టింగులతో శోభాయమానంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద గత తొమ్మిది రోజులుగా అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం గురువారం అంగరంగ వైభవంగా నిమజ్జనోత్సవ కార్యక్రమం నిర్వహించారు.నెల్లూరు,తిరుపతి నగరాలకు దీటుగా వినూత్న రీతిలో భారీ సినిమా సెట్టింగులతో దర్గా రోడ్ లో ఏర్పాటు చేసిన 22 అడుగుల వినాయక విగ్రహం వద్ద ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ, పార్థసారథి దంపతులు,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, డీఎస్పీ చెంచు బాబు సిఐ బాబి ల తోపాటు వేలాదిమంది ప్రజలు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదాలు పొందారు.అనంతరం నాయుడుపేట వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం వినాయక స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. బాణాసంచా వేడుకలు,సాంస్కృతిక కార్యక్రమాల నడుమ స్వామి వారి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్ పై ఉంచి గూడూరు పట్టణ సమీపం లోని పంపలేరులో నిమజ్జనానికి తరలించారు.ఈ కార్యక్ర మంలో వేలాది మంది ప్రజలు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయుడుపేట వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు భారతాల సాయిరామ్ కిషోర్,గోనుపల్లి గురుమూర్తి,బల్లి కుమార్,ఆవుల సుధాకర్ బయ్యా రమేష్,బయ్యా రామారావు, దేవత గోపి, శంకర్లాల్, సొల్లేటి రమేష్, చింతం రెడ్డి మురళి, స్టాలిన్, డిటిడిసి సురేష్, వెంకయ్య,నజీర్, దయాకర్ సత్య, రామకృష్ణ, రాఘవ, మధు, మౌనేష్, సొల్లేటి మోహన్ పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 4 :** భారతదేశంలో సర్వేపలి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరము సెప్టెంబర్ 5వ తేదీ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో సర్వేపల్లి రాధాకృష్ణ పటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ మన జీవితంలో ఉన్నత స్థానం గురువుకు ఇస్తాం. మనల్ని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో ఒక గురువు కృషి వెలకట్టలేనిది. అటువంటి గొప్ప వ్యక్తులను స్మరించుకుంటూ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 5వ తేదీన భారతదేశంలో టీచర్స్ డే జరుపుకుంటున్నాము. తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందము విజయ మధుసూదన్ రావు భాను ప్రకాష్ మంగళ జి శ్రీదేవి పి శిరీష నిర్మల శశిరేఖ లక్ష్మణ్ ప్రతాప్ రఘురాం రెడ్డి మరియు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టానికి ఫలితంగా రాష్ట్ర స్థాయి పదవులు

- రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లుగా పర్చూరు కారంచేడు నేతలు
- ఎమ్మెల్యే ఏలూరి సిఫార్సు తో మండల అధ్యక్షులకు రాష్ట్ర స్థాయి పదవులు

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి (పర్చూరు) :** తెలుగుదేశం పార్టీ అభ్యున్నతి, ప్రజా సంక్షేమానికి కృషి చేసిన నేతలకు అరుదైన గౌరవం లభించింది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృషి సిఫార్సు మేరకు పర్చూరు నియోజకవర్గానికి చెందిన ఇద్దరు మండల అధ్యక్షులకు కూటమి ప్రభుత్వం సముచిత స్థానం కల్పించింది. పర్చూరు కారంచేడు మండలాలకు చెందిన ఇద్దరు నేతలకు రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కారంచేడు మండల అధ్యక్షుడు తిరుమల శెట్టి శ్రీహరి ని ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ రాష్ట్ర డైరెక్టర్ గానూ, పర్చూరు మండల అధ్యక్షుడు షేక్ శంషుద్దీన్ ను ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గా ప్రభుత్వం నియమించింది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫార్సుతో పర్చూరు నియోజకవర్గానికి రాష్ట్రస్థాయి పదవులు లభించాయి. రాష్ట్ర డైరెక్టర్ గా నియమితులైన ఇద్దరు నేతలకు ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు అభినందనలు తెలిపారు. ఇద్దరు నేతల రాష్ట్ర పదవులు లభించడం పట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.




# లబ్ధిదారులకే పింఛన్లు చేరేలా చూడాలి

- రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ పెన్షన్ డైరెక్టర్ గోపాల్ రావు ఆదేశాలు
- చేయూత పింఛన్లపై అవగాహన కార్యక్రమం

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం చేయూత పింఛన్లపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ పెన్షన్ డైరెక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ, పింఛన్ల పంపిణీ పూర్తిగా పారదర్శకంగా జరగాలని సూచించారు. అసలైన లబ్ధిదారులకు మాత్రమే పింఛన్లు అందేలా చూడటం సంబంధిత అధికారుల బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.



### పారదర్శకతకు ప్రాధాన్యం

పోస్టాఫీస్ ద్వారా పింఛన్ల పంపిణీ ప్రక్రియను కూడా జాగ్రత్తగా పర్యవేక్షించాల్సిన అవసరముందని గోపాల్ రావు తెలిపారు. పేదలకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న చేయూత పింఛన్లు లక్ష్యిత వర్గాలకే చేరేలా కృషి చేయాలని అన్నారు.

### జిల్లాలో పంపిణీ వివరాలు

అడిషనల్ కలెక్టర్ బి. ఎస్. లత మాట్లాడుతూ, జగిత్యాల జిల్లాలో మొత్తం 2,21,847 మంది లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ అవుతున్నాయని తెలిపారు. ఇందుకోసం ప్రతి నెల సుమారు 48 కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నాయని వివరించారు.

### పోస్టాఫీస్ ద్వారా పింఛన్లు

గ్రామీణాభివృద్ధి శాఖ జిల్లా అధికారి యం. రఘువరణ్ మాట్లాడుతూ, పోస్టాఫీస్ ద్వారా 26,438 పింఛన్లు పంపిణీ అవుతున్నాయని చెప్పారు. మరణించిన లబ్ధిదారుల పేర్లను వెంటనే గుర్తించి జాబితా నుంచి తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ అదనపు ప్రాజెక్టు అధికారి పి. సునీత, జిల్లా పెన్షన్ అధికారి నాగేశ్వర్ రావు, జిల్లా సెర్ప్ అధికారులు, మండల స్థాయి, గ్రామ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ కళాకారులను గుర్తించాలి



- ఉపాధి అవకాశాలు చూపించి, పెంక్షన్ సౌకర్యం కల్పించాలి.
- ప్రజా నాట్యమండలి డిమాండ్.

**నేటి సాక్షి వికారాబాద్:** తెలంగాణ ప్రజా నాట్యమండలి కళాకారుల జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం వికారాబాద్ సిఐటియు ఆఫీస్ లో గురువారం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ ప్రజా నాట్యమండలి కళాకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏం జె వినోద్ కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి గడ్డం గణేష్ లు పాల్గొని మాట్లాడుతూ జానపద కళాలు గ్రామీణ ప్రాంతాల్లో అడుగంటి పోతున్నవి కళాలను అమ్ముకొని జీవనం కోన సాగిస్తున్నారు. కానీ పాలకులు మారిన కళా కారుల పరిస్తితి ఎక్కడ చూసినా గొంగడి అక్కడే ఉంది. కళా కళాకోసం కాదు, కళా ప్రజల కోసం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కళారూపాలు ఆటలు పాటలు అడుగంటి పోతున్నవి. ఈ పాలకులు తమ తమ అవసరాల కోసం ఉపయోగించుకుంటున్నారు. తర్వాత పట్టించుకోవడము లేదు అన్నారు. గ్రామాల్లో ఉన్న డప్పు, వాయిద్య కళా కారులు, డాన్సు ఆట, పాట ఉగ్గ కళా కారులు ఉన్నారు వీరిని గుర్తించి, ప్రభుత్వం కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలీ. గుర్తింపు కార్డులు ఇవ్వాలి. వయ-సు పైబడిన కళా కారులకు వారికి పింక్షన్, ఇండ్లు, భూమి ఇవ్వాలనీ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము అన్నారు. ఈనెల 12న వికారాబాద్ జిల్లా కేంద్రంలో పెద్దఎత్తున కళ కారుల జిల్లా జనరల్ బాడీ సమావేశంలో ఉంది. గ్రామాల్లో ఉన్న అన్ని రకాల కళా కారులు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్, శ్రీనివాస్ యాదయ్య సత్తయ్య శ్యామయ్య రాజు అన%శీ%దం వెంకట్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



- సరస్వతి శిశు మందిర్‌లో ఉత్సాహభరిత వేడుకలు

**నేటి సాక్షి - కోరుట్ల టౌన్ ( గణేష్ గొల్లపల్లి ) :** కోరుట్ల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో బుధవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రను అనుభవిస్తూ తరగతులు బోధించగా, ఉపాధ్యాయ వృత్తి ఎంత గొప్పదో తెలుసుకునే అవకాశం లభించింది.

### ప్రధాన అతిథుల సందేశం

ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా ప్రబంధకారిణి అధ్యక్షులు డాక్టర్ వేముల రవికిరణ్, పాఠశాల కోశాధికారి నీలి శ్రీనివాస్, ప్రధానాచార్యులు గోపు వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రవికిరణ్ మాట్లాడుతూ, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఉపాధ్యాయ వృత్తికి లభించే గొప్ప గౌరవం అని పేర్కొన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల పాఠాలను బాగా నేర్చుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం ఆటల పోటీలు నిర్వహించగా, విజేతలకు బహుమతులు అందజేశారు. అదనంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. కార్యక్రమంలో శిశు మందిరం కమిటీ, సమితి సభ్యులు, ఉపాధ్యాయ బృందం పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# అనుగొండ గణనాథుని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం



**నేటి సాక్షి,నారాయణపేట,, సెప్టెంబర్ 4 :**పేట జిల్లాలోని మక్తల్ మండల పరిధిలోని అనుగొండ గ్రామంలో ఆ గ్రామ యువజన సంఘం వారు ఏర్పాటుచేసిన మండపంలో గురువారం నాడు మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి గణనాథుని దర్శించుకోవడం జరిగినది అంతకుముందు జరిగిన గణనాథుని హెూమం కార్యక్రమం పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు అనంతరము ఒక నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ నిర్వాహకులు సతీష్ నారాయణ అనిల్ మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హనుమంతు మాజీ సర్పంచి రమేష్ వీరన్న శ్రీనివాసులు తిరుపతి టిఆర్ఎస్ నాయకులు సందపురం అశోక్ కుమార్ గౌడ్ శివారెడ్డి గాలి రెడ్డి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ చతుర్థి సందర్భంగా పూజలు నిర్వహించటం శుభసూచకం

### అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు మరియు బాపట్ల నియోజకవర్గ జనసేన నాయకులు విన్నకోట సురేష్



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి (బాపట్ల టౌన్) :** బాపట్ల మున్సిపాలిటీ లోని అక్బర్ పేట లో విజయ్ గణపతి యూత్ కమిటీ వాళ్లు ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేసి, అన్నసంతర్పణ కార్యక్రమాన్ని విన్నకోట సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఈ విధంగా అందరూ కలిసికట్టుగా ఏకమై గణేష్ మండపాలు ఏర్పాటు చేసి పూజలు చేయడం శుభ సూచికమని, ఈ రోజుల్లో యువత అనేక చెడు వ్యసనాలకు బానిసలై జీవితాల్ని నాశనం చేసుకుంటున్నారని, అలా కాకుండా ఈ విధంగా భక్తి మార్గంలో నడుస్తూ కలిసికట్టుగా సమాజంలో దైవభక్తిని పెంపొందిస్తూ, అన్న సమారాధన కార్యక్రమాలు చేయడం ఆనందదాయకమని సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి మహేష్, కంచర్లపల్లి నరేంద్ర, గుంజి గోపి, ఉప్పు దుర్గా ప్రసాద్, దుల్లిపూడి నరేష్, నక్కల వంశీ, బత్తుల వెంకటేష్, బత్తుల శ్రీకాంత్, తిమ్మన దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కొండారెడ్డిపల్లి చెరువు సందర్శించిన పేట ఎమ్మెల్యే



**నేటి సాక్షి నారాయణపేట, సెప్టెంబర్ 4 :** నారాయణపేట పట్టణంలోని కొండారెడ్డిపల్లి చెరువు దగ్గర గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి గారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. నిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
14
శుక్రవారం
5 సెప్టెంబర్2025

# అవినీతిపరుడు కాదు ఆరడుగుల బుల్లెట్టు

**మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**

**నేటి సాక్షి వికారాబాద్:** :వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ, హరీష్ రావు పై ఇటీవల చేసిన కవితక్క వ్యాఖ్యలు అత్యంత బాధాకరమని అన్నారు. ఆ వ్యాఖ్యల వెనుక బలమైన శక్తులు పని చేస్తున్నాయనీ, కేసీఆర్ కుటుంబాన్ని చీల్చేందుకు కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. "కేసీఆర్ ఎప్పుడూ వ్యక్తిగత సంబంధాల కంటే పార్టీ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇచ్చారు. వారి నిర్ణయాలను మేమందరం శిరసావహిస్తాం. తెలంగాణ ఉద్యమం నుండి ఇప్పటి వరకూ హరీష్ రావు నిస్వార్థంగా పోరాడారు. ఆయన రాష్ట్ర అభివృద్ధికి, ముఖ్యంగా



సిద్ధిపేటకు గొప్ప వరం" అని మెతుకు ఆనంద్ పేర్కొన్నారు. అలాగే జోగినిపల్లి సంతోష్ కుమార్ ఎప్పుడూ కేసీఆర్ కు అత్యంత నమ్మకస్తుడని ఆయన చెప్పారు. కాళేశ్వరం అంశంపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను హరీష్ రావు ఆధారాలతో తిరస్కరిస్తున్నారని, అందువల్లే కాంగ్రెస్ కంటిమీద కునుకు లేకుండా పోతుందన్నారు. "హరీష్ రావుని రాజకీయంగా ఎదురుకోలేక కొన్ని పార్టీలు కుట్రలకు తెరలేపుతున్నాయి. రాజకీయాల్లో అబద్ధం వేగంగా వ్యాపిస్తుంది. ఎవరో చేసిన కుట్రలో కీలుబొమ్మగా మారి నిజాన్ని దాచిపెట్టి అబద్ధాన్ని సృష్టించి, ఒకరి మీద నిందలు వేస్తే భవిష్యత్తు అంధకారంగా మారుతుంది" అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ స్పష్టం చేశారు.

# సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించిన వ్యాపారవేత్తలు

- **ఎమ్మెల్యే బిఎల్ఆర్ చేతులమీదుగా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి అందజేత**

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలో శాంతి భద్రతలు కాపాడేందుకు పట్టణంలోని రెండవ టౌన్ పోలీస్ స్టేషన్ లో గురువారం శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గారు మరియు ఎస్పీ శరత్ చంద్ర పవార్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఎస్పీ రాజశేఖర్ రాజు ల ఆధ్వర్యంలో మిర్యాలగూడ వ్యాపారవేత్తలు పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు రూ. 10 లక్షల రూపాయల చెక్కును కలెక్టర్ ఇలా త్రిపాఠి కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మిర్యాలగూడలో శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు సహకరించిన వ్యాపారవేత్తలకు పోలీస్ శాఖ తరుపున అభినందనలు తెలియజేశారు. అలాగే పట్టణంలో పలు ప్రధాన కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, ఎప్పుడికప్పుడు పర్యవేక్షిస్తుంటాము అని అన్నారు. ఎవరైనా అసంఘిక కార్యకలాపాలు చేసిన, ఎలాంటి క్రైమ్ కి పాల్పడినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది,



కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నియోజకవర్గం, పరిసర జిల్లాల నుంచి వైద్య సేవల కోసం ఆస్పత్రికి వచ్చే రోగులకు మె-రుగైన వైద్య సేవలు అందించాలని మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు తెలిపారు. గురువారం పట్టణంలో

**మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు**

రెడ్డి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన రమా మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఆస్పత్రిలోని వైద్య ఉపకరణాలను పరిశీలించారు. భాస్కర్ రావు వెంట టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయ సింహా రెడ్డి, దూదిమెట్ల బాలరాజు యాదవ్, చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, జూలకంటి రంగారెడ్డి, మట్టపల్లి సైదయ్య యాదవ్, చౌగాని బిక్షం గౌడ్, అంగోతు హాతీరాం నాయక్, కుందూరు వీరకోటి రెడ్డి,పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, మాలావత్ రవీందర్ నాయక్, షోయబ్, నంద్యాల శ్రీరాం రెడ్డి, కోర్రపిడత లింగరాజు,అయిల వెంకన్న,మజ్జిగపు సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దళితుల భూమిని దళితులకు చెందేల చర్యలు తీసుకోవాలి

- **జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ లింగాల నాగరాజు డిమాండ్..**

**నేటి సాక్షి:పాములపాడు సెప్టెంబర్ 04 :** ఈ సందర్భంగా ఆత్మకూరు ఆర్డీవో వినతి పత్రం సమర్పిస్తూ జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు గ్రామస్తులు ఆనందరావు సామేలు యువరరాజు ప్రసాదు మాట్లాడుతూ ఏం పెంట గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన స్థలాల గురించి గతంలో చాలాసార్లు ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది కానీ మొదట 1979లో గవర్నమెంట్ వారు ఎస్సీ దళితులకు ఇళ్లస్థలాలకు కొంత భూమిని కొనుగోలు చేసి ఇవ్వడం జరిగింది అందులో దళితులకు 52 సెంట్లు ఇండ్ల స్థలాల కింద మిగిలి ఉన్నది అటువంటి భూమిని అదే గ్రామానికి చెందిన గంట స్వామి రెడ్డి అనే భూస్వామి అదర్ ఖాతా నంబరు వేసి దొంగ రిజిస్టర్ చేయించుకున్నాడు ఆ రోజుకు ఎస్సీ హరిజనవాడ గ్రామకంఠం కింద ఉన్నసర్వే నెంబర్ 322 సీలో ఉన్న 52 సెట్ల భూమిని జాయింట్ కలెక్టర్ ద్వారా అధికారుల బలంతో రద్దు చేయించి మిగులు భూమి కింద కనపరిచినారు కనుక సర్వే నంబర్



321/.సి 322.ఆ 324. సి 322/సి 12.16 సెంట్లు భూమిని జిల్లా సర్వే ద్వారా సర్వే చేయించి దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో అవకతవకలకు పాల్పడిన అధికారులపై లోకయుక్త మానవ హక్కుల కమిషన్కు వెళ్తామని వారు హెచ్చరించారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

- **ముఖ్యమంత్రి సహాయ నిధి పేద రోగులకు ఎంతో మేలు**

**నేటి సాక్షి:నంద్యాల సెప్టెంబర్ 04 :** ముఖ్యమంత్రి సహాయ నిధి పేద రోగులకు ఎంతో మేలుచేస్తుందని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. గురువారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో ఆళ్లగడ్డకు చెందిన ముక్కమల్ల తులశమ్మ అను భాధితురాలికి రూ. 30625 వేల చెక్కును వారి కుటుంబ సభ్యులకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ కు సహకరించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి భాధితురాలి కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలిపారు.



# మెగా డీఎస్సీ లో మాజీ సైనికులకు కేటాయించాలి

**రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు**




**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** మెగా డీఎస్సీ 2025 లో మాజీ సైనికులకు కేటాయించిన ఖాళీలను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ నిబంధనలతో సరిపడా అర్హత కలిగిన మాజీ సైనికులతో పూర్తి చేయాలి అని తద్వారా విద్యావంతులైన అర్హత కలిగిన మాజీ సైనికులకు న్యాయం చేయాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ కమిషనర్ కి మంగళగిరి లోని విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని ఆంధ్రప్రదేశ్ మాజీ సైనికుల రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, జనరల్ సెక్రటరీ షేక్ మోహినుద్దీన్, రాష్ట్ర కమిటి గౌరవ సలహాదారులు సుంకర శేషగిరిరావు మరియు సీనియర్ మాజీ సైనికులు తాడివాక రుక్మధర రావు మొదలగు వారు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.



**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ పట్టణంలోని వైష్ణవి హై స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పద్మ మాట్లాడుతూ 'ఉపాధ్యాయ వృత్తి ఒక గొప్ప సేవా వృత్తి. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత మనదే. క్రమశిక్షణతో పాటు నైతిక విలువలను కూడా బోధించాల్సిన అవసరం ఉంది. గురువుల మార్గదర్శకత్వం లేకుండా సమాజం ముందుకు సాగలేడు" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని స్మరించుకున్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన చెరుకు శ్రీనివాస్



**నేటి సాక్షి తొగుట సెప్టెంబర్ 4:** తొగుట మండలం చందాపూర్ గ్రామంలో చందా నర్సయ్య ఆదివారం విద్యుత్ షాక్ తో మరియు కాన్గల్ గ్రామంలో బత్తుల బాల్ లక్ష్మి లు మరణించిన విషయం తెలుసుకొని వారి ఇరువురి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అనిమల్ బర్త్ సెంటర్ ను సందర్శించిన డాక్టర్ సుజాత.



**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ పురపాలక సంఘం పరిధిలోని అనిమల్ బర్త్ సెంటర్, నగరవాటిక , నైట్ షెల్టర్ లను సి డి ఏం ఏ అధికారులు డాక్టర్ సుజాత ఎస్ ఏం సి మెప్మా అధికారి సందర్శించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ , పి డి, మెప్మా రవి కుమార్ ,టౌన్ మిషన్ కోఆర్డినేటర్ వెంకటేష్ ,సానిటరీ ఇన్స్పెక్టర్ యేసుదాస్, పర్యావరణ ఇంజినీర్ శ్రీనివాస్, మునిసిపల్ అధికారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
5 సెప్టెంబర్2025


# అన్నదానం మహా పుణ్యకార్యం

## మదర్ తెరిసా యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం



**నేటి సాక్షి కోదాడ :** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు కోదాడ పట్టణంలోని మదర్ తెరిసా యూత్ ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి డెలిగేట్ కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు ఎడవల్లి బాల్ రెడ్డి, జిల్లా ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు కారింగుల అంజన్న గౌడ్ లు హాజరై వినాయకుడి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ...భారత దేశ సంస్కృతిలో భాగంగా వినాయక చవితి సందర్భంగా వేలాదిమందికి గణేష్ మండపాల నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తారన్నారు. పురాతన సంప్రదాయాలను గౌరవించడం మన బాధ్యతని గుర్తు చేశారు. అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదన్నారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ పండితులు, విష్ణుబొట్లహరిప్రసాద్ శర్మ యూత్ అధ్యక్షులు చలిగంటి ప్రసాద్ బాలెబోయిన శ్రీనివాస్ చలిగంటి మురళి కొలిపాక రాజేష్ బాడిష రమేష్ సత్తార్ తో పాటు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# గ్లోబల్ రెయిన్ బో పాఠశాలలో ఘనంగా టీచర్స్ డే

- తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయురాలిని సన్మానించిన
- పాఠశాల కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్,
- అకడమిక్ డైరెక్టర్ మహ్మద్ ఇంతియాజ్ అహ్మద్





**నేటి సాక్షి పాలేరు, సెప్టెంబర్ 4 :** కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్ బో పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్, అకడమిక్ డైరెక్టర్ మహ్మద్ ఇంతియాజ్ అహ్మద్ తొలత తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయురాలు కుమారి మేడంకు ఘనంగా సన్మానించి గురువు పట్లకు తమకు ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ.. జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. మనిషి పుట్టినప్పటి నుంచి మరణించేదాకా ప్రతి అడుగులోనూ, ప్రతిక్షణంలోనూ అతను ఏదో కొత్త విషయాన్ని నేర్చుకుంటూనే ఉంటాడు. అతడు నేర్చుకునే ప్రతి అంశం వెనుక గుప్తంగా ఒక గురువు దాక్కునే ఉంటాడన్నారు. ప్రతి విద్యార్థి గురువును దైవంగా భావిస్తూ.. తన భవిష్యత్తుకు ఆయన అనుభవాన్ని వారధిగా చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. పిల్లల భవితవ్యాన్ని తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల తరువాత గురువు ప్రధాన పాత్ర పోషిస్తారని తెలిపాయి. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జాహ్నవి,పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకూడదు





- జిల్లాలో యూరియా సమస్య రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నేటి సాక్షి:నంద్యాల, సెప్టెంబర్ 04 :** ప్రస్తుత వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో పారిశుద్ధ పనులను పగడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు.గురువారం సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎంఐ ట్యాంకులు & గ్రౌండ్ వాటర్, సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, యూరియా లభ్యత ధర నిర్ణయం, పిఎం కుసుమ్, CBG మొక్కలు, సౌర/పవన ప్రాజెక్టులుకు సంబంధించిన భూ సమస్యలు, స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు, తదితర అంశాలపై వీడియో సమావేశం నిర్వహించారు. నంద్యాల కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ... ప్రస్తుత వర్షాకాలంలో ప్రజలకు మలేరియా డెంగు, వంటి వ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. బేతంచర్లలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధచూపి ఆ ప్రాంత ప్రజలు అంటు వ్యాధులకు గురి కాకుండా చూడాలన్నారు. జిల్లాలో యూరియా సమస్య పై ఎక్కడ కూడా వ్యతిరేక వార్తలు రాకూడదని ఎక్కడైనా వ్యతిరేక వార్తలు వచ్చినట్లయితే వెంటనే స్పందించి సమస్య పరిష్కరించి డి పి ఆర్ ఓ ద్వారా ఖండన ఇవ్వాలన్నారు. నంద్యాల జిల్లాకు అవసరానికి మించి యూరియా అందుబాటులో ఉందని రైతులు అవసరం మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలన్నారు. జిల్లాలోని ప్రతి రైతు సేవా కేంద్రంలో యూరియా నిల్వలు ఉన్నాయన్నారు. యూరియాను అక్రమంగా తరలించిన అధిక ధరలకు విక్రయించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులకు యూరియా సరఫరా, పంపిణీపై ఏవైనా సమస్యలు తలెత్తినట్లయితే, నంద్యాల కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్: 08514-293903 కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్టు

- "స్త్రీ శక్తి విజయోత్సవ సభ విజయవంతం లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
- డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు




**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి (పిట్టల వాని పాలెం) :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల సూపర్ హిట్టు అయ్యే విధంగా చేస్తున్న కుటుంబ ప్రభుత్వానికి ప్రత్యేక అభినందనలు అని మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరీ యూనిట్ సొపాటి అన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఆగస్టు 15న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది కాబట్టి బాపట్ల నియోజకవర్గంలో బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో బాపట్ల నియోజకవర్గంలోని పిట్టు పిట్టల వారి పాలెం లో విజయోత్సవం ర్యాలీ ఏర్పాటు చేశారు. ఈ విజయోత్సవ ర్యాలీకి ముఖ్య అతిథిగా పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ కు మండల మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరీ సొపాటి, మహిళా మణులు గజమాలతో స్వాగతం పలికారు. తదుపరి ఉచిత బస్సు ప్రయాణం లో భాగంగా బస్సులో ఉన్న ప్రయాణికులకు ఉచిత బస్సు గురించి అడిగి తెలుసుకున్నారు. తదుపరి పిట్టల వానీపాలెం లో నిర్వహించిన ర్యాలీలో రెండు కిలోమీటర్ల మేర విజయవంతంగా ర్యాలీ నిర్వహించి విజేత ర్యాలీని విజయవంతంగా అమలు చేశారు.సూపర్ సిక్స్ సక్సెస్ కావడంలో కీలక పథకమైన "స్త్రీ శక్తి" ఉచిత బస్సు సౌకర్యం పథకం సూపర్ సక్సెస్ అయిందన్నారు. దీనిలో తమ వంతు గా సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. 8 తదుపరి తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పథకాలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి, తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల గ్రామాల్లో ప్రతి ఇంటికి సూపర్ సిక్స్ పథకాలు అమలు ఈ విజయోత్సరానికి విజయవంతంగా నిర్వహించి నా అధికారులకు నాయకులకు జయప్రదం చేసిన మహిళా మణులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తదుపరి రాబోయే ఎన్నికలలో కూడా రాష్ట్రం బాగుండాలంటే మరలా నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి నాయకులు అధికారులు మహిళా మణులు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఎఎంసి ఫోరం అధ్యక్షుడిగా పన్నాల అంజిరెడ్డి ఎన్నిక



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎఎంసి ఫోరం అధ్యక్షుడిగా పన్నాల అంజిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు వివిధ వర్గాల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. కోరుట్ల పట్టణ యూత్ కాంగ్రెస్ పట్టణ మరియు మండల ఉపాధ్యక్షులు కుంటాల వికాస్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైన అంజిరెడ్డి నాయకత్వంలో రైతులకు మేలు జరుగుతుందన్న నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుంటాల వికాస్ మాట్లాడుతూ, 'రైతు సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా అంజిరెడ్డి కృషి చేస్తారు. ఆయన ఎన్నికతో రైతు సంఘాలకు బలమందింద'ని పేర్కొన్నారు. రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అంజిరెడ్డి హామీ ఇచ్చారు.

# మారం చంద్ర శేఖర్ రెడ్డి చిత్రపటానికి నివాళులు

## నివాళులర్పించిన : మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని రాఘవేంద్ర కాలనీ కి చెందిన మారం చంద్ర శేఖర్ రెడ్డి ఇటివలే స్వర్గస్తులైనారు. గురువారం దశదిన కర్మను మారం చంద్ర శేఖర్ రెడ్డి కుటుంబసభ్యులు పట్టణంలోని హానుమాన్ పేట ఫ్లై ఓవర్ బ్రిడ్జి దగ్గర గల లక్ష్మి కళ్యాణ మండపం లో ఏర్పాటు చేశారు. ఈ పెద్దకర్మకు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు హాజరై, మారం చంద్ర శేఖర్ రెడ్డి ఫోటో కు పూలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మరణించిన రోజు వారి కుటుంబ సభ్యులు అవయవ దానం చేయటంతో అట్టి సంస్థ వారు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అట్టి ప్రసంశ పత్రాన్ని మాజీ ఎమ్మెల్యే చేతుల మీదుగా తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి,నంద్యాల శ్రీరాం రెడ్డి, నంద్యాల దయాకర్ రెడ్డి, బంటు నాగయ్య, మహేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

## మరో ఇద్దరికి తీవ్ర గాయాలు



**నేటి సాక్షి తొగుట సెప్టెంబర్ 4 :** మిరుదొడ్డి మండలం సమయంలో పెద్ద చెప్పాలా గ్రామానికి చెందిన తిప్పరమైన సుజాత(45) ఆమె చిన్న కొడుకు తిప్పరమైన వినీల్ కలిసి సిద్దిపేట నుండి పెద్ద చెప్పాలకు మోటార్ సైకిల్ గల దానిపై వస్తుండగా మెట్టు నుండి ఘనపూర్ వైపు వెళ్తుండగా మార్గమధ్యలో ఘనపూర్ శివారులో శారదాంబ రైస్ మిల్ వద్దకు రాగానే మధ్యాహ్నం సమయంలో ఆకస్మాత్తుగా ఒక కుక్క రోడ్డుపైకి రాగా వినిల్ బ్రేక్ వేసి అపగ బండిమీద వెనుక కూర్చున్న తిప్పరమైన సుజాత బండి దిగింది. అంతలోనే మెట్టు వైపు నుంచి వస్తున్న ఆటో నడుపుతున్న డ్రైవర్ యాటెల్లి రాజు గ్రామం ఘనపూర్ తన ఆటోను అతివేగంగా ఆజాగ్రత్తగా నడుపుతూ తిప్పరమైన సుజాతకు టక్కరి ఇచ్చి ఆమెపై నుంచి వెళ్లారు. తలకు ఛాతి పైన కాళ్లకు తీవ్ర రక్త గాయాలై అక్కడికక్కడే చనిపోయింది. ఆటో రోడ్డు పక్కన గల చెట్టును ఢీకొని బోర్లా పడగా అందులో ప్రయాణిస్తున్న ఘనపూర్ గ్రామానికి చెందిన కుంభాల కృష్ణవేణి మరియు కనకవ్వ గార్లకు రక్త గాయాలు అయినవి వెంటనే వీరిని చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తొగుట ఎస్సై రవి కాంతారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# జగదీశ్వర్ రెడ్డి వర్ధంతి వేడుకల్లో ప్రదీప్ కుమార్ గౌడ్



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 4 :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో గురువారం జరిగిన మాజీ ఎమ్మెల్సీ స్వర్గీయ ఎస్.జగదీశ్వర్ రెడ్డి 5వ వర్ధంతి వేడుకుల సందర్భంగా నిర్వహించిన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో దేవరకద్ర కు చెందిన సీనియర్ నాయకుడు కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన నివాళులర్పించారు.

# యాజమాన్యాన్ని బ్లాక్ మెయిల్ చేయడం సరికాదు

- కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యాన్ని బ్లాక్ మెయిల్ చేయడం సరికాదు..
- కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలకు అన్ని అనుమతులు ఉన్నాయి..
- విద్యార్థుల భవిష్యత్తుతో చలగాటమాడితే ఎల్ హెచ్ పి ఎస్ ఉద్యమిస్తుంది..
- విలేకరుల సమావేశంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు.



**నేటి సాక్షి కోదాడ ప్రతినిధి:** ఉన్నత ప్రమాణాలతో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అందుబాటు ఫీజుల్లో సాంకేతిక విద్యను అందిస్తున్న కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలపై విద్యార్థి సంఘ నాయకుడిగా చలామణి అవుతున్న బట్టు శ్రీహరి తప్పుడు ఆరోపణలు మానుకోవాలని ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోట్యా నాయక్ అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని వారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండు దశాబ్దాలుగా ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ బాలికలకు నాణ్యత ప్రమాణాలతో కూడిన సాంకేతిక విద్యను అందిస్తూ వందలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన విద్యా సంస్థపై ప్రతి ఏడాది అడ్మిషన్స్ సమయంలో కొంతమంది చేస్తున్న కక్షపూరిత చర్యలను తీవ్రంగా ఖండించారు. కళాశాలకు అన్ని రకాల అనుమతులు ఉన్నాయని యాజమాన్యాన్ని విద్యార్థులను ఇబ్బంది పెట్టాలనే దురుద్దేశంతోనే కొంతమంది పనిగట్టుకుని దుష్ప్రచారాలు చేస్తున్నారన్నారు. సెప్టెంబర్ 1న హైదరాబాదులో హయ్యర్ ఎడ్యుకేషన్ తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేషన్ సమావేశానికి కళాశాల యాజమాన్యం హాజరై బయటకు వచ్చిన అనంతరం బట్టు శ్రీహరి అడ్డుకొని ఇబ్బందులకు గురి చేశాడని శ్రీహరి దౌర్జన్యాలను ఎల్ హెచ్ పి ఎస్ పక్షాన ఎండగడతామన్నారు. కళాశాలపై వేసిన అనేక తప్పుడు కేసులను హైకోర్టు కొట్టి వేసిందన్నారు. విద్యాసంస్థపై బ్లాక్ మెయిల్ ధోరణలను మానుకోవాలన్నారు. కళాశాల యాజమాన్యం ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచితంగా హాస్టల్ వసతి కల్పించి విద్యను అందించి మహిళా సాధికారత కు కృషి చేస్తుందన్నారు. సమస్యలు ఉంటే చర్చలతో పరిష్కరించుకోవాలి తప్ప విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం సరికాదన్నారు. కళాశాలకు ఎల్ హెచ్ పి ఎస్ అండగా ఉంటుందన్నారు ఈ సమావేశంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బర్మావత్ రాజు నాయక్,జిల్లా అధ్యక్షులు భూక్య రవి నాయక్, ప్రధాన కార్యదర్శి నాగు నాయక్,నాగరాజు నాయక్, శ్రీను నాయక్ తదితరులు ఉన్నారు........

# గుడిబండలో ఘనంగా వినాయకుడికి పూజలు



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 4 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండలం గుడిబండలో గురువారం ముదిరాజ్ సంఘం, వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వినాయకుడికి ఘనంగా పూజలు నిర్వహించారు. గత కొన్ని రోజులుగా వినాయక నవరాత్రి వేడుకలు పురస్కరించుకొని గ్రామంలో వినాయకుడికి సాంప్రదాయ రీతిలో పలు పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ఈ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక మండపాన్ని రంగురంగు విద్యుత్ బల్బులతో శోభాభిమానంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గౌని అమరేశ్వర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఏ. శ్రీనివాసరెడ్డి చంద్రారెడ్డి నరసింహారెడ్డి, మొల్గరి శ్రీనివాసులు, వెంకటేశ్వర రెడ్డి, మండ్ల పాపన్న,బస్వరాజ్, బలరాం లతోపాటు గ్రామస్తులు, గ్రామ యువకులు, గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సామాజిక కార్యకర్త ప్రతాపగిరి రమేష్ జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి,చేర్యాల:** సామాజిక కార్యకర్త అందరివాడు ప్రతాపగిరి రమేష్ జన్మదినాన్ని సందర్భంగా స్థానిక ఆలయంలో పూజలు చేసి. ఘనంగా ఆత్మీయుల మధ్య కేక్ కట్ చేసినారు. మిత్రులు శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు మోటమర్రి వెంకటేశ్వర్లు వెలగల శ్రీనివాస్ జింకల రాములు సల్లారపు మహేందర్రెడ్డి పాల్గొన్నారు

# ప్రజంటేషన్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం

**విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవం**

**స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ జ్యోతి**



**నేటి సాక్షి, చేర్యాల :** మాజి రాష్ట్రపతి సర్వేపల్లి రాధాక్రిష్ణన్ జయంతి సెప్టెంబర్ 5 సంధర్భంగా స్థానిక చేర్యాలలోని ప్రజంటేషన్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవమును ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పాఠశాల మేనేజర్ ధన్య జోసెఫ్ , స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ జ్యోతి, నర్సరీ స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ జోలి జార్జ్ పాల్గొని రాధాక్రిష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా స్కూల్ మేనేజర్ మాట్లాడుతూ. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణను ఆదర్శంగా తీసుకొని ఉత్తమ ఉపాధ్యాయులుగా పేరు పొందాలని కోరారు. విధంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నిరంతరం విద్యార్థులకు సరియైన మార్గదర్శకత్వం చేస్తు భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో అందరిని అలరించారు. ఉపాధ్యాయులకు సత్కరించి బహుమతులు ఇచ్చి సత్కరించారు . 10 వ తరగతి విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించి ఒక్క రోజు ఉపాధ్యాయులుగా పని చేసి సంతోషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలి



- సూపర్ సిక్స్ - సూపర్ హిట్
- బాపట్ల శాసన సభ్యులు నరేంద్ర వర్మ

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా(పిట్టల వాని పాలెం) :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు అమలు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ అన్నారు. గురువారం బాపట్ల నియోజకవర్గం లోని పిట్టలవానిపాలెం స్త్రీ శక్తి పథకం విజయవంత ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. సూపర్ సిక్స్ – సూపర్ హిట్ “ కార్యక్రమంలో భాగంగా సూపర్ సిక్స్ హామీల్లో కీలక పథకమైన స్త్రీశక్తి పథకాన్ని విజయవంతంగా అమలు చేసి, మహిళలకు ఆర్థిక భరోసాను చేకూర్చిన కూటమి ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలిపేందుకు బాపట్ల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద నుండి పిట్టలవానిపాలెం వరకు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ఆర్టీసీ బస్సులో మహిళలతో ఉచిత బస్సు ప్రయాణం గురించి ముచ్చటించారు. అనంతరం పిట్టలవానిపాలెం గ్రామంలో స్త్రీ శక్తి విజయోత్సవ ర్యాలీ నిర్వహించి పిట్టలవానిపాలెం సెంటర్ వద్ద “సూపర్ సిక్స్ – సూపర్ హిట్” భారీ బహిరంగ సభలో ఎమ్మెల్యేవేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధి కోసం నిబద్ధతతో పని చేస్తోందని తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ,అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు మహిళల అభ్యున్నతిలో అద్భుత ఫలితాలు ఇచాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ మహిళల పక్షపాతి అన్న దానికి నిదర్శనం స్త్రీశక్తి పథకం. స్త్రీ శక్తి పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అక్కచెల్లెమ్మలు ఉచిత బస్సు ప్రయాణం చేస్తూ ఆర్థికంగా వెసులుబాటు అందుకుంటున్నారని అన్నారు . మహిళాలోకం స్త్రీశక్తి పథకానికి నీరాజనాలు పలుకుతోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీ శక్తి విజయోత్సవ సభలకు మహిళలు భారీ సంఖ్యలో తరలిరావడమే ఇందుకు నిదర్శనం. ఉచిత బస్సు ప్రయాణంపై మహిళలు చాలా ఆనందంగా ఉన్నారని అన్నారు. సూపర్ సిక్స్ అని చెప్పి , సూపర్ హిట్ చేసి చూపించామని అన్నారు. తల్లికి వందనం – ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి 15 వేలు ఇస్తూ పిల్లల విద్యకు అండగా నిలిచారాని, దీపం పథకం క్రింద – ప్రతి కుటుంబానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని అన్నారు. మహిళా సాధికారత, స్వావలంబనకే తెలుగుదేశం పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని మహిళలకు అవకాశాలు ఇస్తే అద్భుతాలు చేస్తారని అన్నారు.అదే నమ్మకంతో సీఎం చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారని వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలియజేసారు.

# జంతువుల సంరక్షణ కై యానిమల్ బర్త్ సెంటర్

- జంతువుల సంరక్షణ కై యానిమల్ బర్త్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ ( సెప్టెంబర్ 4):** అన్ని రకాల జంతువుల సంక్షేమం, సంరక్షణకై మిర్యాలగూడ పట్టణం సమీపంలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని (జంతు జననం నియంత్రణ కేంద్రం) ఏర్పాటు చేయడం సంతోషమని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మిర్యాలగూడ సమీపంలోని అవంతిపురం వద్ద సుమారు 60 లక్షల రూపాయల వ్యయంతో 2 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్ర నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ ఈలా త్రిపాఠితో కలిసి ఆయన శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇక్కడ ఏర్పాటుచేసి ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం ద్వారా అన్ని రకాల జంతువులకు ఇంజక్షన్లు,స్టేరిలైజేషన్లు, జంతువులను సంరక్షించేందుకు అవకాశం ఉందని ,ముఖ్యంగా కుక్కల జనాభ నియంత్రణ ఆపరేషన్ చేయించే విధంగా ఏర్పాటు చేస్తున్న ఏబీసీ కేంద్రానికి అన్ని రకాల సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కేంద్రంలో కుక్కలు,కోతులతో పాటు, అన్ని రకాల జంతువుల సంక్షేమానికి అవకాశం ఉందని ,అన్ని జంతువులు సంరక్షించే విధంగా కృషి చేస్తామని తెలిపారు .మిర్యాలగూడ పట్టణం సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ కళాశాల, ఏటీసీ కేంద్రం శాండ్ బజార్ వంటివన్నీ ఇక్కడ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఇటీవల కాలంలో చిన్నారులపై వీధి కుక్కల దాడులు ఎక్కువయ్యాయని అన్నారు. వీధి కుక్కల జనాభాను నియంత్రించేందుకు హైదరాబాదు లాంటి మహానగరంలో తప్ప ఎక్కడ జంతు జనన నియంత్రణ కేంద్రాలు లేవని, దాన్ని దృష్టిలో ఉంచుకొని నల్గొండ జిల్లా కేంద్రంలో మాదిరిగానే మిర్యాలగూడలో సైతం ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ఎన్జీవో తో ఒప్పందం చేసుకొని నల్గొండ మోడల్ లాగే మిర్యాలగూడలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీ తో పాటు, చుట్టుపక్కల కుక్కలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే ఈ ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్లో స్టెరిలైజేషన్ చేయించడం జరుగుతుందని తెలిపారు. ఒకవేళ కుక్కలకు స్టెరిలైజేషన్ చేయనట్లయితే కుక్కల జనాభా విపరీతంగా పెరిగిపోయి కంట్రోల్ చేయలేని పరిస్థితి వస్తుందని అన్నారు. కుక్కలకు స్టెరిలైజేషన్ తో పాటు, వీధి కుక్కలు ,పెంపుడు కుక్కలకు వ్యాక్సినేషన్ ఇప్పించాలని, ప్రభుత్వ పశు వైద్యశాలలో ఉచితంగా వ్యాక్సినేషన్ వేయడం జరుగుతుందని చెప్పారు. ఎవరైనా కుక్కకాటుకు గురైనట్లయితే తక్షణమే యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ తీసుకోవాలని, అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో యాంటీ రేబీస్ వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. దీంతోపాటు, కుక్కలను పెంచుకునే యజమానులు కుక్కలకు టీకాలు వేయించడమే కాకుండా, ఇంట్లో ఉన్న వారందరూ టీకాలు వేయించుకోవాలని, కుక్కలకు ప్రతి సంవత్సరానికి ఒకసారి వ్యాక్సిన్ వేయించాలని అన్నారు. మిర్యాలగూడలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు తర్వాత, దేవరకొండ మున్సిపాలిటీలో కూడా ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు చేసే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెల్లడించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ కుక్క కాటు ప్రమాదమని, నిర్లక్ష్యం చేస్తే రేబిస్ వ్యాధి వచ్చే అవకాశం ఉందని, అందువల్ల కుక్క కరిచిన వెంటనే యాంటీ రేబీస్ వ్యాక్సిన్ తీసుకోవాలని , చిన్నారులు ,పెద్దలు కుక్కల బారీనా పడకుండా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తోపాటు అధికారులు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.